ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM,KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

25-2-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 25, పేజీలు : 12 వెల : 6.50


**అనకాపల్లి జిల్లాలో ఘోర ప్రమాదం, ఇద్దరు మృతి** 2లో

**స్థానిక కోటాలో ఎమ్మెల్సీగా సానిపల్లి మంగమ్మ ఏకగ్రీవం**

# కొత్త గవర్నర్ నజీర్ బాధ్యతల స్వీకారం



శుక్రవారం ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం చేసారు. రాజ్‌భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణం చేయించారు. రాజ్యాంగబద్ధంగా లభించిన విధుల నిర్వహణను అంకితభావంతో నిర్వహిస్తామని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేసారు. జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేసిన వెంటనే ఆయనకు సీఎం జగన్ పుష్పగుచ్ఛాన్ని అందించి, అభినందించారు. గవర్నర్ ఆయనకు ఆలింగనం చేసుకుని కృతజ్ఞతలు తెలిపారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్‌రెడ్డి, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు వరుసగా పుష్పగుచ్ఛాలను అందించి అభినందించారు. అంతకు ముందు కార్యక్రమ ఆరంభంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నియామకాన్ని వెల్లడిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జారీ చేసిన ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి చదివి ఆయనతో జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణ స్వీకారం చేయిస్తారని వెల్లడించారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం అనంతరం రాష్ట్రమంత్రులందరిని సీఎం జగన్ వరుసగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు పరిచయం చేయించారు. తరువాత వారందరితో గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ గ్రూప్‌ఫోటో దిగారు. ఈ కార్యక్రమం అనంతరం మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఇతర డిగ్నిటరీస్‌తోజరిగిన హైటీలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం జగన్ తదితరులు పాల్గొన్నారు. గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విపక్షనేత చంద్రబాబు, శాస నమండలి చైర్మన్ మోషేన్ రాజు తదితరులు హాజరయ్యారు. గతంలో సుప్రీం కోర్టులో న్యాయమూర్తిగా పనిచేసిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ అయోధ్య, త్రిపుల్ తలాక్ తీర్పుల్లో కీలకంగా ≫2

# ఇక 'కట్'లు లేని విద్యుత్

## రాష్ట్రవ్యాప్తంగా 100 విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం

## తాజాగా 1.06లక్షల వ్యవసాయ కనెక్షన్లు

## 2.18లక్షల పైగా పేదల ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు

## సమీక్షలో ముఖ్యమంత్రి జగన్



**విజయవాడ,ఫిబ్రవరి24.ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిలో కరెంటు కోతలు లేకుండా ముందస్తు కార్యచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యుత్తు డిమాండ్‌ను అనుసరించి ఎండకాలంలో వినియోగదారులకు ప్రయోజనం కల్పించే దిశలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు రాష్ట్రంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 విద్యుత్తు సబ్‌స్టేషన్లు నిర్మాణం పూర్తవు తున్నట్లు తెలిపారు. మార్చినెలాఖరు నాటికి ఇవి వినియోగంలోకి వచ్చే విధంగా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికి కొత్తగా రైతులకు వ్యవసాయానికి విద్యుత్తు అవసరాలకోసం 1.06లక్షల కనెక్షన్లు ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికి అధికారులందించిన వివరాల మేరకు అందించామన్నారు. మార్చినెలాఖరు నాటికి మరో 20వేల వ్యవసాయవిద్యుత్తు కనెక్షన్లు అందిస్తామన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు రంగంపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. వేసవిలో విద్యుత్తు డిమాండ్, రైతులకు విద్యుత్తు కనెక్షన్లు, నాణ్యమైన విద్యుత్తు అందించడం తదితరంశాలపై ఈ సమావేశంలో సీఎం జగన్ క్షుణంగా సమీక్షించారు. ఫిబ్రవరి(ఈనెల) రెండవవారం నుంచే విద్యుత్తు డిమాండ్ పెరిగిందని అధికారులు సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు. మార్చి, ఏప్రిల్ నెలలో సగటున రోజుకు 240 మిలియన్ యూనిట్లు, ఏప్రిల్‌లో 250 మిలియన్ యూనిట్లు ఉంటుందని అంచనా వేసామన్నారు. ఇప్పటికే పవర్ ఎక్స్‌చెంజ్‌లో ముందస్తుగా విద్యుత్తును బుక్ చేసుకున్నామని అధికారులకు సీఎం జగన్‌కు వివరించగా ఇది మంచి నిర్ణమని ఆయన అన్నారు. అయితే ఇందుకు అనుగుణంగా కార్యాచరణ విఫలంకాకూడదని సీఎం ≫2

# విద్యుత్ ఉద్యోగుల పిఆర్సీపై ఇన్‌హౌస్ కమిటీ

## గత ఏప్రిల్ నుంచి అమలుకు మంత్రి పెద్దిరెడ్డి హామీ



**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్తు సిబ్బందికి వేతన సవరణ కమిషన్(పీ ఆర్సీ) ఇన్‌హౌస్ కమిటీ ఏర్పాటు చేయడానికి ఇంధన శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అంగీకరించారు. విద్యుత్తు ఉద్యోగుల ఐక్యకార్యచరణ సమితి(జెఏసీ) నాయకులు ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. విద్యుత్తు ఉద్యోగుల సమస్యలను మంత్రి పెద్దిరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లినట్లు తెలిపారు. రెండు ప్రధాన డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని కోరామన్నారు. పీఆర్సీ అధ్యయనానికి గతంలో ప్రభుత్వం మాజీ ఐఏఎస్ అధికారి మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో కమిటీని ప్రభుత్వంఏర్పాటు చేసింది. జీతాల పెంపు 45శాతం ఉండాలని విద్యుత్తు జేఏసీ తరపున కమిటీకి వినతి పత్రాన్నిచ్చినట్లు జెఏసీ నాయకులు వివరిం చారు. 2018 పీఆర్సీలో జీతాల పెంపు 25శాతంగా ఉందన్నారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి పీఆర్సీ వర్తింపచేస్తామని మంత్రి తమకు హామీ ఇచ్చినట్లు జెఏసీ నాయకులు వివరించారు. కాంట్రాక్టు వర్కర్ల రెగ్యులరైజేషన్ ≫2



శుక్రవారం ఏలూరు నగరంలోని చొదిమెళ్ళలో జరిగిన సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబునాయుడు

# వివేకా హత్యకు రూ.40 కోట్ల సుపారీ!

## కుట్ర బట్టబయలు చేసిన సిబిఐ: ఏలూరులో మాజీ సిఎం చంద్రబాబు

**ప్రభాతవార్త-ఏలూరు:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్యను సిబిఐ బట్టబయలు చేసి వైకాపా కుట్రలకు పుల్‌స్టాప్ పెట్టిందని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రంలో ఒక చరిత్ర సృష్టించడానికి ఏలూరులో సమావేశం నాంది పలుకుతుందని చెప్పారు. శుక్రవారం ఏలూరు నగరంలోని చొదిమెళ్ళ ప్రాంతం పరిధిలోని 16వ నెంబర్ జాతీయ రహదారిలో ఏర్పాటు చేసిన జోన్-2 సమీక్షా సమావేశానికి చంద్రబాబు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ≫2

# అందరూ పోలీసు బాధితులే!

## అధికారంలోకి వస్తే ఆటోడ్రైవర్లకు ప్రత్యేక బోర్డు: లోకేష్



**తిరుపతి,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌రెడ్డి పాలనలో ఆటోడ్రైవర్లు, పోలీసులు కూడా బాధితులేనని, వారికి ఇవ్వాల్సిన సరెండర్‌లీవులు, మెడికల్ బిల్లులు ఇవ్వడంలేదని తెలుగుదేశంపార్టీ యువ నేత, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఎద్దేవాచేశారు. ఆటోడ్రైవర్లకు సొంత ఆటోలులేవని వాహనమిత్ర ఇవ్వడం లేదని, ఇదో రకం మోసమని విరుచుకుపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరలు జగన్‌పాలనలో అత్యధికమని, దీంతో ఆటోడ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని, చాలీచాలనివాటికి చలాన్ల పేరుతో ట్రాఫిక్‌పోలీసులు ఆటోడ్రైవర్లను వేధిస్తున్నారని లోకేష్ విమర్శించారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన మూడునెలల్లోపే ఆటో డ్రైవర్ల అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తానని హామీ ≫2




AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Offer includes consumer offer, retail support, exchange bonus and ISL/ Corporate offer (wherever applicable) on select models/variants. *Terms and conditions apply. Terms and conditions apply. Creative Visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. **Fuel efficiency as certified by test agency under Rule 115 of CMVR 1989. For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass on the mirror is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offers are valid till 28th February 2023.



శుక్రవారం మధ్యప్రదేశ్‌లోని శారదాశక్తిపీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# వివేకా హత్యకు రూ.40 కోట్ల సుపారీ!

≫ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, ఆస్తి అన్నారు. గత 40 ఏళ్లుగా టిడిపి పార్టీ జెండా మోసి పార్టీని గెలిపించింది కార్యకర్తలు మాత్రమేనని చెప్పారు. కార్యకర్తలు అనుకుంటే పార్టీ గెలుస్తుందని ఆ క్రెడి మీకు మాత్రమే వుందన్నారు. అయితే కొన్ని కారణాల వల్ల తాను దృష్టి పెట్టలేకపోతున్న సమయంలో, కార్య కర్తలు శ్రద్ధ పెట్టలేకపోతున్న సమయంలో పార్టీ ఓడిపోతుందని, లేదంటే టిడిపిని ఓడించడం ఎవరి తరం కాదన్నారు. సిఎం వైఎస్. జగన్మోహనరెడ్డి బాబాయ్ వివేకానందరెడ్డి గుండెపోటుతో మృతి చెందారని చెప్పా రని అయితే అది హత్యేనని సిబిఐ నిజాలు వెలుగులోకి తీసుకువస్తుందని విమర్శించారు. అయితే సిబిఐ దర్యాప్తులో గూగుల్ టేక్ ఔట్‌లో వివేకా హత్య జరిగిన ఆ రాత్రి అవినాష్ రెడ్డి ఇంట్లో ఎవరెవరు వున్నారో గుర్తించిందని చెప్పారు. వివేకను హత్యచేసి 2 లీటర్ల రక్తం ఎక్కడపడితే అక్కడ పడి వున్నాగాని గుండెపోటు వల్ల రక్తంకక్కుకుని మృతి చెందారని వివేకా హత్యను గుండెపోటుగా మార్చారని విమర్శించారు. వివేకా మృతి తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా సిఎం జగన్ సానుభూతి సంపాదించారని విమర్శించారు. తండ్రి వివేక మృతిని జీర్ణించుకోలేని కుమార్తె సునిత ఎట్టి పరిస్థితుల్లో పోస్టుమార్టం చేయాలని పట్టుబట్టడంతో పాటు తన తండ్రి మృతిపై విచారణ జరగాలని పట్టుబట్టి సుప్రీంకోర్టు ద్వారా తెలంగాణ రాష్ట్రంలో సిబిఐ విచారణ జరిగేందుకు కృషిచేసిన కారణంగా వాస్తవాలు వెలుగు చూశాయన్నారు. ఒక ప్రక్క వివేకా హత్యపై సిబిఐ విచారణ జరుగు తుంటే ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సిబిఐ విచారణ తప్పని చెబుతున్నారని విమర్శించారు. గూగుల్ టేకౌట్‌లో వివేకా హత్యకు ముందు అందరూ కలవడం, ఎవరెవరు ఎప్పుడు కలిశారు, అవినాష్ రెడ్డిఇంట్లో సమావేశం కావడం, ఫోన్ నెంబర్లు వచ్చాయని, హత్య అనంతరం లోటస్‌పాండ్‌కు ఫోన్ చేయడం అంతా సిబిఐ దర్యాప్తులో తేటతెల్లం అయ్యిందన్నారు. వివేకా హత్యకు రూ.40 కోట్లు సుపారి ఇచ్చారని ఆరోపించారు. పర్యటనకు ఎంపి ఇవ్వమని చెప్పినందుకే వివేక హత్యకు కుట్ర చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు పెట్టినా 100శాతం గెలిచేది టిడిపి పార్టీయేనన్నారు. వైకాపా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తిగా విఫలమైందని, ఒంగోలులో టిడిపి నిర్వహించిన మహానాడుకు ఎన్ని ఆటంకాలు కలిగించినా విజయవంతమైందన్నారు. ఐటీవీల అనుమతి వెళ్ళకుండా రోడ్లకు అడ్డుగా వాహనాలు నిలుపుదల చేసి అనేక ఇబ్బందులకు గురిచేశారని, అయినప్పటికీ కార్యకర్తల మనో సంకల్పంతో అనపర్తిలో భారీ సభనిర్వహించామని, ఆ సభ అందరిలో స్ఫూర్తి రగిలిం చిందని చెప్పారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా వుండి ముందుకు సాగాలని అందుకోసం తెలుగుదేశం పార్టీని తమ సంపూర్ణ మద్దతు ఇస్తే రాష్ట్రాన్ని సుభిక్షం చేస్తామన్నారు. టిడిపి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కందుకూరు తొక్కిసలాటను అడ్డం పెట్టుకుని జీఓ 1 తీసుకువచ్చారన్నారు. అదే విధంగా విజయవంతమైన జగ్గంపేట, పెద్దాపురం సభల్లో వచ్చిన స్పందన చూసి అనపర్తి సభను అడ్డుకున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యం కోసం పోరాడే తమపై కేసులు పెడితే భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పేదల కోసం అనేక చేస్తున్న రేషన్ బియ్యం కాకినాడపోర్టు ద్వారా విదేశాలకు ఎగుమతి అవుతుందని, ఇందుకు వైకాపా నేతలే వెన్ను దన్నుగా వుంటున్నారని విమర్శించారు. దేశంలో ఎవ్వరూ ఇవ్వని సంక్షేమ పథకాలు ప్రజలకు ఇచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని, సంక్షేమ కార్యక్రమాలకు అమలుకు చిరునామాగా టిడిపి పార్టీ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. కాగా సుమారు 2.30 గంటల పాటు నిర్విరామంగా చంద్రబాబు ప్రసంగించారు. ఈ సమావేశంలో టిడిపినాయకులు నిమ్మకాయల చినరా జప్ప, అయ్యన్నపాత్రుడు, కెఎస్.జవహర్, నిమ్మల రామానాయుడు, సీతారామలక్ష్మి, గన్ని వీరాంజనేయులు, చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణయ్య, ఘంటా మురళి, కొక్కిరగడ్డ జయరాజు, ఇతర నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇక 'కట్'లు లేని విద్యుత్

≫ జగన్ అధికారులకు ఆదేశించారు. వేసవిలో విద్యుత్తు కొరత ఉండకూడదన్నారు. గత ప్రభుత్వ విధానాలు కారణంగా తీవ్ర రుణభారంతో, బకాయిల్లో నిండిన డిస్కంలను గట్టెంచే మార్గాలపై ప్రస్తుతం ప్రధానంగా ఆలోచన చేయాల్సి వుందన్నారు. నాణ్యమైన విద్యుత్తును తక్కువ ధరకు అమ్ముతామంటూ ఎవరైనా ముందుకు వస్తే ,వారితో ఒప్పందాలు కుదుర్చుకోవాలన్నారు.దీని వలన డిస్కంలపై భారం తగ్గుతుందన్నారు.రాష్ట్రం వెలుపల విద్యుత్తు అమ్మకాల కోసం ఇన్వెస్ట్మెంట్ కోసం ఎక్స్ఛేంజ్ పాలసీని రూపొందించాలన్నారు.గత ప్రభుత్వంలో కుదుర్చుకున్న అధికధరలు మాదిరిగా కాకుండా రిజనబుల్ ఖరీదుకు ఎవ్వరు అమ్మినా విద్యు త్తును కొనుగోలు చేయాలన్నారు. విద్యు త్తును అమ్మేందుకు ముందుకు వస్తున్న సంస్థలను ప్రోత్సహించాలన్నారు.విద్యుత్తురంగంలో అవినీతి పోటు చేసుకుండటానికి అధియోగాలను ఆయా అధికార వర్గాలు సీరియస్‌గా తీసుకోవాలన్నారు. విద్యుత్తు రంగానికి సంబంధించిన ప్రతి విష యంలోను పారదర్శకత ఉండాలన్నారు.ఈ విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.డిస్కమ్‌లకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో అధికార యంత్రాంగం మరింత శ్రద్ధ తీసుకోవాలన్నారు.విద్యుత్తు వినియో గదారులపై ఏ మాత్రం భారంలేకుండా ప్రణాళిక లను రూపొందించాలన్నారు.ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ కార్పోరేషన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.రాష్ట్రంలో ఏపి జెన్‌కో సంస్థకు అనుబంధంగా ఈ కార్పొరేషన్ ఏర్పడిం దన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రస్తుతం రైతులకు పగటిపూట తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యు త్తును అందిస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వంపై ఏటా రూ.10వేల కోట్ల భారం పడుతున్నట్లు జగన్ వివరించారు.ఏటా వ్యవసాయ అవసరాల నిమిత్తం ఉపయోగంలో వున్న పంపుసెట్లకు తోడుగా సుమారు 50వేల పంపు సెట్లు ఏర్పాటు అవుతు న్నట్లు అధికారుల సమాచారం ద్వారా ప్రభుత్వం గుర్తించిందన్నారు.దీని వలన ఏటా వ్యవసాయ అవసరాల కోసమే 45వేల మిలియను యూనిట్లు విద్యుత్తు డిమాండ్ ఉంటుందన్నారు.ఈ పరిస్థితు ల్లో రానున్న రోజుల్లో ఈ డిమాండ్ ఇంకా ఎక్కువ అయ్యే అవకాశాలున్నాయన్నారు. అందుకు అను గుణంగా రాబోయే రోజుల్లో రైతాంగ అవస రాలకు,ఆక్వారైతులకు నిరంతరం రాయితీపై నాణ్య మైన విద్యుత్తును అందించాల్సిన అవసరముం దన్నారు.ఈ పరిస్థితులకు ప్రత్యామ్నాయంగా ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ కార్పోరేషన్ లిమిటెడ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.ప్రభుత్వం ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పత్తి ఏర్పాటుల్లో భాగంగా 10వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్రా జెక్టును నెలకొల్పుతుందన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకున్న 10వేల మెగావాట్ల సౌర విద్యుత్తు ప్లాంటుపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఈ ప్లాంటు సామర్థ్యాన్ని కాలక్రమంలో విస్తరించడానికి వీలుగా ప్రణాళికను రూపొందించాలన్నారు. రాష్ట్రం లో విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా ఎప్పటి కప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యవసాయదారులకి ప్రభుత్వం వాగ్దానం చేసినట్టు పగటిపూట పెరుగుతున్న విద్యుత్తు అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ మార్గాలను అనుస రించాలని ముఖ్యమంత్రి జగన్ మార్గదర్శనం చేసారు.సమావేశంలో ట్రాన్స్‌కో,జెన్‌కో అధికార రిస్థితులపై అధికారులు ముఖ్యమంత్రి పలు అంశా లను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పెట్టు కునే వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లపై కీలక నిర్ణ యాన్ని సీఎం జగన్ తీసుకున్నారు.ఏ నెలలో దర ఖాస్తు చేసుకుంటే అదే నెలలో విద్యుత్తు కనెక్షన్ మంజూరు చేయాలన్నారు.పేదలందరికీ ఇళ్ళు పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్న వారికి వెంటనే కనెక్షన్లు మంజూరు చేస్తున్నామని వెల్లడి చేసారు.ఇళ్ళు పూర్తవుతున్న కొద్దీ,వాటికి కనెక్షనులు శరవేగంగా ఇస్తున్నామన్నారు.ఈ సమీక్షా సమావేశానికి విద్యుత్తు.అటవీ పర్యావరణ,మైన్స్ అండ్ జియాలజీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, ఇం ధనశాఖ స్పెషల్ సీఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి, ఇం ధనశాఖ స్పెషల్ సీఎస్ కె.విజయానంద్, పరిశ్ర మలు శాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, ట్రాన్స్‌కో జెఎండీలు పృథ్వీ తేజ్,మల్లారెడ్డి, సీపీడీ సీఎల్ సీఎండీ పద్మాజనార్దనరెడ్డి, ఎన్ఆర్ ఈడీసీఏపీ ఎండీ ఎస్.రమణారెడ్డి ఇతర ఉన్నతా ధికారులు హాజరయ్యారు.

# ఇన్‌హౌస్ కమిటీ

≫ సమస్యను కుడా మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళా మన్నారు.ఈ అంశంపై కేబినెట్ సబ్‌కమిటీ పరిశీలనలో ఉందన్నారు.దీనిపై నివేదిక వచ్చిన తరువాత నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు జెఏసీ నాయకులు వెల్లడించారు.



శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నూతన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను అభినందిస్తున్న సీఎం జగన్

# కొత్త గవర్నర్ నజీర్ బాధ్యతల స్వీకారం

≫ వ్యవహరించారు.ఆయన స్వస్థలం కర్ణాటక రాష్ట్రం.10983లో లా డిగ్రీని తీసుకున్న అనంతరం ఆయన న్యాయవాద వృత్తిలో ప్రవేశించారు.2003 నుంచి 2017 వరకు కర్ణాటక హైకోర్టు అదనపు న్యాయ మూర్తిగా,న్యాయమూర్తిగా పనిచేసారు.2017లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఆయన పదోన్నతిని పొందారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదవి విరమణ చేసిన కొంత కాలం తరువాత ఆయనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏపీ గవర్నర్‌గా నియమించారు.



## గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులను శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా వైఎస్ఆర్సీ పార్లమెంటరీపార్టీ నేత, రాజ్యసభ సభ్యులు వి. విజయసాయిరెడ్డికలిశారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛంను ఇచ్చి శాలువాతోను ఘనంగా సత్కరించారు.

# ఎమ్మెల్సీగా సానిపల్లి మంగమ్మ ఏకగ్రీవం

## టిడిపి అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ

**అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో :** స్థానిక సంస్థల కోటాలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్సీగా హిందూపురం మాజీ ఎంపి దివంగత సానిపల్లి గంగాధర్‌సతీమణి సానిపల్లి మంగమ్మ ఏకగ్రీవం అయ్యారు. మంగమ్మ ఏకగ్రీవం కావడం పట్ల వైసీపీలో, ముఖ్యంగా పెనుకొండ ప్రాంతంలో హర్షం వ్యక్తం అవుతోంది. టిడిపి అభ్యర్థిగా నామినేషన్ వేసిన వేలూరి రంగయ్య నామి నేషన్ శుక్రవారం స్క్రూటినీలో తిరస్కరణకు గురికావడంతో మంగమ్మ ఏకగ్రీవం అయింది. వివరాల్లోకి వెళితే.. బిసిల్లో బలమైన సామాజిక వర్గం వాల్మీకి బోయ కులానికి చెందిన మంగమ్మను ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుకొండ నియోజకవర్గం నుంచి పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. ఉమ్మడి అనంతపురం జిల్లాతోపాటు కర్నూలుజిల్లాలో వాల్మీకులు బలమైన ఓటు బ్యాంకు కలిగి ఉన్నారు. భవిష్యత్తులో వాల్మీకివర్గాన్ని తమవైపుఏకు తిప్పుకునేందుకు వైఎస్ఆర్ పార్టీ అధిష్టానం ముందుచూపుతో మంగమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేసి నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎమ్మెల్సీగా ఎంపికై మంగమ్మ భర్త దివంగత ఎంపి సానిపల్లి గంగాధర్ పెనుకొండ నియోజకవర్గంలోని గుట్టూరు సింగిల్ విండో అధ్యక్షునిగా రాజకీయ అరంగేట్రం చేశారు. 1989లో జరిగిన



హిందూపురం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున ఎస్.గంగాధర్ పోటీచేసి టిడిపి అభ్యర్థి ఎస్.రామచంద్రారెడ్డిపై విజయం సాధించారు. అనం తరం పార్లమెంట్ రద్దు కావడంతో 1991లో తిరిగి అదే రామచంద్రరెడ్డిపై మరో మారు విజయం సాధించారు. 1996లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కె.రామచంద్రారెడ్డి చేతుల్లో గంగాధర్ ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 1998లో కె.రామచంద్రరెడ్డిపై మరోమారు విజయం సాధించి 2వేల వరకు ఎంపిగా కొనసాగారు, 2006లో అనారోగ్యంతో గంగాధర్ కన్ను మూశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావం నుంచి మాజీ ఎంపి గంగాధర్ భార్య మం గమ్మ, వారి కుటుంబం ఆ పార్టీలో చురుకుగా పని చేస్తున్నారు. 2012 నుంచి 2014వరకు వైసిపి పెనుకొండ నియోజకవర్గ కోఆర్డినేటర్ మంగమ్మ పనిచేసి పార్టీకి సేవలు అందించింది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం సానిపల్లి మం గమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడం, ఎన్నికలో మంగమ్మ ఏకగ్రీవం కావటంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల తోపాటు వాల్మీకుల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

# అందరూ పోలీసు బాధితులే!

≫ ఇచ్చారు. ఆటోడ్రైవర్లకు ప్రత్యేక బోర్డు ఏర్పాటుచేసి, సబ్సిడీతో ఎలక్ట్రిక్ ఆటోలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని భరోసానిచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఉదయం తిరుపతి నియోజకవర్గంలోని తిరుపతి నగరంలో ఓ ఆస్పత్రి సమీపంలో లోకేష్ విడిది చేశారు. ఈ ప్రాంగణంలో ఉదయం వెయ్యిమంది యువతతో ,ఆటోడ్రైవర్లతో ఉత్సాహంగా యువనేత సెల్ఫీలు దిగారు. అనంతరం భారీ గా తరలివచ్చిన ఆటోడ్రైవర్లతో ముఖాముఖిలో లోకేష్ మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు ఎదుర్కొంటున్న సమ స్యలు విన్న తాను మీ సంక్షేమం బాధ్యత తాను తీసుకుంటానని, టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆటోడ్రై వర్లకు ప్రత్యేక బోర్డు ఏర్పాటుచేస్తానన్నారు. ఈ సందర్భంగా అధికసంఖ్యలో హాజరైన ఆటోడ్రైవర్లు రోజు వారీగా తమకెదురవుతున్న అన్ని సమస్యలు, ఇబ్బందులను లోకేష్‌కు వివరించారు. తిరుపతిలో 100మంది మహిళ ఆటోడ్రైవర్లుఉన్నామని, మహిళ ఆటోడ్రైవర్లకు ప్రత్యేక ఆటోస్టాండ్‌లేదని, అనేక ఇబ్బం దులు పడుతు న్నామన్నారు.ఉన్నతచదువులు చదివి ఉద్యోగాలురాక ఆటోలు నడుపుకుంటున్నామని పలువురు కన్నీటిపర్యం తమాయ్యరు. లైఫ్‌ట్యాక్స్,గ్రీన్‌ట్యాక్స్, ఇన్సూరెన్స్ అన్నీ వైసిపి ప్రభుత్వం పెంచేసిందని,కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని వాహనమిత్ర కట్‌చేశారని లోకేష్ దృష్టికి ఆటోడ్రైవర్లు సమస్యలు తీసుకెళ్ళారు.

**మాట ఇచ్చాడంటే నిలుపుకున్న లోకేష్:** యువగళం పాదయాత్రలో భాగంగా వారం రోజుల క్రిందట నగరి నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్రలో కొందరు తెలుగుమహిళలు చీర,గాజులు పండ్లు తీసుకుని మంత్రి ఆర్‌కె రోజాకు అందించడానికి ఆటోలో ఆమె ఇంటికెళ్ళారు. తెలుగుమహిళలు వెళ్ళిన సందర్భంలో హమీద్ బాషా అనే ఆటోని పోలీసులు సీజ్‌చేశారు. నగరికి చెందిన ఇతను ఆటోపోవడంతో జీవనోపాధి కోల్పోయానని లోకేష్‌వద్ద ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ రోజే ఇతనిని ఓదార్చిన యువనేత కొత్త ఆటో కొనిస్తానని,జీవనం సాగించుకోమని ఆత్మస్థైర్యం ఇచ్చారు. చెప్పిన మాటతో శుక్రవారం ఉదయం తిరుపతిలో ఆటోడ్రైవర్ల ముఖా ముఖిలో హమీద్‌బాషాకు కొత్త ఆటోను,ఆటో తాళాలను అందజేశాడు.

# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన లారీ

## పెనుగొల్లు ధర్మవరం వద్ద ఘోర ప్రమాదం

## ఇద్దరు ప్రయాణీకులు మృతి, 26మందికి గాయాలు

**నక్కపల్లి /ఎస్.రాయవరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం పెనుగొల్లు ధర్మవరం వద్ద శుక్రవారం ఉదయం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. కొద్ది క్షణాల్లో కొంతమంది వారి గ్రామాలకు బస్సు దిగి వెళ్లిపోతారనుకున్న సమయంలో కనురెప్పపాటులో ప్రమాదం చోటు చేసుకుని జాతీయ రహదారంతా ఆర్తనాదాలతో నిండిపోయింది. ధర్మవరం జాతీయ రహదారిపై ఆర్టీసీ (పల్లె వెలుగు బస్సు)ను వెనుక నుంచి అదుపు తప్పి ఢీకొట్టిన ప్రమాదంలో ఇరువురు ప్రయాణీకులు మృతి చెందగా, 26 మంది గాయపడ్డారు. వారిలో పదిమందికి తీవ్రగాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. అనకాపల్లి నుంచి పాయకరావుపేటకు వచ్చే ఏపీ 31 ఏజెడ్ 535 నెంబరు గల ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులో ఎస్.రాయవరం మండలం గుడివాడ పోలవరం గ్రామానికి చెందిన డ్రైవర్ ఇ.రమణి, కండక్టర్ కె.లక్ష్మి (అనకాపల్లికి) చెందిన వీరిరువురు 48మంది ప్రయాణీకులతో బయలు దేరారు. ఆ బస్సులో నక్కపల్లి మండలం వెదుళ్లపాలెం గ్రామానికి చెందిన కొఠాని నాగమణి, వెదుళ్ల మంగ, అనకాపల్లికి చెందిన రామోజీ రాజులమ్మ, ఆనంద్, విశాఖపట్నంకి చెందిన ఎం.సత్యనారాయణ, ఎస్.రాయవరం మండలం పెదగుమ్మలూరుకి చెందిన యేజర్ల నారాయణ (60), నక్కపల్లి మండలం వెదుళ్లపాలెంకి చెందిన గొల్లపల్లి నాగరత్నం, బస్సు ప్రక్కనే రోడ్డు ప్రక్కనే ఉన్న ఆటో డ్రైవర్ ధర్మవరంకి చెందిన గొర్ల కృష్ణ, తుని మండలం సూరవరంకి చెందిన పి.రాజాబాబు, విశాఖపట్నంకి చెందిన పి.శేషు, యల మంచిలికి చెందిన కె.నాగరత్నం, వెంకటాపురం గ్రామానికి చెందిన మళ్లా నాగరాజు, విజయనగరం జిల్లా పూసపాటి రేగకు చెందిన హెటిరో ఉద్యోగి నరేష్, యలమంచలి టీకాలపాలెంకు చెందిన బండి అప్పారావు, అప్పలనర్స, విశాఖపట్నం ఇసుకతోటకు దగ్గరలో అంబేద్కర్ బొమ్మ ప్రాంతానికి చెందిన పెయింటర్ మడపల్ల పరసయ్య, పశ్చిమగోదావరి జిల్లా చలాబీ నాగరాజులు ఆయాయా ప్రాంతాల్లో దిగేందుకు అనకాపల్లి యలమంచిలి ప్రాంతాల్లో ఎక్కారు. ఈ పల్లె వెలుగు బస్సు ధర్మవరం వద్దకు వచ్చే సరికి బస్సులో ఉన్న కొంతమంది ప్రయాణీకులను దింపేందుకు డ్రైవర్ రమణ రోడ్డు క్రింది భాగం లో నిలిపివేశారు. ఆ సమయంలో అనకాపల్లి నుంచి రాజమండ్రి వైపు వచ్చే లారీ ఒక్కసారిగా అదుపు తప్పి బస్సు వెనుక భాగాన్ని బలంగా ఢీకొట్టింది. అంతే డ్రైవర్ రమణ ప్రమాదాన్ని గమనించి ప్రయా ణీకులను కాపాడే ప్రయత్నంలో చాకచక్యంగా వ్యవహరించి బస్సు బోల్తా కొట్టకుండా జాగ్రత్తలు తీసు కున్నాడు. బలంగా బస్సును ఢీకొట్టడంతో వెనుకనే కూర్చున్నవారు, కిటికీల వైపు కూర్చున్న వారు, మధ్యలో నిలిచి ఉన్నవారు ఒకరిపై ఒకరు పడిపోవడం, బస్సు రాడ్లకు హఠాత్తుగా తగలడంతో తలకు, కాళ్లకు, శరీర భాగాలకు బలమైన గాయాలయ్యాయి.

## వారం - వర్జ్యం

25-2-2023 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
షష్ఠి తె.04-42; అశ్విని ఉ.07-59
వర్జ్యం సా.05-39 ల 07-15
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలతలు. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** ధన లాభాలుంటాయి. పనులు సకాలంలో పూర్తవుతాయి.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులధికం. సమస్యలుంటాయి.

**కర్కాటకం:** సామాన్య ధన లాభం. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**సింహం:** సంతోషంగా గడుస్తుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కన్య:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. కలహాలకు అవకాశం.

**తుల:** మానసిక శ్రమకు లోనవుతారు. సామాన్య ధన లాభాలుంటాయి.

**వృశ్చికం:** శుభ కార్యాలకు హాజరవు తారు. ప్రయత్నం ఫలిస్తుంది.

**ధనుస్సు:** శుభ కార్య ప్రయత్నం ఫలిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మకరం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. ముఖ్యమైన సమస్యలు పరిష్కారం.

**కుంభం:** బ్యాంకు రుణాలు లభిస్తాయి. సమస్యలుంటాయి.

**మీనం:** రుణాలు వసూలవుతాయి. జాయింటు వ్యవహారాలు పరిష్కారం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:24/02/23

DAY - SINGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 365462
2nd Prize Rs.7000/- 63971
3rd Prize Rs.3500/-
15900 34986 55231 60013 61801
79459 86181 90613 94493 96708
4th Prize Rs.200/-
1522 2029 2927 4622 5083 5396 6753
7521 8043 8607
5th Prize Rs.100/-
0316 0865 1933 3212 3398 4038 5569
5639 7027 7305
6th Prize Rs.50/-
0279 1624 2868 4353 5361 7489 8940
0347 1646 2907 4392 5499 7552 9012
0596 1715 3133 4396 5507 7571 9103
0630 1753 3181 4540 5513 7634 9234
0713 1765 3214 4566 5899 8089 9258
0716 1804 3246 4751 6056 8156 9370
0908 1993 3386 4800 6557 8241 9606
0982 2078 3552 4837 6646 8334 9681
1041 2133 3561 4900 6774 8498 9835
1127 2294 3715 4930 6925 8548 9998
1280 2357 4030 4960 7055 8628
1292 2395 4288 4981 7062 8638
1349 2399 4324 5028 7169 8842
1442 2476 4325 5121 7209 8898
1474 2747 4333 5172 7485 8939

DAY - KUIL SERIES Dr No:175
1st Prize Rs.100000/- 782543
2nd Prize Rs.7000/- 48545
3rd Prize Rs.3500/-
03137 18441 38075 39131 49910
60624 66026 83795 95441 97689
4th Prize Rs.200/-
0241 0476 1052 1449 2356 3962 5835
6788 7759 8718
5th Prize Rs.100/-
1527 1794 2241 2294 3537 3621 5326
5752 6497 9217
6th Prize Rs.50/-
0035 1568 2682 3824 5615 7276 9251
0083 1632 2731 3966 6179 7645 9386
0124 1683 2934 3992 6256 7695 9403
0568 1711 2986 4289 6352 7885 9416
0623 1712 3055 4542 6534 7895 9661
0927 1731 3114 4739 6554 8014 9736
0996 2303 3120 4755 6642 8190 9760
1001 2349 3182 4792 6661 8318 9817
1036 2371 3312 4820 6704 8401 9845
1078 2406 3340 4927 6800 8552 9913
1081 2410 3428 5051 6821 8793
1151 2532 3511 5080 6924 8894
1167 2544 3591 5171 6950 8990
1354 2545 3695 5464 7025 9025
1368 2612 3728 5564 7193 9173

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:24/02/23

DAY - ROSA SERIES Dr No:175
1st Prize Rs.100000/- 457139
2nd Prize Rs.7000/- 82810
3rd Prize Rs.3500/-
07348 16988 25736 27971 42237
49668 67590 73911 77774 85225
4th Prize Rs.200/-
1847 2531 3036 3449 3743 4541 5932
8943 9142 9826
5th Prize Rs.100/-
0754 1035 1265 1299 4129 4929 5949
7195 8695 8732
6th Prize Rs.50/-
0034 1396 3705 5623 7169 8322 8999
0051 1635 3730 5797 7212 8425 9017
0179 1724 3765 5978 7411 8453 9156
0319 1816 4114 6006 7435 8486 9225
0445 2059 4254 6077 7448 8496 9355
0451 2087 4494 6083 7459 8557 9573
0480 2089 4499 6165 7506 8636 9691
0612 2128 4575 6277 7754 8652 9815
0717 2172 4648 6350 7759 8702 9926
0764 2435 4673 6369 7867 8746 9989
0929 2515 4994 6478 7944 8753
1094 2705 5176 6639 7977 8758
1112 2716 5184 6794 8044 8845
1138 3416 5361 7076 8110 8866
1385 3583 5405 7112 8303 8870

DAY - DEAR SERIES Dr No:175
1st Prize Rs.100000/- 236381
2nd Prize Rs.7000/- 56169
3rd Prize Rs.3500/-
17283 29350 39129 56750 59279
80704 82732 85429 88026 93200
4th Prize Rs.200/-
2126 2353 2951 5611 5779 5974 6501
7064 7697 8291
5th Prize Rs.100/-
2358 2409 3784 4055 7286 8094 8881
9820 9905 9927
6th Prize Rs.50/-
0177 1449 2551 5075 6710 7989 9361
0201 1458 2905 5166 6924 8009 9419
0363 1541 3264 5176 7024 8131 9493
0370 1573 3357 5197 7094 8237 9531
0409 1721 3629 5526 7154 8271 9590
0578 1823 3630 5560 7185 8272 9607
0600 1862 4195 5794 7233 8279 9752
0621 2084 4221 5824 7322 8453 9883
0741 2142 4247 5993 7348 8584 9888
0761 2269 4306 6142 7431 8716 9940
0973 2321 4365 6277 7747 8786
0994 2345 4382 6409 7753 8813
1166 2441 4711 6460 7786 8902
1362 2505 4878 6479 7828 8966
1399 2506 4931 6701 7956 8976

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:24/02/23

DAY - THANGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 419728
2nd Prize Rs.7000/- 00246
3rd Prize Rs.3500/-
02147 22665 28887 40860 45513
69484 70866 73821 80342 86689
4th Prize Rs.200/-
1945 2395 3280 4354 4942 6756 7109
7360 7705 8777
5th Prize Rs.100/-
0277 0507 0812 1656 1698 3411 4683
6197 7744 9834
6th Prize Rs.50/-
0056 1279 3058 5234 6598 7893 8859
0060 1384 3119 5518 6810 7984 9086
0091 1707 3123 5542 6820 8025 9158
0165 1783 3240 5557 6933 8032 9235
0234 1786 3327 5577 6966 8176 9295
0298 1822 3755 5658 6968 8180 9338
0389 1854 4345 5671 6982 8304 9474
0436 2069 4492 5720 7076 8321 9601
0541 2104 4745 5935 7117 8454 9850
0614 2435 5026 6001 7396 8591 9991
0844 2476 5041 6035 7399 8592
0855 2488 5137 6268 7455 8661
1137 2892 5191 6339 7586 8726
1235 2900 5214 6366 7613 8779
1271 3010 5227 6426 7754 8849

DAY - VAIRAM SERIES Dr No:34
1st Prize Rs.50000/- 521374
2nd Prize Rs.7000/- 71384
3rd Prize Rs.3500/-
11214 19567 28773 43188 62925
71297 80350 84813 88494 98021
4th Prize Rs.200/-
0250 0254 2728 2894 2989 4568 4910
5758 6879 7114
5th Prize Rs.100/-
0748 1271 2168 3194 3322 3952 5494
6337 9191 9557
6th Prize Rs.50/-
0120 1646 3530 4487 5432 7398 8988
0225 2031 3537 4521 5658 7678 9002
0332 2038 3712 4563 5775 7873 9022
0439 2045 3756 4582 5977 7973 9260
0477 2355 3933 4650 6084 8063 9280
0491 2533 4030 4750 6321 8092 9477
0572 2540 4064 4757 6545 8104 9670
0725 2586 4213 4786 6551 8246 9715
0830 2654 4250 4822 6734 8368 9830
0837 2698 4271 4832 6836 8479 9948
0860 2801 4296 4853 7244 8524
0873 3046 4358 5088 7317 8530
1079 3059 4387 5205 7353 8591
1235 3107 4391 5283 7363 8963
1236 3330 4416 5343 7387 8986

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:24/02/23

DAY - NALLANERAM SERIES Dr No:175
1st Prize Rs.50000/- 678607
2nd Prize Rs.7000/- 70110
3rd Prize Rs.3500/-
00512 26243 28199 30145 30914
32621 70563 75953 82621 91931
4th Prize Rs.200/-
1899 2768 2940 3863 4331 6425 6868
8829 8910 9927
5th Prize Rs.100/-
1260 2004 2483 3178 4034 4672 5424
6730 7857 8399
6th Prize Rs.50/-
0101 1596 3242 4526 6004 7562 9373
0112 2003 3381 4558 6047 7701 9523
0243 2060 3506 4660 6094 7756 9544
0549 2151 3786 4723 6311 7949 9581
0666 2271 3844 4764 6826 8057 9686
0718 2368 3856 4783 6893 8078 9718
0805 2387 3917 4943 6897 8390 9738
0944 2571 3993 4970 7025 8448 9787
0957 2598 4024 5103 7039 8781 9817
1069 2670 4063 5365 7105 9112 9848
1073 2819 4263 5466 7239 9219
1108 3063 4405 5478 7245 9286
1131 3076 4496 5590 7466 9289
1405 3135 4521 5812 7492 9311
1407 3230 4524 5867 7499 9365

DAY - MANI SERIES Dr No:34
1st Prize Rs.50000/- 541114
2nd Prize Rs.7000/- 20000
3rd Prize Rs.3500/-
03395 20906 27291 38700 63658
64128 65044 68088 79636 88921
4th Prize Rs.200/-
1492 3006 3498 4801 5072 6365 6667
7490 7718 8742
5th Prize Rs.100/-
0085 0281 0289 0961 2431 2938 5595
5975 6232 6834
6th Prize Rs.50/-
0068 1653 2799 4209 5573 6822 8778
0078 1740 3018 4327 5705 7232 8812
0408 1756 3052 4406 5757 7238 8861
0434 1835 3065 4462 5806 7270 8953
0458 1952 3118 4491 5917 7324 9093
0517 2031 3219 4842 5944 7359 9309
0749 2118 3470 4979 6030 7459 9391
0803 2134 3574 4988 6036 7834 9463
0862 2189 3625 5012 6121 8092 9661
1175 2279 3685 5054 6125 8118 9994
1343 2358 3722 5091 6143 8221
1367 2490 3820 5206 6318 8468
1444 2553 4006 5311 6358 8544
1604 2713 4053 5377 6441 8618
1649 2785 4130 5539 6627 8680

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:24/02/23

DAY - KUMARAN SERIES Dr No:175
1st Prize Rs.50000/- 423701
2nd Prize Rs.7000/- 77945
3rd Prize Rs.3500/-
16842 30893 44365 49694 58396
61685 63352 64498 82903 94032
4th Prize Rs.200/-
0041 0940 1389 3011 3126 3772 3850
5563 7946 8211
5th Prize Rs.100/-
0514 1630 1766 2491 2750 2977 3176
5182 5622 5828
6th Prize Rs.50/-
0119 1295 3029 4531 6112 7579 8821
0145 1354 3055 4675 6193 7657 8829
0192 1408 3139 4838 6372 7792 8897
0201 1659 3164 5089 6393 7831 9040
0260 1704 3174 5132 6470 7859 9412
0268 1892 3217 5157 6530 7969 9419
0279 2187 3376 5174 6547 8034 9643
0372 2250 3421 5233 6622 8282 9745
0374 2276 3425 5469 6651 8481 9871
0650 2567 3651 5583 6665 8495 9965
0875 2797 3857 5773 6982 8512
0891 2851 4161 5829 6992 8592
1117 2874 4176 5830 7139 8596
1244 2884 4316 5914 7191 8804
1251 2934 4330 5990 7219 8814

DAY - VISHNU SERIES Dr No:175
1st Prize Rs.50000/- 147139
2nd Prize Rs.7000/- 67742
3rd Prize Rs.3500/-
00574 01764 23718 73293 74576
74610 79942 85997 93976 99910
4th Prize Rs.200/-
0359 0722 0774 1176 3350 5174 6164
7485 8461 9792
5th Prize Rs.100/-
1663 2728 2870 3434 3603 6063 6694
7702 9158 9466
6th Prize Rs.50/-
0005 1215 3256 4904 6185 7433 8883
0037 1307 3408 4906 6221 7460 8960
0089 1414 3479 4947 6360 7648 9011
0098 1416 3497 5045 6473 7684 9226
0119 1421 3548 5219 6695 7900 9372
0128 1682 3556 5227 6699 8072 9376
0275 2334 4063 5240 6803 8176 9527
0555 2337 4095 5348 6842 8209 9676
0587 2403 4141 5538 6967 8224 9677
0650 2448 4312 5682 6988 8317 9687
0667 2453 4506 5694 7010 8633
0745 2534 4517 5725 7020 8712
0904 2769 4678 5866 7101 8726
1073 2856 4717 5888 7344 8819
1091 3047 4763 6073 7351 8851


SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:24/02/23

SWARNALAXMI SERIES Dr No:175
1st Prize Rs.50000/- 913720
2nd Prize Rs.7000/- 46847
3rd Prize Rs.3500/-
13446 24233 35331 35729 46156
57768 68349 79424 81809 92501
4th Prize Rs.200/-
1085 1179 2061 2076 2107 3253 3459
6671 8210 8441
5th Prize Rs.100/-
1404 2815 4010 4625 4697 6117 8596
8685 9607 9701
6th Prize Rs.50/-
0069 1304 2483 4325 6155 7902 9083
0241 1364 2487 4374 6208 8020 9114
0255 1366 2548 4503 6416 8116 9178
0333 1411 2559 4520 6475 8123 9223
0342 1495 2705 4623 6580 8124 9304
0522 1507 2897 4978 6585 8126 9451
0642 1719 2931 5100 6796 8186 9509
0702 1845 3644 5453 6798 8276 9522
0797 1870 3806 5497 7051 8354 9866
0825 1972 3841 5611 7054 8723 9997
0875 1978 3901 5760 7508 8779
0931 2009 4068 5820 7692 8784
1206 2123 4069 5838 7806 9067
1264 2175 4071 5877 7852 9076
1286 2261 4193 5996 7879 9079

DAY - LION SERIES Dr No:34
1st Prize Rs.50000/- 523445
2nd Prize Rs.7000/- 34963
3rd Prize Rs.3500/-
12741 23160 23775 34355 45857
56439 67306 78545 89289 91253
4th Prize Rs.200/-
0694 0892 2627 3918 3929 4265 4433
6387 9315 9544
5th Prize Rs.100/-
0885 1066 1491 2871 3203 4483 4841
5512 5685 6716
6th Prize Rs.50/-
0001 1321 3273 4641 5792 7318 8688
0009 1421 3741 4735 5849 7351 8826
0351 1523 3763 4890 6028 7423 8921
0404 1691 3788 4901 6282 7653 9205
0462 1734 3828 4955 6306 7711 9247
0517 2253 3874 4972 6345 7737 9361
0570 2374 3989 5040 6531 7750 9504
0571 2423 4017 5326 6723 7902 9546
0690 2539 4054 5334 6787 8000 9734
1043 2609 4280 5378 6840 8124 9739
1089 2667 4327 5422 6875 8224
1090 2708 4328 5470 6985 8410
1185 2994 4456 5551 6998 8413
1194 3181 4500 5701 7014 8446
1288 3231 4538 5746 7193 8605

# వైకుంఠం కాంప్లెక్స్‌లలో భక్తుల బాధలు తెలిసేదెలా?

## కంపార్టుమెంట్‌లలో గంటల తరబడి నిరీక్షణతో అసహనం
## ఉచిత టెలిఫోన్‌లకు మంగళం!






**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దేశంలోనేగాక విదేశాల్లో ఉన్న కోట్లాదిమంది హిందూ భక్తులు తమకు ఏదైనా చిన్న కష్టం వచ్చినా ఆపదకలిగిన వెంటనే శ్రీవేంకటేశ్వరస్వామికి మొక్కుకుంటారు. ఆ మొక్కులు తీర్చుకునేందుకు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, పలురకాలుగా తిరుమలకు వస్తున్న భక్తులకు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో గంటల తరబడి నిరీక్షణతో ఉన్న ఫలంగా ఏదేని అనారోగ్యానికి గురైనా, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే బయటకు సమాచారం తెలిపేందుకు కూడా వీలులేని విధంగా కంపార్టుమెంట్లు తాళాలు వేసేస్తారు. ఉదయం వేళ కంపార్టుమెంట్‌లోనికి చేరుకున్న భక్తులను ఆరేడు గంటలకుపైగానే, వారాంతం, రద్దీ రోజుల్లో దాదాపు పది గంటలపైగా కూడా కూర్చోబెట్టేస్తుంటారు. భక్తులు అసహనం చెందినా పట్టించుకునే వారే ఉండరనే ఆవేదన అధికశాతం మంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. సాధారణ సర్వదర్శనం కోసం వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్‌లోనికి ప్రవేశించిన భక్తులు దాదాపు ఐదారుగంటల్లోపే ఆలయంలోనికి చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకుని వెలుపలకు వచ్చేలా ఉండాలి. అయితే ఇక్కడ కంపార్టుమెంట్లలో ఉండే భక్తులకు ఎప్పుడు దర్శనంఅవుతుందో, ఎప్పుడు ఆలయం వెలుపలకు వస్తారనేది కూడా తెలియనీయడం లేదు. పైగా ఈ లోపు తమ బంధువులకు క్షేమసమాచారం తెలియజేయడానికి ఎటువంటి సమాచార వ్యవస్థ ఉండదు. దీంతో తమ వారు ఎక్కడ ఉన్నారు, ఎప్పుడు వస్తారనే సంబంధిత భక్తుల కుటుంబాల్లో ఆందోళన నెలకొంటోంది. పైగా భక్తులకు చెందిన చరవాణిలు (సెల్‌ఫోన్)లు వంటి వస్తువులు వైకుంఠమ్‌లోకి నిషేధం. ఈ సమయంలో కొందరు భక్తులు వృద్ధులు, చంటి పిల్లలకు ఏదేని అత్యవసరమైనా కనీసం సమాచారం తెలియజేయడానికి అవకాశం లేదు. కొన్ని సందర్భాల్లో భక్తులు అనారోగ్యం పాలై చికిత్స అందుకోలేని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గుండెనొప్పి తదితర సమస్యలు వచ్చినా వెంటనే బయటకు రాలేని పరిస్థితి. ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని పదిసంవత్సరాల క్రిందట అప్పటి టిటిడి ఇఒ డాక్టర్ దొండపాటి సాంబశివరావు హయాంలో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లలో నిరీక్షించే భక్తులు దర్శనం సమయం తెలియక తమ కుటుంబసభ్యులతో మాట్లాడుకోవడానికి వీలుగా ఉచిత టెలిఫోన్(ల్యాండ్‌లైన్)ఏర్పాటు చేశారు.

**ఉచిత ఫోన్‌లకు మంగళం:** కంపార్టుమెంట్లలో ఏర్పాటు చేసిన ఉచిత టెలిఫోన్‌ల వినియోగం తొలుత భక్తులకు ఎంతో ఊరటకలిగించింది. సరాసరిరోజుకు 80వేల మందిపైగా భక్తులు ఏడుకొండలవాడిని దర్శించుకొం టుండగా ఇందులో 40వేలమంది భక్తులు సామాన్యభక్తులే ఉండటం విశేషం. వీరంతా ఆరేడు గంటలు నుంచి పన్నెండు గంటల వరకు కూడా కంపార్టుమెంట్లలోనే నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది. 2019వరకు కూడా ఉచిత టెలిఫోన్‌లు అందుబాటులో ఉండేవి. కరోనా వ్యాప్తి తరువాత వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్-1,2 కంపార్టుమెంట్లలో ఉచిత టెలిఫోన్‌లు తొలగించేశారు. ఇప్పుడు ఈ టెలిఫోన్‌లు లేకపోవడంతో కంపార్టుమెంట్లలో నిరీక్షించే వేలాదిమంది భక్తులు సమాచారం తెలుసు కునేందుకు,బయటకు తెలిపే అవకాశం లేకపోతోంది. ఈ ఉచిత టెలిఫోన్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని పలువురు భక్తులు కోరుతున్నారు. సౌకర్యాలు కల్పనలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కూడా సానుకూలంగా స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నారు.



## యోగశాస్త్ర విజ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
### వెలుగులోలేని తాళపత్రాలు స్కానింగ్ వేగవంతంచేయాలి: టీటీడీ ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** యోగశాస్త్రాన్ని, అందులో దాగివున్న విజ్ఞానాన్ని పెద్దఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్ళేలా కార్యక్రమాలు రూపొందించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. యోగా వల్ల కలిగే ఉపయోగాలు, దాని ప్రాముఖ్యతను వివరించేలా కార్యక్రమాలు రూపొందించాలన్నారు. ఇప్పటికీ వెలుగులోకి రాని తాళపత్రాలను స్కానింగ్ చేసే ప్రక్రియను ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం వేగవంతం చేయాలన్నారు. టిటిడిలో రికార్డుల నిర్వహణకు సంబంధించిన ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలన్నారు. శుక్రవారం పద్మావతి విశ్రాంతి గృహంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎఫ్ఎసిఎఒ బాలాజీతో కలిసి ఇఒ ధర్మారెడ్డి సమావేశమయ్యారు. ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో తాళపత్రాల డిజిటైజ్ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఎస్వీ గోశాలలో నెయ్యి తయారీ ప్లాంట్ భవనాలు, యంత్రాలఏర్పాటు సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్వీబిసి యూట్యూబ్‌లో ఆరోగ్యం, ఆహారం, విజ్ఞానం, జ్ఞానానికి సంబంధించిన అంశాలపై నిపుణులచేత ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారం చేయాలన్నారు. తిరుపతి బర్డ్ ఆస్పత్రిలో స్పైనల్ బ్రెస్, కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ఇఒ ఆదేశించారు. శ్రవణం ప్రాజెక్టును ఇకపై బర్డ్ ద్వారా నిర్వహించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.

# నన్ను ఎమ్మెల్సీగా గుర్తించడంలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పాత్ర కీలకం: మంగమ్మ

## రాజకీయంగా గుర్తించిన ముఖ్యమంత్రికి రుణపడి ఉంటా
## స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి సానెపల్లి మంగమ్మ



**అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో:** రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబానికి చెందిన తనసువాలా మంది అక్కా.. మీరు ఎందుకు బయటకు రాలేదని అడిగేవారు. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ద్వారా మళ్లీ నేను బయటకు వచ్చాను. ప్రకాష్‌రెడ్డి ఈ రోజు నన్ను ప్రజా సేవ చేసేందుకు రాజకీయంగా ముందుకు తీసుకొచ్చారు అని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి సానెపల్లి మంగమ్మ తెలిపారు. శుక్రవారం అనంతపురంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అందరూ నిలవాలంటూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి సూచించగా ఆయన నేనుంటానంటూ భరోసా ఇచ్చారు. నాకున్న ఇబ్బందుల వల్ల పూర్తి స్థాయిలో తిరగలేకపోయా, మళ్లీ ఈ రోజు మా కుటుంబాన్ని గుర్తించి నకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు. నా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తానని మంగమ్మ తెలిపారు.

**దేశమంతా కీర్తింపబడుతున్న సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి : ఎమ్మెల్సీ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సామాజిక న్యాయం మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తున్నారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విలేకరులకు తెలిపారు. ఈ రోజు దేశమంతా ఆయనని కీర్తింపబడుతున్నారు. బీసిలు, ఎస్సీలు, ఎస్టీలు ముఖ్యమంత్రులుగా ఉన్న రాష్ట్రాల్లో కూడా లేని విధంగా ఎమ్మెల్సీల్లో దాదాపు 65 శాతం, మంత్రివర్గంలో 80 శాతానికి పైగా, స్థానిక సంస్థల్లో 70 శాతానికి పైగా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పదవులు కల్పిస్తూ చట్టసభల్లో వచ్చే అవకాశం కల్పించారు. బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కాదు, బ్యాక్ బోన్ క్లాసెస్ అంటూ నిరూపించారని ఎమ్మెల్యే తెలిపారు. 18 ఎమ్మెల్సీ స్థానాల్లో 11 స్థానాలను బిసిలకు కేటాయించారు. అనంతపురం జిల్లా స్థానికసంస్థల అభ్యర్థిగా సానెవారి మంగమ్మకు అవకాశం కల్పించారు. జిల్లాలో రక్షక రాజ్యం సాగుతున్న కాలాల్లోనూ అనేక మంది సీనియర్ నాయకులు ఊళ్లు వదిలి వెళ్లడం, మరి కొందరు జైల్లో ఉండిన సందర్భంలోనూ పార్టీ బలహీన పడకుండా కార్యకర్తల్లో ధైర్యం నింపిన వ్యక్తి దివంగత ఎంపి గంగాధర్, ఆయన సేవలను గుర్తించి 2012-14 వరకు మంగమ్మను పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి కోఆర్డినేటర్‌గా నియమించారని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తెలిపారు. వాల్మీకి కులానికి ప్రాధాన్యత ఇస్తూ ఈ రోజు మళ్లీ ఎమ్మెల్సీగా ఆమెకు అవకాశం కల్పించారు. ఇంతటి అవకాశం కల్పించిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇందుకు సహకరించిన జిల్లా మంత్రి ఉషాశ్రీచరణ్, మాజీ మంత్రి శంకర్‌నారాయణ, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఇతర ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య పాల్గొన్నారు.

## మార్చి 3నుంచి తిరుమలేశుని తెప్పోత్సవాలు
### ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 3వతేదీ నుండి 7వతేదీ వరకు ఐదురోజులపాటు వేడుకగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది. ఇందుకోసం వెంకన్న ఆలయానికి పక్కనే ఉన్న పవిత్ర స్వామివారి పుష్కరిణిలో ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిరోజు రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఈ తెప్పోత్సవాలు జరుగుతాయి. ఐదు రోజులు జరిగే తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 3వతేదీ శుక్రవారం సాయంత్రం శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయసమేత శ్రీరామచంద్రమూర్తి అవతారంలో స్వామివారు తెప్పలపై మూడుచుట్లు విహరిస్తారు. రెండవరోజు 4వతేదీ రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి అవతారంలో మూడుచుట్లు, మూడవరోజు మార్చి 5వతేదీ శ్రీదేవిభూదేవి సమేతంగా మలయప్పస్వామి మూడుచుట్లు పుష్కరిణిలో చుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. నాల్గవరోజు మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి ఐదుచుట్లు, ఐదవరోజు మార్చి 7వతేదీ మంగళవారం ఏడుచుట్లు తెప్పలపై పుష్కరిణిలో విహరించి భక్తులను అనుగ్రహిస్తారు. ఈ సందర్భంగా ఐదురోజులు ఆలయంలో జరిగే ఆర్జితసేవల్లో 3,4 తేదీల్లో తోమాలసేవ, అర్చన, సహస్రదీపాలంకార సేవ, మార్చి 5,6తేదీల్లో తోమాలసేవ, అర్చన,ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ,7వతేదీ ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దు చేసింది.




నామినేషన్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు ఎం.హరిజవహర్‌లాల్

## ముగిసిన ఎమ్మెల్సీ స్క్రూటినీ కార్యక్రమం
### 16 నామినేషన్ల తిరస్కరణ

**అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో:** కడప-అనంతపురం-కర్నూలు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రుల, ఉపాధ్యాయ, అనంతపురం స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి నామినేషన్ల స్క్రుటినీ కార్యక్రమం ముగిసినట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో శుక్రవారం ఉదయం నామినేషన్ల స్క్రుటినీ కార్యక్రమాన్ని చేపట్టారు. కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల శాసన మండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించబడిన ఎన్నికల పరిశీలకులు ప్రవీణ్ ప్రకాష్ ఐఎఎస్ (స్థానిక సంస్థల నియోజకవర్గం), డా.పోలా భాస్కర్ (పట్టభద్రుల నియోజకవర్గం)లు హాజరయ్యారు. అనంతపురం స్థానిక సంస్థల నియోజకవర్గానికి సంబంధించి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా ఒకరి నామినేషన్ ఆమోదించి మరొకరి నామినేషన్ తిరస్కరించడం జరిగిందన్నారు. పట్టభద్రుల నియోజకవర్గంలో 63అభ్యర్థులకుగాను 51 నామినేషన్లను ఆమోదం పొందాయని, 12నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయన్నారు. ఉపాధ్యాయుల నియోజకవర్గంలో 17మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించగా, 14నామినేషన్లు ఆమోదం పొందాయని మూడునామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయన్నారు. నామినేషన్ల స్క్రూటినీ కార్యక్రమాన్ని కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసనమండలిఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించబడిన ఎన్నికల పరిశీలకులు ఎం.హరిజవహర్‌లాల్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో డిఆర్‌ఓ గాయత్రిదేవి,అనంతపురం ఆర్డీఓ మధుసూధన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారు. ప్రతి ఏడాది నిర్వహించే బ్రహ్మోత్సవాలు ఏ ఏడాదికా ఏడాది కొత్త దనంతో కార్యక్రమాలను రూపకల్పన చేస్తూ ధార్మిక కార్యక్రమాలతో పాటు మన సంప్రదాయ, సంస్కృతిని తెలియజేయు కళలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రతి ఏటా కనీసం 200 మంది కళాకారులకు తమ ప్రతిభా పాటవాలను తెలియజేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా ఎన్నో సంప్రదాయ కళలకు,కళాకారులకు గుర్తింపు ఇచ్చారు. రోజు రోజుకు పాశ్చాత్యమోజుల మన యువత మన సంప్రదాయాలను విస్మరిస్తున్నారు. ఈ తరుణంలో మన సంప్రదాయ కళలకు అవకాశం కల్పిస్తున్నారు. యువతలో ధార్మికతను పెంపొందించుటకు, ఆధ్మాత్మిక చింతనను కల్పించుటకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఈ వేదిక మీద ప్రముఖులైన ప్రవచనకర్తల ప్రసంగాలను ఏర్పాటు చేసారు. పుణ్యక్షేత్రం ప్రాశస్త్యంను పండిత పామరులకు తెలిసే విధంగా ఇక్కడ ప్రవచన కర్తల తమ ప్రసంగాలను అందించారు. భగవద్గీత గాన ప్రవచన ప్రచారకర్త బ్రహ్మశ్రీ ఎల్‌వి గంగాధర్ శాస్త్రి, బ్రహ్మశ్రీ మేడసాని ప్రవచనాలు, శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి,గుంటూరు నంబూద్రి ఆశ్రమం పీఠాధిపతి చంద్రకాళిమాతచే ప్రవచనాలు, సహస్ర అవధాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ ప్రవచనాలు,బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుచే అనుగ్రహ భాషణం,స్వరూపానందగిరి స్వామి ప్రవచనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే యువ కళాకారులకు కూడా వేదిక మీద అవకాశం కల్పించారు. సినీసంగీత కళాకారులు యువ కళాకా రులకు భక్తి రంజని పేరుతో ఇక్కడ అవకాశం కల్పించారు. అంతేకాక భరత నాట్యంలో ప్రవేశం చేసే చిన్నారి కళాకారులకు ఇక్కడ అవకాశం కల్పించారు. అంతేకాక రంగస్థలకళాకారులకు ప్రతి రోజూ రెండు నాటకాలకు అవకాశం కల్పించి కనుమరుగౌతున్న రంగస్థల కళకు ఊతం ఇవ్వటమే కాకుండా కళాకారులకు ప్రోత్సాహాన్ని నిచ్చారు.

## వాయులింగేశ్వరుని దర్శనంతో సర్వం ప్రశాంతమయం: శుకబ్రహ్మాశ్రమ ఉత్తరాధికారి



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొర్కెలను తీర్చుతున్నాడని ఇలాంటి దివ్యక్షేత్రం దేశంలో మరొకటి లేదని శ్రీ శుకబ్రహ్మాశ్రమ ఉత్తరాధికారి స్వరూపానందగిరి స్వామి అన్నారు. ఇక్కడి దివ్యక్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధూర్జటి కళాప్రాంగణంలో ఏర్పాటుచేసిన ధార్మిక కార్యక్రమంలో భాగంగా ప్రదానవక్తగా స్వరూపానందగిరి స్వామి వచ్చారు. దక్షిణ కైలాంగా ప్రఖ్యాతిచెందిన ఈ దివ్యక్షేత్రంలో కాలుమోపితేనే మోక్షమని పురాణాలు చెబుతున్నాయి. ఇక్కడ వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుడు భక్తితో మోకరిల్లి ఎవరు ఏమి కోరినా ప్రసాదించే దేవుడు. ఈ దివ్యక్షేత్రంలో ప్రతీది ఒక ప్రత్యేకమే అన్నారు.

# తెలుగురాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్లకు అదనపు బోగీలు

## యశ్వంతపూర్-హిందూపురం మధ్య ప్రత్యేక పాసింజర్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, ఉభయ తెలుగు రాష్ట్రా మీదుగా తిరిగే పలు రైళ్లకు ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ అదనపు సమశీతోష్ణపు సదుపాయం గల బోగీలను ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హాజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12650 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసుకు జులై 6 వరకు, యశ్వంతపూర్ నుంచి హాజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12649 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు జులై 3 వరకు, వీటితోపాటు యశ్వంతపూర్ నుంచి హాజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12629కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు జులై 4 వరకు, హాజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్‌కు వెళ్లే నెంబర్ 12630 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు జులై 07 వరకు అదనంగా మరో ఎసి2 టైర్ బోగీలను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే పాట్నా-బెంగుళూరు-పాట్నాల మధ్య తిరిగే నెంబర్ 22353/54 హంసఫర్ వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు కూడా అదనంగా మరో రెండు ఎసి3 టైర్ బోగీలను ఏర్పాటు చేశామన్నారు.

**యశ్వంతపూర్-హిందూపురం మధ్య ప్రత్యేక రైల్లు :** ప్రయాణికుల రద్దీ, డిమాండ్‌లను దృష్టిలో ఉంచుకుని, యవశ్వంతపూర్-హిందూపురం- యశ్వంతపూర్‌ల మధ్య ప్రతి రోజూ తిరిగే నెంబర్ 06517/18 అన్ రిజర్వ్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను వచ్చే మే 21 వరకు నడపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. యశ్వంతపూర్ నుంచి హిందూపురం వెళ్లే నెంబర్ 06517 అన్ రిజర్వ్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ప్రతి రోజూ ఉదయం 5:45 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, యలహంక 6:03/05, దొడ్డబళ్లాపూర్ 06:19/20, గౌరిబిదనూరు 06:53/55, హిందూపురం 7:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మిందూపురం నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 06518 డైలీ అన్ రిజర్వ్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు హిందూపురం నుంచి ప్రతిరోజూ సాయంత్రం 4:00 గంటలకు బయల్దేరి, గౌరిబిదనూరు 04:23/25, దొడ్డబళ్లాపూర్ 04:55/57, యలహంక 5:13/15 గంటలకు చేరుకుంటుంది. ఈ అన్ రిజర్వ్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను మే 21 వరకు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# వివేకా హత్య కేసులో జగన్ నోరు తెరవాలి

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని పాతిపెడుతున్నారు
### పోలవరానికి నిధులివ్వకుండా అప్పర్ భద్రకు నిధులు కేటాయించడం దారుణం: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ




శుక్రవారం కర్నూలులో పోరుబాట గోడపత్రికను ఆవిష్కరిస్తున్న రామకృష్ణ

**కర్నూలు బ్యూరో,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** తన చిన్నాయన హత్యపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికైనా నోరు తెరవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. సొంత బాబాయ్ అయినటువంటి వివేక హత్య జరిగి 3సం॥ల9నెలలైనా జగన్ ముఖ్యమంత్రిగా ఉండి కూడా ఎందుకు ఇంతవరకు నిందితులను అరెస్టు చేయలేదని ఆయన ప్రశ్నించారు. వివేకా నందరెడ్డిని చంపింది ఎవరని పులివెందులలో ఎవరిని అడిగినా చెబుతున్నారని జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికైనా నోరుతెరచి వాస్తవాలను ప్రజలకు తెలియజేసి క్షమాపణ కోరాలని రామకృష్ణ అన్నారు. కర్నూలులోని ఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో మహా ధర్నా గోడపత్రికలను రామకృష్ణ విడుదల చేశారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ పేదలకు న్యాయం చేయాలని కోరుతూ విజయవాడలో మార్చి 2న మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక సంస్థలు,ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పాతిపెడుతుందని విమర్శించారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో 3సెంట్లు,పట్టణ ప్రాంతాలలో 2సెంట్ల స్థలం పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశామని అయితే జగనన్న కాలనీ పేరుతో ఇచ్చిన సెంటున్నర స్థలంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఇండ్ల నిర్మాణంకు అందించే మొత్తం సరిపోక పేదలు అప్పుల పాలవుతున్నారని కాబట్టి ఇంటి నిర్మాణంకు రూ.5లక్షలు కేటాయించాలని కోరారు. వైసిపి ప్రభుత్వం మూడున్నరేళ్ల పాలనలో కేవలం ఐదు ఇండ్లు మాత్రమే పూర్తి చేసినట్లు ఇటీవల కేంద్రప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా ప్రకటించిందన్నారు. ఇసుక,ఇనుము,సిమెంటు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని కనుక అవన్నీ ప్రజలకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిడ్కో గృహాలకు మౌలిక వసతులు కల్పించి లబ్దిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మంగళగిరిలో తప్ప ఎక్కడ కూడా టిడ్కో గృహాలు పంపిణీ చేయలేదన్నారు. కర్నూలు పట్టణంలోనే సుమారు 10వేల టిడ్కో గృహాలు ఉన్నాయని ఇలా రాష్ట్రవ్యాప్తంగా 35లక్షల టిడ్కో గృహాలు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వంపై అనేక మార్లు ఒత్తిడి చేసినా,ఆందోళనలు చేసినా దిగిరాకపోవడంతో మార్చి 2న విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రాడ్యుయేట్,ఉపాధ్యాయ,స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం దౌర్జన్యాలు చేస్తూ ఇతరులు ఎవరూ నామినేషన్లు వేయకుండ అడ్డుకుంటుందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్యంను ఖూనీ చేస్తుందన్నారు. అనంతపురంలో టిడిపి అభ్యర్థి మారువేషంలో వెళ్లి నామినేషన్ వేసే పరిస్థితి నెలకొనడం దుర్మార్గమన్నారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ప్రభుత్వం దిగజారి పని చేస్తుందని,ఆర్జేడి,డిఈఓ లా ద్వారా గిఫ్ట్‌లు పంపిణీ చేస్తూ ఉపాధ్యాయులను మభ్యపెట్టి ఓట్లు దండుకునేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఆర్ జెడి ప్రతాప్‌రెడ్డి దిగజారి పనిచేస్తున్నారని,వైస్ చాన్స్‌లర్ ప్రసాద్‌రెడ్డి ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తూ మందు పార్టీలను ఇస్తూ ఓటర్లను ఆకర్షించేపనిలో ఉన్నారని వీరు విద్యావంతులా..బజారు మనుషులా అని రామకృష్ణ ఘాటుగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో అన్ని పార్టీలు ఉండాలని తాను ఒక్కడినే ఉండాలని జగన్‌మోహన్‌రెడ్డి అనుకోవడం అవివేకమన్నారు. ప్రజాస్వామ్యంకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా మాడి మసైపోతారని హెచ్చరించారు. జాతీయ ప్రాజెక్టు పోలవరం 2020డిసెంబరుకు పూర్తి చేస్తామని అప్పటి జలవనరులశాఖ మంత్రి చెబితే నేటి జలవనరులశాఖ మంత్రిమాత్రం ఎప్పుడు పూర్తి అవుతుందో చెప్పలేమనడం హాస్యాస్పదమన్నారు. కేంద్రప్రభుత్వం పోలవరంకు నిధులు ఇవ్వకుండ కర్ణాటకలో ఉన్న అప్పర్‌భద్రకునిధులు కేటాయించడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,సహాయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నా కుమారుడు తప్పు చేయలేదని భావిస్తున్నా: ఎంపి మాగుంట స్పష్టీకరణ



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ఢిల్లీ లిక్కర్ వ్యాపార లావాదేవీలకు సం బంధించి తన కుమారుడు తప్పు చేయలేదని భావిస్తున్నానని పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి అన్నారు. స్థానికంగా తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పెదనాన్నకు చెడ్డపేరు తీసుకురానని తన కుమారుడు చెప్పాడని, మాగుంట కుటుంబానికి అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. కేసు కోర్టు పరిధిలో ఉన్నందున ఎటువంటి వ్యాఖ్యలు చేయలేనని,భగవంతుని అనుగ్రహంతో తమకు న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నామన్నారు. ఏడు దశాబ్దాలుగా వ్యాపార రంగంలో ఉన్నామని, పది రాష్ట్రాలలో తమ వ్యాపారాలు సజావుగా సాగుతున్నాయని, సుబ్బరామన్న స్ఫూర్తితో ప్రజాసేవలో ఉన్నామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే సాగుతామన్నారు. రాష్ట్రంలో కూడా ఏ తప్పుచేయలేదన్నారు. నా కుమారుడు రాఘవరెడ్డిని కోర్టులో కలిసినప్పుడు, నాన్న పెదనాన్న సుబ్బరామిరెడ్డి పేరు ఎప్పుడూ అప్రతిష్టపాలు చేయనని, మీకు తలవంపులు వచ్చే పనికూడా చేయనని నాకుమారుడు తెలిపాడన్నారు. అందుకే నాకు నా కుమారుడిపై నమ్మకం ఉందన్నారు. దీంతో నేను ధైర్యంగా ఉన్నా, జిల్లా ప్రజలు, నాయకులు నాకు ధైర్యం చెబుతూ భరోసా ఇవ్వడం పట్ల నాకు గర్వంగా ఉందన్నారు. నేను రాజకీయాల్లోకి వచ్చి 32 సంవత్సరాలని, సుబ్బ రామరెడ్డి నాకు రాజకీయ జీవితం ప్రసాదించిన తర్వాత, ఎటువంటి తప్పుడు రాజకీయాల్లో కూడా చేయకుండా సజావుగా సాగిపోతున్న కుటుంబం మాగుంట కుటుంబమన్నారు. త్వరతగతిన ఈ సమస్యలన్నీ తీరిపోయేలా భగవంతుడ్ని ప్రార్థించాలని మాగుంట జిల్లా ప్రజలను కోరారు.

**మాగుంట కుటుంబానికి అండగా నిలుస్తాం: మాజీమంత్రి బాలినేని స్పష్టీకరణ**



రాజకీయ కారణాలతోనే మాగుంట రాఘవరెడ్డి కేసులు ఎదుర్కొంటున్నాడని భావిస్తున్నామని, మాగుంట కుటుంబానికి ప్రజల పక్షాన అండగా నిలుస్తామని శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానికంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సుబ్బరామన్న ఆదర్శాలతో మాగుంట కుటుంబం ప్రజా సేవకు అంకితమైందని, కరోనా కష్టకాలంలో రాఘవరెడ్డి ముందుండి నిలిచి ప్రజలను ఆదుకున్నారన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలు మాగుంట కుటుంబాన్ని అభిమానిస్తారని, ప్రజల దీవెనతో రాఘవరెడ్డి కేసు నుండి బయట పడతాడని విశ్వసిస్తున్నామన్నారు. రాజకీయ కారణాలతో పెట్టిన కేసులను ముఖ్యమంత్రి ఎదుర్కొన్న తీరు కళ్ళారా చూశామని,అదే రీతిన రాఘవరెడ్డికి న్యాయం జరిగి ఉజ్వల రాజకీయ భవిష్యత్ ఉండాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.



## ఎన్నికల పరిశీలకులుగా హరి జవహర్‌లాల్

**అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో:** .స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ పత్రాలపరిశీలన కార్యక్ర మానికి ఎన్నికలపరిశీలకులు (ఉపాధ్యాయుల నియోజకవర్గం) హరిజవహర్‌లాల్ శుక్రవారం హాజరయ్యారు. సీనియర్ ఐఎఎస్ అధికారి హరిజవహర్‌లాల్ ఆహ్వానం పలికిన వారిలో జిల్లాకలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్, ఆర్డీఓ మధుసూదన్ తదితరులున్నారు. హరిజవహర్‌లాల్ రాయలసీమజిల్లాలతో ప్రత్యేక అనుబంధం ఉంది. గతంలో ఆయన అనంతపురం జిల్లాలో ఆర్‌డిఓ తదితర పోస్టుల్లో పని చేశారు. శ్రీశైలం దేవస్థానం ఈఓగా పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్సీ నేతల అరాచకాలు
### అభ్యర్థులను బలపరిచారని కడప, కర్నూల్లో ఏడుగురిని పోలీసులు కిడ్నాప్ చేయడం దుర్మార్గం: అచ్చెన్నాయుడు



**మంగళగిరి, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార వైసీపీ అడ్డదారులు తొక్కుతొందని, పోలీసులను అడ్డుపెట్టుకొని అరాచకాలు సృష్టిస్తున్నారు. పోటీలో ఉన్న స్థానిక సంస్థల అభ్యర్థులపై బెదిరింపులకు పాల్పడటం వైసీపీ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చె న్నాయుడు విమర్శించారు. అభ్యర్థులను బలపరిచిన వారిని పోలీసులే మాయం చేయడం ఒక్క జగన్ పాలనలోనే చూస్తున్నామని ఎద్దేవ చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థు లను బలపరిచినందుకు కడపలో ముగ్గురు,డోన్‌లో నలుగుర్ని కిడ్నాప్ చేసి వేదిం పులకు గురిచేస్తున్నారన్నారు. కర్నూలుజిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీని వాస్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించిన బోన్ చెరువుపల్లి ఎంపిటీసీ ఆలా శేఖర్, బేతంచర్ల కౌన్సిలర్లు పూజారి రామాంజనేయులు,నంధ్యాల మధు, గోపాల్‌లను పోలీసులు వేధించడం అప్రజాస్వామికం అన్నారు. గురువారం అర్ధరాత్రి వారిని స్టేష న్‌కు తీసుకెళ్ళి ఇంతవరకు వారి ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబసభ్యులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. కిడ్నాప్‌కు పాల్పడ్డ వైసీపీ నేతలు, వారికి సహకరించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు జరిగేలా ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని కిం జరపు అచ్చెన్నాయుడు కోరారు.

## పంట మార్పిడి ద్వారా అనేక ఉపయోగాలు
### హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ బివి.సుబ్బారావు

**శింగనమల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** శింగనమల శ్రీరంగరాయల చెరువు కింద ఉన్న ఆయకట్టు రైతులు పంట మార్పిడి ద్వారా అనేక ఉపయోగాలు పొంద వచ్చని హార్టికల్చర్ డిడి బివి.సుబ్బారావుపేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని చెరువు ఆయకట్టు కింద ఉన్న గ్రామాల రైతులకు ఆంధ్రప్రదేశ్ సమీకృత సాగునీటి పథకం బృందం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రామనికి ముఖ్య అతిథులుగా హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ బివి సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యానశాఖ ద్వారా అందుతున్న పథకాల గురించి, సూక్ష్మసేధ్యం ఆవశ్యకత గురించి వివరించారు.

**VIJAYAWADA MUNICIPAL CORPORATION**
**'E' Procurement Notice No.58/VMC/CDB/2022-23, Dt: 24-02-2023**

1 Housing GGMP Works (31 works) **Est. Rs.510.81 Lakhs (3 Days)**
2 Roads, repairs, steps, hall, silt, wall, Greenery, Art installation (53 works) **Est.1033.79 Lakhs (7 Days)**
3 Art installation, G1, Greenery (17 works), **Est. Rs.970.71 Lakhs (7 Days)**
4 Roads, Building, drain, repairs, steps, culverts, water supply, UGD, Wall, water canon misting system (60 works) **Est. Rs.1360.76 Lakhs (14 Days)**

| | |
|---|---|
| Download/Receipt of tenders for S.L.No.1 | 25.02.2023 to 28.02.2023 |
| Download/Receipt of tenders for S.L.No.2 | 28.02.2023 to 07.03.2023 |
| Download/Receipt of tenders for S.L.No.3 | 01.03.2023 to 09.03.2023 |
| Download/Receipt of tenders for S.L.No.4 | 01.03.2023 to 15.03.2023 |

**All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of**
Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in
**Sd/- For COMMISSIONER**

వార్త

మనస్సు నిశ్చలంగా ఉన్నవానికి విరోధులే ఉండరు.

-లా ఎస్ట్రేంజ్

-కబీర్

# విషసంస్కృతుల వలయంలో యువజనం!


ఆటపాటల్లో వైద్యవిద్యతోపాటు సాంకేతికంగా అన్నిరంగాల్లోనూ దేశయువత ఎంతో కీర్తిప్రతిష్టలు సంపాదించి దేశాన్ని అగ్రస్థానంలో ఉంచుతున్నదని ఒకపక్క సంతోషిస్తుంటే మరొకపక్క అనైతిక కార్యక్రమాలకు దేశాన్ని అడ్డాగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం అవు తున్నది. ఇటీవల కాలంలో దేశంలో వివిధరాష్ట్రాల్లో బయటపడుతున్న మాదకద్రవ్యాల విక్రయాలు, వ్యభిచార రాకెట్‌లు దేశ ప్రతిష్టను మంటగలుపుతున్నాయి. అందులోనూ ఈ అనైతిక కార్యక్రమాల్లో విద్యావంతులైన యువతీయువకులు పాలుపంచుకోవడం ఆందోళనకరంగా ఉంది. మాదకద్రవ్యాలు రవాణా చేస్తూ ఇంజినీరింగ్ విద్యార్థులే పట్టుబడుతున్న సంఘటనలు కలవరపరుస్తున్నాయి. వ్యభిచారం కంటే తీవ్రమైన మాదకద్రవ్యాల వ్యాపారం దేశంలో అనేక రాష్ట్రాల్లో చాపకిందనీరులా విస్తరిస్తున్నది. ఐదేళ్లక్రితం వరకు 270 జిల్లాలకే పరిమి తమైన ఈ మాదకద్రవ్యాల వ్యాపారం ఇప్పుడు 450 జిల్లాలకుపైగా చేరుకున్నట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. ఇకపోతే గంజాయిసాగు తెలుగురాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. మొత్తం దేశానికేకాక ఇతర దేశాలకు కూడా ఎగుమతులు చేస్తున్నట్టు సమాచారం. గతంలో కొకైన్, బ్రౌన్ షుగర్ వంటి మాదకద్రవ్యాల వినియోగం పరిమితంగా ఉండేది. ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో సందుగొందుల్లో ఎంతో రహస్యంగా ఈ వ్యాపారం జరిగేది. మాదకద్రవ్యాలు విక్రయించేవారు కానీ, వినియోగించేవారు కానీ పోలీసులంటే హడలెత్తి పోయేవారు. పట్టుబడితే జైళ్లల్లోనే మగ్గిపోవాల్సి ఒదిగా భయపడేవారు. రానురాను పోలీసులంటే భయభక్తులు సన్నగిల్లడం, చట్టంలో ఉన్న లొసుగులతో తప్పించు కోవడం సులభమనే భావన పెరిగిపోవడంతో క్రమేణా ఒక వ్యూహం ప్రకారం వాడకందార్లను పెంచుకొని వ్యాపారాన్ని లాభసాటిగా మార్చుకుంటున్నారు. ఇక మాదకద్రవ్యాల విషయంలో కనీసం నియంత్రించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు కన్పించినా మద్యాన్ని మాత్రం పెంచిపోషిస్తున్నారు. సమాజం ఏమైనా, ప్రజల ఆరోగ్యం ఏమైనా తనకేమిటన్నట్లు ఆదాయమే లక్ష్యంగా దిగజారి పోయారు. మద్యంవ్యాపారుల మధ్యపోటీపెట్టి రుసుం పెంచుకుంటున్నారు. కొన్ని రాష్ట్రాలకు మద్యం ఆదా యమే ప్రధానవనరుగా ఎదిగిపోయింది. కొందరు మద్యం వ్యాపారులు నక్షత్రహోటళ్లు, క్లబ్‌లు, పబ్ యజమానులు వినియోగదారులను ఆకర్షించేందుకు రకరకాల పద్ధతులు అవలంబిస్తున్నారు. అందులో భాగంగా ఎక్కువ కిక్ ఇచ్చేందుకు మద్యంలో, సిగరెట్లలో మాదకద్రవ్యాలను నింపి అందిస్తున్నారు. దీనికితోడు ఫామ్‌హౌస్‌ల పేరుతో రకరకాల అనైతిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. ఢిల్లీ, ముంబయి తదితర నగరాల నుండేకాక రష్యా, ఉజ్బెకిస్థాన్ తదితర దేశాల నుండి అందమైన యువతులను తీసుకువచ్చి నాట్యం పేరుతో అర్ధనగ్నంగా చిందులు వేయిస్తున్నారు. మాదకద్రవ్యాల మత్తులో యువతీయువకులు వారు ఏం చేస్తున్నారో వారికే తెలియకుండాపోతున్నది. గతవారంలో కూడా ఫామ్‌హౌస్ మీద దాడిచేసి పోలీసులు కొందరు యువతీయువకులను అదుపులోకి తీసుకున్నారు. కొందరు మధ్యతరగతికి చెందిన యువకులు ఈ పబ్‌లకు మత్తులకు అలవాటుపడి డబ్బులేక దొంగతనాలవైపు కూడా మొగ్గుచూపుతున్నారు. ఇంజినీరింగ్, పోస్టుగ్రాడ్యుయేట్ చదువుకున్న కొందరు విద్యార్థులు దొంగతనాల్లో పట్టుబడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ పబ్‌లకు వెళ్లడం నక్షత్ర హోటళ్లలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. అదే నాగరికత అని భావించి అందులో మునిగి తేలుతున్నారు. పండగలకు, పబ్బాలకు ప్రత్యేక కార్యక్రమాల పేరుతో క్లబ్బుల్లో, పబ్బుల్లో నృత్యాల పేరుతో చేసే వెకిలిచేష్టల విష సంస్కృతికి పరాకాష్ఠగా చెప్పొచ్చు. ఈ ఆనందకేళిలో విహరిస్తూ వాహనాలు నడుపుతూప్రాణాలు తీసిన సంఘటనలేకాదు తమ ప్రాణాలుపోగొట్టుకుంటున్న సందర్భాలు కూడాఉన్నాయి. అదే మన గొప్ప సంస్కృతిగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. నగరాల్లోనే కాదు పట్టణాలు దాటుకొని జిల్లా, మండల కేంద్రాలకు కూడా ఈ పాశ్చాత్య సంస్కృతి ప్రభావం క్రమేణీ విస్తరిస్తున్నది. గ్రామీణ జనజీవన స్రవంతిలో విలీనమై భాసిల్లుతున్న మన సంస్కృతి సంప్రదాయాలు క్రమేపీ బెల్ట్‌షాపుల ఆవిర్భావంతో ప్రవేశించిన పాశ్చాత్య నాగరికత వెల్లువలో కొట్టుకుపోతున్నాయి. ఒకనాడు మనం చేసుకునే ప్రతి పండగల్లోనూ, అడుగులోనూ మన సంస్కృతినాగరికత విశిష్టతా పరిమళాలు గుబాళిస్తుండేవి. మన కదలికలోనూ, మాటల్లోనూ సభ్యతాసంస్కారాలు వినయగౌరవభావాలు తొణికిసలాడుతుండేవి. వాటి స్థానంలో ఇప్పుడు డిస్కో, కేబరీ, క్లబ్ డ్యాన్సులు ప్రత్యక్షమవుతున్నాయి. ఇందులో మాదకద్రవ్యాలు చోటు చేసుకోవడంతో యువత బలైపోతున్నది. ఈ క్లబ్‌లను, పబ్‌లను పాలకులే పెంచిపోషిస్తున్నారని చెప్పొచ్చు. ఆదాయం పెరుగుతుండవచ్చునేమోకానీ జరుగుతున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. సమాజంపై విపరీత ధోరణులు చూపుతున్న ఈ విషసంస్కృతికి చరమగీతం పాడేందుకు రాజకీయాలకు అతీతంగా పాలకులే నడుం బిగించాలి. క్లబ్బుల్లో అంగాంగప్రదర్శనలు, ఈ మత్తు వినియోగం తదితర అనైతిక వ్యాపారాలపై ఉక్కుపాదం మోపాలి. మాదకద్రవ్యాల వ్యాపారంలో భాగస్వాములైన వారిలో పాత్రధారులనేకాకుండా వెనుక ఉన్న సూత్రధారులను కూడా బయటపెట్టాలి. ఎంతటి పెద్దవారు ఇందులో భాగస్వాములైనా తిరుగులేని సాక్ష్యాలతో కోర్టు ముందు నిలబెట్టి శిక్షలు వేయిస్తేనే ఈ విషసంస్కృతులకు కొంతమేరకైనా అడ్డుకట్టవేయగలుగుతాం.

ఎలా పొందాలో తెలుసుకుంటే అనంతమైన శక్తి మనిషి అందుబాటులో ఉంది.



ఆడమ్స్ బెక్

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులతో ప్రేమ జనించదు.



రహీమ్ ఖాన్

# ప్రజావాక్కు

## పెరుగుతున్న అసమానతలు

వరల్డ్ ఎకనామిక్ ఫోరం 2023లో విడుదల చేసిన సర్వైవల్ ఆఫ్ ఆది రిచెస్ట్ ది ఇండియా సప్లిమెంట్ అనబడే నివేదికలో మనదేశంలో నానాటికీ పెరుగుతున్న ఆర్థిక అసమానతలపై పలు ఆసక్తికర, ఆశ్చర్యకర విషయాలువెల్లడయ్యాయి. అత్యంత సంపన్నులు, కడుపేదలమధ్య పెరుగుతున్న అగాధాలతో ప్రపంచ జనాభాలో అధికశాతం ఆకలి చావుల అంచున నిలబడ్డారని తేల్చింది. 2021ఆర్థికసంవత్సరం అంతానికి భారతదేశంలోని ఒక శాతం సంపన్నుల వద్ద 40.5 శాతం సంపద మూలుగుతుండగా, 50 శాతం పేదల వద్ద మూడు శాతం సంపద మాత్రమే ఉందని తెలుస్తున్నది. దేశంలోని 10 శాతం అత్యధిక ధనవంతుల నుంచి జిఎస్టీ పన్ను కేవలం మూడు శాతం వసూలవుతుండగా, 50శాతం దిగువ వర్గాల బడుగుల నుంచి 64శాతం వసూలుఅవుతున్నట్లు సదరు నివేదిక వెల్లడించింది. దేశంలోఉన్న బిలియనీర్ల నుంచి 20 శాతం పన్నులు వసూలు చేయగలిగితే ఆ డబ్బుతో 50లక్షల పాఠశాల ఉపాధ్యాయులకు ఒక యేడాది వేతనాలు ఇవ్వవచ్చని అంచనా వేశారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## సమగ్ర భూసర్వే ఎప్పుడు?

హైదరాబాద్ సంస్థానంలో నిజాం కాలంలో జరిగిన భూ సర్వే 80 సంవత్సరాలు దాటినప్పటికీ ఇంతవరకు నవీకరణకు నోచుకోకపోవడంతో అనేక భూ సమస్యలు తలెత్తుతున్నాయి. భూమి రికార్డులకు, క్షేత్రస్థాయిలో ఉన్న భూ పరిస్థితికి తేడాలు ఉండడంతో పంచాయతీలు, అన్నదమ్ముల మధ్య, కుటుంబ సభ్యుల మధ్యవివాదాలు తలెత్తి మొత్తంగా సామాజిక అశాంతి ప్రబలుతుంది. పోలీసుస్టేషన్‌లు, కలెక్టర్ గ్రీవెన్స్‌కు వచ్చే ఎన్నో ఆర్జీలుభూమిసమస్యలకు సంబంధించినవేకావడం గమనార్హం. ఇదే అదనుగా అనేక రౌడి మూకలు సంఘ విద్రోహశక్తులు చట్టాన్ని తమచేతుల్లోకి తీసుకొని చట్టవ్యతిరేక సెటిల్‌మెంట్లకు, భూదందాలకు పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రి సమగ్ర సర్వే జరుపుతామని శాసనసభలో, బయటఎన్నోసార్లు ప్రకటించారు. కానీ ఇంతవరకు భూ సర్వే జరగనే లేదు.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగాం జిల్లా

## పశువులతో ప్రమాదం

కుక్కల దాడిలో పనిబాలుడు ప్రాణం కోల్పోవడంతో రాష్ట్ర హైకోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. అదే తరహాలో రాష్ట్రంలో పందులు గ్రామాలలో అపరిశుభ్రతను సృష్టిస్తున్నాయి. కోతులు కూడా రైతుల పంట పొలాలను నాశనం చేస్తున్నాయి. ఇలాంటి సమస్యలను స్థానికంగా అధికారులు వెంటనే పరిష్కరించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## ఎడతెగని యుద్ధానికి యేడాది పూర్తి

ఉక్రెయిన్‌పై రష్యా సైనికచర్యగా మొదలైన తగాదా పూర్తిస్థాయి యుద్ధంగా రూపు సంతరించుకొని నేటికి అంటే మార్చి 24కి యేడాది పూర్తి చేసుకుంది. కనుచూపు మేరలో ఆగే సూచనలు కాదు కదా తగ్గే సూచనలు కూడా లేవు. ప్రపంచ ఆర్థిక స్థితికి అపారనష్టం కొనసాగుతోంది. ఉక్రెయిన్‌వెనుక అమెరికా, నాటో దేశాలు బహిరంగంగానే నిలుచున్నాయి. ఉక్రెయిన్ యుద్ధభూమిలోకి సాక్షాత్తూ అమెరికా అధ్యక్షుడే ప్రత్యక్షమై రష్యాకు వ్యతిరేకంగా తన పూర్తి మద్దతు తెలియచేశాడు. రష్యా ఒంటరిగా కనబడుతున్నా దాని వెనుకచైనా, ఇరాన్, ఉత్తర కొరియా తాము న్నామంటూ స్పష్టంగానే తెలియచేస్తున్నాయి. అటుతిరిగీ, ఇటు తిరిగిదెబ్బ మాత్రంప్రపంచ దేశాలన్నింటికీ గట్టిగానేతగులుతోంది. ముఖ్యంగా ఆహార పదార్థాలు, ఇంధనం రూపంలో కొరత ననుభవిస్తున్నాయి. రష్యా చుట్టుపక్కలదేశాల్లో వ్యాపిస్తూ నాటో కూటమి ఆ దేశాన్ని అభద్రాభావంలోకి నెట్టింది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## బయో ఏషియా చక్కని వేదిక

ఫార్మా, లైఫ్‌సైన్స్ రంగాలలో భారత్ సాధిస్తున్న ప్రగతిని ప్రపంచదేశాలకు చాటేందుకు, ఔషధ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు బయో ఏషియా సదస్సు చక్కటి వేదిక కానుంది. హైదరాబాద్ వేదికగా మూడు రోజులపాటు సాగనున్న ఈ సదస్సులో 50దేశాలనుంచి మూడువేల మందికిపైగా ప్రతినిధులు పాల్గొననున్నారు. కరోనా తర్వాతప్రపంచ దేశాలన్నీ ఫార్మా లైఫ్ సైన్సెస్ రంగాల్లో భారత ప్రాముఖ్యతను గుర్తించాయి. ప్రపంచ టీకా రంగానికి హైదరాబాద్ ఉత్పత్తి కేంద్రంగా మారిపోయింది. ఇక్కడ పెట్టుబడులను పెట్టేందుకు ఔషధ సంస్థలు ఆసక్తి కనపరుస్తున్నాయి. ఈ సదస్సుతో ఔషధ రంగం కొత్త ఊపుతో మరింత బలోపేతం కానుంది. ఔషధ రంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉన్నందున ఎందరో విద్యార్థులు ఫార్మా విద్య అభ్యసించేందుకు ఆసక్తి కనపరుస్తున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## బోర్లకు మీటర్ల బిగింపు

ఇప్పటికే కేంద్రప్రభుత్వం పెట్టినషరతులతోరాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ బోర్లకుమీటర్లు బిగించే ప్రయత్నం పట్ల రైతుల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతున్నా ఈ ప్రక్రియలో ముందుకువెళ్తూనేఉంది. ఈప్రాజెక్టు విజయవంతం అయితే, వచ్చే రెండేళ్లలో రాష్ట్రమంతటా ఈ మీటర్ల బిగింపు ప్రక్రియ పూర్తవుతుందని, ఇంటి యజమానులకు చెప్పకుండా, వారి అనుమతి లేకుండా ఏకపక్షంగా నీటి మీటర్ల బిగింపు ప్రక్రియ పట్ల తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఎదురవుతుది.

-కె.నారాయణ, విజయవాడ

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అదుపు తప్పిన ర్యాగింగ్.. అడ్రసు లేని చట్టం

**తెలుగు రాష్ట్రాల్లో చట్టమైతే చేశారుకానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలుచేసే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లోపిస్తున్నది. సంఘటనలు వెలుగు చూస్తున్నప్పుడు వారం, పదిరోజుల పాటు హడావుడి చేయడం, హెచ్చరికలు చేయడం, ఆ తర్వాత మరిచిపోవడం పరిపాటిగా మారిపోయింది. అన్నింటికంటే ముఖ్యంగా ర్యాగింగ్ చేసేటప్పుడు సాధారణ ప్రత్యక్ష సాక్షులుఉండే అవకాశంలేదు. ఒకవేళ ఉన్నా వారు కోర్టుకు వచ్చి సాక్ష్యాలు చెప్పడానికి ఇష్టపడరు. అందుకే కోర్టులో రుజువుకాదనే ధైర్యంతో కొందరు ఇలా వ్యవహరిస్తున్నారు. నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలు తీసుకోగలిగితే ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలగలుగుతాం. ఆ రకమైన దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు, చర్చలు అన్ని నిష్ప్రయోజనమే. పాలకుల ఉదాసీనతకు, చేతకానితనానికి ఇలా అమాయక విద్యార్థులు బలైపోతూ ఉంటారు.**

దామెర్ల సాయిబాబ

ర్యాగింగ్‌ని నిరోధించడానికి చట్టాలు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని పాలక పెద్దలు చేస్తున్న ప్రకటనలు కాగితాలకే పరిమితమైపోతున్నాయి. ఈ విషసంస్కృతి విశ్వవిద్యాలయాలు, ప్రొఫెషనల్ కాలేజీలు దాటి ఇంటర్మీడియేట్ స్థాయిలోకి కూడా చేరుకుంటున్నది. కొత్తగా అడుగుపెట్టిన వారికి బెరకు, భయం, జంకు పోగొట్టేందుకు చేపట్టిన పరిచయవినోద కార్యక్రమం కేవలం కొందరి విద్యార్థుల కారణంగా ప్రాణాంతక వికృతకేళిగా మారిపోయింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్తును ఊహించుకుంటూ కాలేజీ అడుగుపెట్టే విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో ఎదురయ్యే అవమానాలు భరించలేక కొందరు తమలో తాము కుమిలిపోతుండగా, మరికొందరు అర్థాంతరంగా ప్రాణత్యాగాలు చేస్తున్నారు. అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మత్తుపదార్థాలు, ఇతర బలహీనతలు ఈసంస్కృతిని మరింత రెచ్చగొడుతున్నాయి. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా వీరు చేస్తున్న ర్యాగింగ్ అనండి, లేక వేధింపులు అనండి సున్నిత మనస్కులు తట్టుకోలేకపోతున్నారు. తాజాగా వరంగల్‌లో కాకతీయ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్, వేధింపులతో పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థి ప్రీతి ఆత్మహత్యకు ప్రయత్నించడం చర్చకు తెరలేపింది. తన సీనియర్ వేధింపులకు గురి చేస్తున్నాడని బుధవారం ఉదయం ఒక ఇంజెక్షన్ తీసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. సీనియర్ విద్యార్థి వేధింపులే కారణమని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనపై నలుగురు సభ్యులతో కమిటీని వేసినట్లు తెలంగాణ రాష్ట్ర వైద్యవిద్యా సంచాలకులు డాక్టర్ రమేష్‌రెడ్డి వెల్లడించారు. ఆ నివేదిక వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని, అయితే ర్యాగింగ్ జరగలేదని ఆయన అంటున్నారు. ఆరోపణలకు గురైన సీనియర్ విద్యార్థిని శుక్రవారం అరెస్టు చేసినట్లు వరంగల్ పోలీసు కమిషనర్ రంగనాథ్ చెప్పారు. అవమానకరంగా మాట్లాడడం కూడా ర్యాగింగ్ కిందకు వస్తుందని వాట్సాప్‌లో చాటింగ్‌లు అన్నీ చూసిన తర్వాత నిర్ధారణకు వచ్చామని సిపి వెల్లడించారు. ర్యాగింగా, వేధింపులా ఏదైనా అంత ఉన్నత విద్యను అభ్యసిస్తున్న యువతి ప్రాణాలు తీసుకునే స్థాయికి చేరిందంటే పరిస్థితులను అర్థం చేసుకోవాలి. సాధారణంగా పీజీ స్థాయిలో ర్యాగింగ్ చేసే సంప్రదాయం లేదనే వాదన వాస్తవమే కావచ్చు. పీజీలో ర్యాగింగ్ లేక పోయినా వేధింపులకు మాత్రం కొరత ఉండదు. గతంలో కూడా ప్రధానంగా వైద్యవిద్యలో ఉన్నత స్థాయిలో వేధింపుల విషయంలో ఎన్నోసార్లు ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుత సంఘటనలో బాధితురాలు తన సీనియర్ వేధిస్తున్నాడని తన తండ్రికి ఎప్పటికప్పుడు చెప్పుకొంటూనే ఉంది. ఒక దశలో తట్టుకోలేక ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసింది. ఇద్దరిని పిలిపించి కౌన్సిలింగ్ చేసి, వేరు వేరు చోట డ్యూటీ వేసి ప్రిన్సిపాల్ పంపారట. ఆమెకు టెన్షన్ మరింతగా పెరిగిపోయిందని సమాచారం. ఆమె భవిష్యత్తుపై భయాందోళనకు గురైనట్టు చెప్తున్నారు. ప్రస్తుతం ఆమె నిమ్స్ ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్నది. గతంలో వరంగల్‌లో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు ర్యాగింగ్‌కు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నారు. హైదరాబాద్ గాంధీ వైద్యశాలలో మరొక విద్యార్థి ఆత్మహత్య కూడా ఈ కోవకు చెందిందే. ర్యాగింగ్‌కు, వేధింపులకు వెరసికొందరు ఏకంగా విద్యాభ్యాసానికే స్వస్తి చెబుతున్నారు. అప్పట్లోనే దేశవ్యాప్తంగా ఈ ర్యాగింగ్ శృతిమించడంతో ఉన్నతస్థాయిలో చర్చలు జరిగాయి. దీనిని ఆపకపోతే ఉజ్వలభవిష్యత్ ఉన్న మరిన్ని ప్రాణాలుబలయ్యే ప్రమాదం ఉందని సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఈ దశలో కేంద్రం మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ కల్పించుకొని ర్యాగింగ్ నిరోధానికి చర్యలు చేపట్టాల్సిందిగా వివిధ రాష్ట్రప్రభుత్వాలను, దేశంలోని విశ్వవిద్యాలయాలకు, ప్రొఫెషనల్ విద్యా సంస్థలకు లేఖలురాసింది. అప్పట్లోనే ఆరురాష్ట్రాలు ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట వేసేందుకుచట్టాన్ని తీసుకువచ్చాయి. 1997 లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకువచ్చింది. శిక్షలు కూడా కఠినంగానే ఉన్నాయి. అయినా ఇది ఆగడంలేదు. ర్యాగింగ్ పేరుతో రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో తమతోటి విద్యార్థినిపై తొమ్మిది మంది సీనియర్లు పైశాచికంగా ప్రవర్తించిన తీరు ఇప్పటికీ విద్యార్థిలోకం మరిచి

**ఒక్క మాట**

పోలేకపోతున్నది. ఉత్తర భారతదేశంలో కూడా ఈ రాక్షసక్రీడ అనేక ప్రొఫెషనల్ కాలేజీల్లో కొనసాగుతూనే ఉంది. ఇప్పుడు కళాశాలల ఆవరణలుదాటి బస్సుల్లో, రైళ్లల్లో, హోటళ్లలో తదితర పబ్లిక్ ప్రదేశాల్లో కూడా ప్రవేశిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. ఈ వికృత చేష్టల పట్ల ప్రజల్లో అసహ్యం ఏర్పడుతున్నా అవేమీ పట్టించుకోవడం లేదు. ఇది ఎంతవరకు వెళ్లిందంటే తమ కాలేజీకి చెందిన జూనియర్ కాకపోయినా, ఏ కాలేజీలో చదువుతున్నా తమకు ర్యాగింగ్ చేసే హక్కు ఉన్నట్లుగా కొందరు యువకులు వ్యవహరిస్తున్నారు. గతంలో ఇంజినీరింగ్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి కాలేజీకి వెళ్లివస్తుండగా ఇబ్రహీం బాగ్ వద్ద మరొక కాలే జీకి చెందిన విద్యార్థులు ఆపి ర్యాగింగ్ చేయడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితుల్లో నలుగురిని పోలీసులు అరెస్టు చేసికేసులు పెట్టారు. ర్యాగింగ్ రోడ్ల మీదకు వచ్చిందన దానికి ఇదొక ఉదాహరణ మాత్రమే. ఇక ఈ జాడ్యం కొన్ని ప్రాం తాల్లో ఇంటర్మీడియేట్ విద్యార్థుల్లో కూడా ప్రవేశించింది. తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురంలో ఇంటర్మీడియేట్ విద్యార్థిని ఈ ర్యాగింగ్ వేధింపులను భరించలేక, బయటకు చెప్పుకోలేక పురుగు మందులు తాగి ఆత్మహత్యాయత్నం చేస్తే ఆగమేఘాలపై ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. ఇలా ఎన్ని ఆదేశాలు ఇచ్చినా, ఎంతటి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్తున్నా ఇది ఆగడం లేదు. ప్రాణసమానంగా పెంచుకున్న తమ బిడ్డలు తమ కళ్లముందే చదువు, సంస్కారం ఉందనుకున్న కొందరి వింతపశువుల వికృత చేష్టలకు బలైపోతే ఆ గర్భశోకం వర్ణనాతీతం. రకరకాల మనస్తత్వంగల మనుషులుంటారు. కొందరు ఒంటరిగా ఉండడా నికి ఇష్టపడతారు. మరికొందరు నలుగురితో కలివిడిగా పోవాలను కుంటారు. అంతేకాదు ఎలాంటి అవమాన పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొంటారు. కానీ సున్నిత హృదయులు ఏ చిన్న అవమా నాన్ని తట్టుకోలేరు. తల్లడిల్లిపోతారు. ఇవన్నీ ఆయా మనస్తత్వాల తోపాటు పెరిగిన వాతావరణాన్ని బట్టి కూడా ఉంటుంది. కొందరు సీనియర్ల వికృత చేష్టలకు విభిన్న రకాల్లో స్పందన ఉంటుంది. అందుకే ఒకరిని ర్యాగింగ్ చేశాం కదా అని అదేపద్ధతిలో మరొ కరిపై కూడా ర్యాగింగ్ ప్రయోగం చేయడంతో స్వాభిమానంతో ఆత్మహత్యలులాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఈ విషయం సీనియర్లు గ్రహించలేకపోతున్నారు. ఏదిఏమైనా యుక్తవయసులో ఉన్నసున్నిత మనస్తత్వంగల కొందరు యువతీ యువకులు ఈ రాక్షసక్రీడను భరించలేకపోతున్నారనేది వాస్తవం. గతంలో తమిళ నాడులోని రాజముత్తయ్య మెడికల్ కాలేజీలో జరిగిన సంఘట నపై ఆ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు కొంత ఫలితాలను ఇచ్చాయనే చెప్పొచ్చు. మద్రాస్ యూనివర్సిటీ మాజీ వైస్‌ఛాన్స లర్ కుమారుడినే ర్యాగింగ్ చేస్తూ సీనియర్ విద్యార్థి ఏకంగా హత్యచేశాడు. ఈ కేసు పరిశీలిస్తే చిన్నవిషయమైనా పట్టుదలకు పోతే ఎలాంటి విపత్కర పరిణామాలకు దారి తీస్తుందో అవగత మవుతుంది. 1996 నవంబరు ఆరో తేదీన జాన్ డేవిడ్ అనే విద్యార్థి తన జూనియర్ అయిన వైస్‌ఛాన్సలర్ కుమారుడిని తన రూమ్‌కు తీసుకువెళ్లి ర్యాగింగ్‌లో భాగంగా తన రికార్డుబుక్ రాయమని ఆదేశించాడు. తాను వైస్‌ఛాన్సలర్ కుమారుడిని అయినందున తనను ఏమీచేయలేడనే ధైర్యంతో రికార్డు బుక్ రాసేందుకు నిరాకరించాడు. దీంతో తానుసీనియర్‌గా చెప్తున్నా ఆదేశాలను పాటించలేదనే పట్టుదల, అహం డేవిడ్‌లోపెరిగిఆగ్రహం అవధులు దాటి హత్యకు దారితీసింది. తిరుగులేని సాక్ష్యాలతో అక్కడిపోలీసు యంత్రాగం నిందితుడిని న్యాయస్థానం ముందు నిలబెట్టింది. గొప్ప వైద్యుడై పేరుప్రతిష్టలు సంపాదించి పెడతాడని ఆశలుపెంచుకున్న తల్లిదండ్రులను దృష్టిలోఉంచుకొని మరణశిక్షను వేయడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానిస్తూ 28 సంవత్సరాల కఠిన కారాగారశిక్ష విధించారు. ఇది ఆనాడు తమిళనాడులో సంచలనం కలిగించడంతోపాటు విద్యార్థిలోకంలో భయాన్ని సృష్టించింది. ర్యాగింగులు తగ్గుముఖం పట్టాయి. తెలుగు రాష్ట్రాల్లో చట్టమైతే చేశారుకానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలుచేసే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లోపిస్తున్నది. సంఘటనలు వెలుగు చూస్తున్నప్పుడు వారం, పదిరోజుల పాటు హడావుడి చేయడం, హెచ్చరికలు చేయడం, ఆ తర్వాత మరిచిపోవడం పరిపాటిగా మారిపోయింది. అన్నింటికంటే ముఖ్యంగా ర్యాగింగ్ చేసేటప్పుడు సాధారణప్రత్యక్ష సాక్షులుండే అవకాశం లేదు. ఒకవేళ ఉన్నా వారు కోర్టుకు వచ్చి సాక్ష్యాలు చెప్పడానికి ఇష్టపడరు. అందుకే కోర్టులో రుజువు కాదనే ధైర్యంతో కొందరు ఇలా వ్యవహరిస్తున్నారు. నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలు తీసుకో గలిగితే ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలగలుగుతాం. ఆ రకమైన దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు, చర్చలు అన్ని నిష్ప్రయోజనమే. పాలకుల ఉదాసీనతకు, చేతకానితనానికి ఇలా అమాయక విద్యార్థులు బలైపోతూ ఉంటారు. ●

# పోలీసు, ఉద్యోగ వ్యవస్థలు మారితేనే అసలైన ప్రజాస్వామ్యం

తిరుమలశెట్టి సాంబశివరావు

మనకు స్వాతంత్ర్యం లభించి 75 సంవత్సరాలు గడిచినా ప్రజాస్వామ్యంలో అవసరమైన స్వతంత్ర భావాలు మన సమాజంలో ఇంకా ఏర్పడలేదు. ప్రజలేమో నాయకుడు తమ వాడైతే ఎన్ని తప్పుడు పనులు చేసినా గుడ్డిగా సమర్థించడం, ప్రజలు పూర్తి మెజార్టీ ఇచ్చారు గనుక ఏ పని చేయడానికి అయినా లైసెన్స్ ఇచ్చినట్లు అధికార పక్షం విర్రవీగటం, అధికారులేమో పాలక పార్టీకి వత్తాసు పలకడం, వారికి తెలియని సమాచారం కూడా అందించడం ఎక్కువైంది. ముఖ్యంగా సమాజంలో శాంతిభద్రతలు కాపాడవలసిన పోలీసుశాఖ నిర్వీర్యమైపోతుంది. తాజాగా గన్నవరంలో పోలీసులపై విధ్వంసకారుల దాడి. పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎకసెక్కాలు ఆడిందన్న సామెతలా అక్కడ పోలీసులే నేరస్తులను బతిమాలటం, వారి చేతిలో రాళ్లదెబ్బలు తినే దుస్థితి ఎందుకు వచ్చింది? గన్నవరంలో ఆ రోజు ఉదయం నుండే పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్న స్థితిలో టిడిపి ఆఫీసుపై దాడి సమాచారంతో, తగిన సిబ్బందితో వెళ్లి విధ్వంసాలు, దాడికి పాల్పడుతున్నవారు ఏ పార్టీ అయినా టియర్‌గ్యాస్, లాఠీచార్జి వంటి కఠిన చర్యలు తీసుకొని వుంటే ఇలా బరితెగించే సాహసం చేయరు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే నేరస్తులని ఫ్రెండ్స్‌లా బుజ్జగించడం కాదు, బాధితులకి, నిర్దోషులకి ఫ్రెండ్స్‌గా నిలవడం. వీడియో సాక్షిగా కనిపిస్తున్నా దోషులను అరెస్ట్ చేయకుండా బాధితులపైనే కేసులు పెట్టడం మరో జోకు. అత్తమీద కోపం దుత్తమీద చూపినట్లు పైవారి ఒత్తిడితో ప్రతిపక్ష నేతలు, అమాయకుల మీద



లాఠీలు ఝుళిపించడం కాదు. అసలు నేరస్తులపై చూపాలి. ఐఎఎస్, ఐపిఎస్ వంటి ఉన్నత విద్యలతో ప్రజలకి మార్గదర్శకంగా ఉండవలసిన వారు కులపిచ్చితోనో, ప్రమోషన్లకోసమో, మరో కారణంతోనో పదవిపోతే ఎందుకూ చెల్లని, ఏ అర్హతలేని పాలక పెద్దల అక్రమ చర్యలని సమర్థిస్తున్నందువల్లే. సైనికుల వలె, పోలీసులూ నిత్యం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నా ప్రజల్లో తగిన గుర్తింపు లేదు. ఈ రాజకీయ నేతల వైభోగం ఐదు సంవత్సరాలే. అక్రమాలకి పాల్పడే వారి జాతకాలు ప్రభుత్వ యంత్రాంగం చేతిలోనే ఉంటాయి. పైగా పాలక పెద్దలు ఏదైనా అక్రమ చర్యలకు పాల్పడితే కట్టడి చేయడానికి న్యాయస్థానాలు ఉన్నాయి. మహా అయితే బదలీ చేస్తారు. పాముకి పాలు పోసినట్లు, రౌడీలు, నేరస్తులకు ఇలా ఊతమిస్తే భస్మాసుర హస్తంలా భవిష్యత్తులో సమాజానికి, వారికి వారి కుటుంబాల భద్రతకూ ముప్పేనని గ్రహించాలి. కనుక ఉద్యోగ సంఘాలు జీతభత్యాలే గాక, ఇటువంటి సమస్యలపై చర్చించుకొని ప్రభుత్వ పెద్దల అక్రమాలకు తమ పరిధిలో తోడ్పడకుంటే చాలు. అమెరికా, బ్రిటన్, యూరప్ వంటి ప్రజాస్వామ్య దేశాల్లో ప్రభుత్వ యంత్రాంగం స్వతంత్రంగా, ఎంతో బాధ్యతగా చట్టప్రకారం నడుచుకుంటుంది. అమెరికా అధ్యక్షుడికి ప్రపంచ పోలీసు అని పిలిచేటంత సర్వాధికారాలున్నాయి. అటువంటి అధ్యక్షుని కూతురికి కూడా ఒకసారి రోడ్డు రూల్స్ పాటించ లేదని పోలీసులు జరిమానా విధించారట. అక్కడచట్టం ముందు అందరూ సమానమే. (రూల్ ఈజ్ ఫర్ ఆల్. ఇక్కడేమో రూల్స్ ఆర్ ఫర్ ఫూల్స్ అంటారు) కనుక ఇకనైనా ఉద్యోగ, పోలీసు వ్యవస్థలు చట్టప్రకారంగా, సక్రమంగా వ్యవహరిస్తేనే మనది నిజమైన ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతుంది. ●

# చిన్నారుల బతుకులు కుక్కలు చింపిన విస్తరేనా?



పూసాల సత్యనారాయణ

ఇందు గలడు అందు లేదని సందేహం వలదు ఎందెందు వెతికినా అందందే గలడు' సుమీ' జర భద్రం బిడ్డో! అన్న చందంగా ఉంది భాగ్యనగరంలో రోడ్లపై విచ్చలవిడిగా విహరించే వీధి కుక్కలు మూకుమ్మడిగా విజృంభించి చిన్నారులపై పడి విచక్షణారహితంగా పిక్కలు తీస్తుంటే వారు చేసే ఆర్తనాదాలు అరణ్యరోదనలే అయ్యాయి. హృదయ విదారక దృశ్యాలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడం అందరికీ ఆందోళన కలిగించింది. విశాఖ పట్నంలో ఒకఇంటి ముందు ఉన్న ఒకటిన్నర సంవత్సరం శిశువును వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి ముఖం నుండి కాలి గోటి వరకు దాదాపు రెండు వందల యాభై గాట్లతో బీభత్సం సృష్టించాయి. శరీరాన్ని ముక్కలు ముక్కలుగా కొరడంతో చిన్నారి పొట్ట నుంచి పేగులు కూడా బయట పడ్డాయి. ఇలా పసి ప్రాణాలను బలి తీసుకుంటున్న వీధి కుక్కల నివారణ చర్యలు తీసుకున్న దాఖలాలు ఉంటే ఒట్టు. రెండు తెలుగు రాష్ట్రాల్లో విషాదకరమైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఎవరు ఏమిచ్చినా ఓదార్పు మాటలు చెప్పినా ప్రాణాలు తిరిగి రావు కదా! తల్లిదండ్రుల గర్భశోకాన్ని కూడా తీర్చలేవు. వైద్యశాఖ గణాంకాల ప్రకారం రాష్ట్రంలో గత యేడాది జనవరి నుండి నవంబరు వరకు 1,68,367 మంది కుక్కకాటుకు గురయ్యారని తెలుస్తుంది. కేవలం హైదరాబాద్ నగరంలో 6.5 లక్షల కుక్కలు ఉన్నాయి. అవి రోజుకు సుమారు 400 మందిని కాటు వేస్తున్నాట్లు తెలుస్తుంది. అలాంటి బాధితులు యాంటీ రేబిస్ సూదిమందు కోసం వస్తున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో గమనించాలి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపిఎం) గణాంకాల ద్వారా తెలుస్తుంది. మొత్తం మీద అత్యధిక కుక్కకాటు కేసులు హైదరాబాద్‌లోనే 17,361 నమోదు కాగా, వాటిలో పెంపుడు కుక్కల కాటు కారణంగా 29 శాతం మంది గాయపడుతున్నారు. ఇంతలా జరుగుతుంటే మునిసిపాలిటీ సంబంధిత సిబ్బంది, అధికారులు తమాషా చూస్తున్నారా? గ్రామ పంచాయతీ పరిధిలో కుక్కల నుండి రక్షణ కల్పించిన చర్యలు మచ్చుకైనా కానరావు. 71 శాతం మంది వీధికుక్కల కాటుతో బాధపడుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఎందుకు ఉంటున్నారు? పరిపాలన యంత్రాంగం అవినీతి మత్తులో తేలి



యాడుతూ ఉందా! ఎందుకు చలనం లేదు? పై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎక్కడా? ఎంకి పెళ్లి సుబ్బిచావు కొచ్చినట్లు కుక్కలను పట్టుకున్నవాళ్లు జంతుప్రియులు ఇచ్చిన డబ్బులకు ఆశపడి పక్కగల్లీలో ఒదిలిపెడుతున్నట్లు వార్తలు మార్మోగుతున్నాయి. ఇది సిబ్బంది చేసేనిర్వాకం. జంతువులను ప్రేమించే వారు తోటి మానవుడు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకుంటే మానవత్వం పరిమళించదా! అదే ప్రేమ అనాథలపై చూపితే మానవీయ విలువలు చిగురులు తొడుగునా! నడిరోడ్డుపై మనుష లను వెంటాడి నరుకుతుంటే రక్తం వరదలై పారుతుంటే రక్షించే బదులు వీడియో తీస్తారా! ఇది మనుషులు చేసే పనేనా! ఇంకెప్పుడు మారేది మనిషి? వీధి కుక్కల సంఖ్య గణనీయంగా తగ్గిస్తే భారీ ఎత్తున మందులు సమకూర్చే అవసరం ఏముంది? కుక్క కాటుతో వచ్చే రేబిస్ వ్యాధితో సంభవిస్తున్న మరణాలు అధికశాతంగా భారత దేశంలోనే ఉన్నాయని పాలకులకు తెలియదా! ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎన్నోసార్లు హెచ్చరించినప్పటికీ వ్యాధి నిరోధక టీకాలను అందుబాటులోకి తెచ్చారా? అదీ లేదు. తెలంగాణలోనే 25 లక్షల వరకు వీధి కుక్కలు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే ఐదు లక్షల 75వేల వరకు ఉన్నట్లు మున్సిపల్ అధికారులు చెప్పడమే సరిపోయింది. వీటిని నియంత్రించేందుకు స్టెరిలైజేషన్ కార్యక్రమం చేస్తున్నట్లు రికార్డులు చెప్తున్నా అదివాస్తవానికి ఎంతోదూరం. కుక్కల పునరుత్పత్తి ప్రక్రియకు కళ్లెం వేయడానికి స్టెరిలైజేషన్ కార్యక్రమానికి ఈ ఐదేళ్లలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టినప్పటికినీ బూడిదలో పోసిన పన్నీరే ఎందుకు అయింది! మందుల కొనుగోలులో అవినీతి చోటు చేసుకొని బాధితులకు అందుబాటులోకి రావడం లేదు. ప్రసార మాధ్యమాలలో కుక్కల బెడద సంచలనం సృష్టించినప్పుడు మాత్రమే అధికారులు హడావుడి హంగామా చేస్తారు. ఆ తర్వాత ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంటుంది. ఇదీ మన సర్కారీ తీరు. మున్సిపాలిటీలు పంచాయతీలు త్రికరణశుద్ధిగా పనిచేస్తే వీధి కుక్కల బెడద ఉండేనా! అవినీతి, లంచగొండితనం, స్వార్థం, దురాశ ప్రభుత్వ ఉద్యోగులలో కరడుగట్టి ఉన్నది అది సోషల్ మీడియా ద్వారా ప్రజలందరూ వీక్షించుతూనే ఉన్నారు. అంకితభావం నిజాయితీ పాలకుల మాటల్లో తప్ప ప్రభుత్వ చేతల్లో మాత్రం అగుపడదు. ఎన్ని చట్టాలు ఉన్నా అమలు చేయకుంటే అన్నీ సున్నా. ఒక దిక్కు ప్రభుత్వసంక్షేమ పథకాలు పత్తాలేకుండాపోతుంటే సందట్లో సడేమియాలా ఈవీధి కుక్కల బౌభౌలు ఒకటి. మనుషుల పుట్టుక కన్న మా సంఖ్యనే ఎక్కువని రోడ్లపై సైనికుల్లా పరేడ్ చేస్తూ రుజువు చేస్తున్నాయి. కరోనాను తరిమి కొట్టిన ప్రభుత్వం కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించలేదా? పాలకులు ఈ సమస్యపై దృష్టి పెట్టి ఛాలెంజ్‌గా తీసుకొని కుక్కలు చేసే ఆగడాల నుండి ప్రజలకు రక్షణ కల్పిస్తారని ఆశిద్దాం. ●

## ఇక లాంచానమే కుడుపూడి అనుచరుల హర్షాతిరేకాలు



**అమలాపురం, పిబ్రవరి24,ప్రభాతవార్త** : స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కుడుపూడి సూర్య నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ నెల 27న అధికారికంగా ప్రకటించ నున్నారు. సూర్య నారాయణకు పోటీగా ముగ్గురు నామినేషన్ లు దాఖాలు చేసారు.కుడుపూడి నామినేషన్ లో అన్నీ సక్రమంగా వున్నట్లుగా ఎన్నికల పరిశీలకులు తెలిపారు. అలాగే మిగిలిన వారి నామినేషన్ పత్రాలు సక్రమంగా లేకపోవడంతో అవి తిరస్కరించబడ్డాయి. దీంతో కుడుపూడి ఎన్నిక ఇక లాంచనమే.ఎంఎల్సీ గా కుడుపూడి ఎన్నిక ను అదికారికంగా ప్రకటించాల్సి వుంది.కాగా ఎంఎల్సీ గా ఏకగ్రీవ మైందన్న విషయం తెలియడంతో కుడుపూడి అనుచరులు అమలాపురం లో హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానిక హైస్కూలు సెంటర్ లో కుడుపూడి కి పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.సంసాని బులినాని, మట్టపర్తి నాగేంద్ర,కుడుపూడి బాబు, కుడుపూడి త్రినాథ్, శోభన్ బాబు,పెచ్చెట్టి వెంకటేశ్వరరావు,కరుణాకర్, సంసాని శ్రీనివాస అనిల్ ,కుడుపూడి శ్రీనివాస్ తదితరులు ఇందులో పాల్గొన్నారు.




తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త


## ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు

# సామాజిక న్యాయం



**అనపర్తి ఫిబ్రవరి 24 ప్రభాత్ వార్త** : దేశంలోనే ఎక్కడా లేని విధంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలకు పరిపాలనలో భాగస్వామ్యం చేస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతకు కృషి చేస్తున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని అనపర్తి నియోజకవర్గ శాసన సభ్యులు డా" సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. అనపర్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శాసన సభ్యులు మాట్లాడుతూ ఇటీవలే ఎంపిక చేసిన శాసనమండలి అభ్యర్థుల విషయంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సంబంధించి కల్పిస్తున్న ప్రాధాన్యత ఆయా వర్గాల అభివృద్ధి పట్ల శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ఉన్న చిత్తశుద్ధిని, దూరదృష్టిని తెలియచేస్తోందనీ అన్నారు.శాసనమండలి అనే కాదు స్దానికసంస్థలు, నామినేటెడ్ పదవులు, పార్టీ పదవులనే కాదు రాజ్యసభ, మంత్రిమండలి వరకు అన్నింటా బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలే అందులోను మహిళా ప్రాధాన్యత అయన పరిపాలనా దక్షత కు నిదర్శనం

⏭ తరువాయి 6లో..

# శాపగ్రస్త 'కడియం'






ట్రాఫిక్ వలయం లో కడియం

- పేరు గొప్ప..ఊరు దిబ్బ
- ప్రజా ప్రతినిధుల సమన్వయ లోపం
- అంతంత మాత్రపు ఆదాయం
- అంతేలేని ఆక్రమణలు
- ప్రధాన సమస్యగా ట్రాఫిక్




ప్రయాకులు రాక ఖాళీగా ఉన్న బస్ స్టాండ్



నడిరోడ్డుపై బస్ కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

కడియం,పిబ్రవరి24( ప్రభాతవార్త) : దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగొంచిన పూల "కడియం" అభివృద్ధిలో మాత్రం అట్టడుగు భాగాన ఉంది. ప్రజా ప్రతినిధుల మధ్య సమన్వయ లోపం, అంతంతమాత్రపు ఆదాయంతో పారిశుద్ధ నిర్వహణే బహు కష్టంగా ఉన్న కడియం గ్రామంలో అంతే లేని ఆక్రమణలు, రోడ్డు పైన వ్యాపారాలతో గ్రామ వాసులకు చికాకు కలిగిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా.... గత మూడున్నర దశాబ్దాలుగా పాలకుల ఆదిపత్యపు పోరులో గ్రామం అన్నింటా వెనుకబడింది. పిఠాపురం మహారాజా వారి సంస్థానంగా, తిరుపతి వెంకట కవుల లో ఒకరుగా పేరుగాంచిన చళ్ళపల్లి వెంకట శాస్త్రి నడియాడిన నేలగా, ప్రముఖ స్వాతంత్ర సమరయోధురాలు దువ్వూరి సుబ్బమ్మకు ఉద్యమస్ఫూర్తి కలిగించిన ఊరుగానే కాదు... నేడు నర్సరీలకు అంతర్జాతీయంగా పేరు ప్రత్యాతులుగాంచిన కడియం...

- తరువాయి 6లో..

## ప్రచార సారధిగా బాధ్యతలను సక్రమంగా

# నిర్వర్తించాలి

### వైసిపి జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్

**అంబాజీపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త** : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్, పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబులు సూచించారు. జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులుగా నియమితులైన అంబాజీపేటకు చెందిన దొమ్మేటి సత్యమోహన్ రావు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేలు సతీష్ కుమార్, చిట్టిబాబులను వారి వారి స్వగృహాల వద్ద శుక్రవారం కలుసుకున్నారు.

⏭ తరువాయి 6లో..





## విలేజ్ క్లినిక్ ఉద్యోగిని పై దాడి

### బాధితురాలు యమునకు తీవ్ర గాయాలు

**రాజమహేంద్రవరం ఫిబ్రవరి 24, ప్రభాత వార్త బ్యూరో** : మండలంలోని జొన్నాడ గ్రామ సచివాలయం-2 లోనున్న విలేజ్ క్లినిక్ సీహెచ్ఓగా పని చేస్తున్న జి.యమనపై దాడి జరిగింది. స్థానిక పోలీసుల కథనం ప్రకారం నేను నిన్ను ప్రేమిస్తున్నాను పెళ్లి చేసుకో అంటూ ఆలమూరు గ్రామానికి చెందిన తాళ్ళ గోయల్ సుఖీరాజులు గత కొన్ని రోజుల నుంచి వెంట పడి లైంగికంగా వేధిస్తున్నాడు. ఈ వేధింపులపై ఆందోళన చెందిన ఆమె నా జోలికి

⏭ తరువాయి 6లో..

# ఆక్రమణ పర్వం ఆగేలా లేదు

- అర్అండ్బి అధికారుల పాత్ర వల్లే ఆక్రమణలు
- చోద్యం చూస్తున్న ఇరిగేషన్ అధికారులు
- రెవిన్యూ వారిదే బాధ్యత అని తప్పించుకొంటున్న అధికారులు
- ఏ నిబంధనల మేరకు విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారు



బిక్కవోలు ప్రభాత వార్త పిబ్రవరి 24 : బిక్కవోలు మండలం బలభద్రపురంలో ఆక్రమణ పర్వం కొనసాగుతూనే వుంది.బలభద్రపురం వంతెన వద్ద అటు ఇటు ఆక్రమించుకొని షెడ్డులు నిర్మించుకొని అద్దె కు ఇచ్చి సొమ్ములు చేసుకోవడం జరుగుతుంది అని పత్రికలలో రావడం, దానికి అధికారులు మిన్న కుండడం వల్ల మిగిలిన ఖాళీలు కూడా ఆక్రమించుకొని షాప్ లు నిర్మిస్తున్నారు దీనివల్ల వంతెన పై నుండి వచ్చే వాహనాలు కనిపించక వాహన

⏭ తరువాయి 6లో..

## నిబంధనలకు నీళ్లొదులుతున్న

# ఇటుక బట్టీలు



**అయినవిల్లి, ఫిబ్రవరి 24 ( ప్రభాత వార్త ) :** ఇంటి నిర్మాణానికి ప్రధానంగా ఉపయోగించేవి ఇటుకలు. వీటిని కొందరు అక్రమ వ్యాపారంగా మలుచుకొని దందా నిర్వహిస్తున్నారు. ఎటువంటి అనుమతుల లేకుండా ఇష్టానుసారంగా ఏర్పాటు చేస్తూ నిబంధనలకు నీళ్లొదులుతున్నారు. వ్యవసాయానికి ఇచ్చే ఉచిత విద్యుత్తును తమ వ్యాపారానికి అనుగునంగా వాడుకుంటున్నారు. మట్టి కోసం పంట చేలలో తవ్వకాలు చేపడుతున్నారు. జిల్లాలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుకబట్టీలపై 'ప్రభాత వార్త' కథనం.

- మిగతా 6 లో..

## శ్రీ ధనమ్మ అమ్మవారి నూతన ఆలయ శంకుస్థాపన

మామిడికుదురు.ఫిబ్రవరి24 ప్రభాతవార్త : మామిడికుదురు మండలం లోని లూటుకుర్రు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ధనమ్మ అమ్మవారి నూతన ఆలయ శంకుస్థాపన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గాడి సత్తిబాబు, సరోజిని దంపతులు ఈ



శంకుస్థాపన పూజా కార్యక్రమంలో కర్తలుగా పాల్గొన్నారు. స్థానిక అగ్నికుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజల అనంతరం అన్నసమారాధన జరిగింది.పెదపట్నంలంక లో శ్రీ వీరభద్రస్వామి వారి ఆలయ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన జరిగింది.శిరిగినీడి గోపినాద్, హేమజ్యోతి దంపతులు పూజా కార్యక్రమాల్లో కర్తలుగా పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు సామాజిక న్యాయం

అని అన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మొత్తం 36 ఎమ్మెల్సీ స్థానాలు వైయస్సార్ సిపి గెలుచుకోగలిగితే వాటిలో 25 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలేనని ప్రతి కార్యకర్త గర్వంగా చెప్పుకునేవిధంగా ఆ వర్గాలకు ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి స్థానం కల్పించారని అన్నారు. తాజాగా 18 స్థానాలలో శాసనమండలి అభ్యర్థులను ప్రకటిస్తే అందులో పదకొండు మంది బీసీలు, ఇద్దరు ఎస్సీలు, ఒకరు ఎస్టీ అంటే 14 స్థానాలు బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు ఇచ్చారని అన్నారు. బీసీ అంటే బ్యాక్ వార్డ్ కాదు బ్యాక్ బోన్ అని తాను నిత్యం చెప్పే నినాదాన్ని నిజం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సి చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, ఏ.ఎం.సి వైస్ చైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు, అనపర్తి టౌన్ అధ్యక్షులు రంగంపేట మండలం ఇంచార్జ్ నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణ రెడ్డి, జెడ్.పి కో ఆప్షన్ సభ్యులు లంక చంద్రన్న, పొలమూరు ఉపసర్పంచ్ సత్తి సూరారెడ్డి, బిక్కవోలు మండలం కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి), రొంగల అప్పాజీ, రంగంపేట మండలం జడ్పిటిసి పేపకాయల రాంబాబు, రిమ్మలపూడి వెంకటేశ్వరరావు చేనేత విభాగం కార్యదర్శి అడబాల వెంకటేశ్వరరావు, వైయస్సార్సిపి కార్యదర్శి సభ్యులు కొల్లాటి ఇస్రాయెల్, పెదపూడి మండలం పేపకాయల వెంకటరమణ, కేతా శ్రీనివాస్, మండల కన్వీనర్ నల్ల శ్రీనివాసరావు, గుబ్బల లాజర్ బాబు, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విలేజ్ క్లినిక్ ఉద్యోగిని పై దాడి

రావద్దు అంటూ వేడుకుంది. ప్రాధేయ పడింది. తన ప్రేమను నిరాకరించిందని అని కక్ష పెంచుకున్న సుఖిరాజులు ఈనెల 19వ తేదీ రాత్రి అలమూరులోని బాధితురాలు యమున ఇంటి పరిసరాలకు వచ్చి తీవ్రంగా కొట్టి దారుణంగా గాయ పర్చాడు. ప్రస్తుతం నిందితుడు ఆత్రేయపురం మండలంలోని వాడపల్లి గ్రామ సచివాలయంలో వెటర్నరీ అసిస్టెంట్ గా పని చేస్తున్నాడు. దీంతో బాధితురాలు యమున ఫిర్యాదు మేరకు పలు సెక్షన్లు క్రింద అలమూరు పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలు యమునకు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. కొత్తపేట ఆరీఓ ఎ.ఎం.ముక్కంటి, ఐసీడీఎస్ పీడీ జి. సత్య వేణి, సిడీపీఓ అధికారి గజలక్ష్మి, సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.శివ ప్రసాద్ తదితరులు బాధితురాలు నివాసానికి వచ్చి ప్రాథమిక విచారణ జరిపారు. ఘటనకు కారకుడైన సుఖిరాజులు కోసం స్థానిక పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఎస్ఐ శివ ప్రసాద్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రచార సారధిగా బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలి..

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను,అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్ కుమార్, కొండేటి చిట్టిబాబు లు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలను పూలమాలతో సత్కరించారు. ప్రతిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సత్యమోహన్ ను ఇరువురు ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు సత్కరించి అభినందనలు తెలిపారు. తనకు పదవి వచ్చినందుకు సహకరించిన ఎమ్మెల్యేలు సతీష్ కుమార్, చిట్టిబాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి బూడిద వరలక్ష్మి, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్యాబత్తుల ప్రశాంత్,అంబాజీపేట వైసిపి మండలం శాఖ అధ్యక్ష, కార్యదర్శులు వాసంశెట్టి చినబాబు, నాగవరపు నాగరాజు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పేరి శ్రీనివాస్, సుదాబత్తుల రాము, కుసుమ శ్రీనివాస్, మట్టపర్తి బాలాజీ, ఉండుర్తి నాగబాబు, మట్టా వెంకటేశ్వరరావు, కుడిపూడి సతీష్ , బొర్రా రమేష్, పితాని రమణ, పితాని శెట్టి తదితరులు సత్యమోహన్ వెంట ఉన్నారు.

## ఆక్రమణ పర్వం ఆగేలా లేదు

దారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ స్థలం ఆక్రమించుకొన్నా ఏమి మాట్లాడకుండా వాటికి పంచాయతీ అధికారులు వ్యాపార రుసుము కట్టించుకోవడం జరుగుతుంది. కరెంట్ డిపార్ట్మెంట్ వారు వెనుక ముందు చూడకుండా విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుంది. అసలు పన్నులు కట్టించుకోవడం, విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం చట్ట విరుద్ధం, సామాన్యుడు విద్యుత్ కనెక్షన్ అడిగితే సవా లక్ష నిబంధనలు సవాలక్ష డాక్యుమెంట్లు అడిగే విద్యుత్ శాఖ వారు ఏవిధంగా వీరికి కనెక్షన్ ఇస్తున్నారు, పంచాయితీ, విద్యుత్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, అధికారులు ప్రభుత్వ స్థలాలలో ప్రజలకు ఇబ్బంది కరంగా ఆక్రమణలు జరిపి నిర్మాణాలు చేస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని ప్రజలు విస్తు పోతున్నారు.. బలభద్రపురం లో ప్రయాణికులు కోసం అప్పటి గ్రామ ప్రెసిడెంట్ సత్తి వెంకట రెడ్డి హయంలో ఊరు ఉమ్మడి పెద్దలు నిర్మించిన బస్టాండ్ ఇప్పటికి చెక్కు చెదరకుండా వుంది. కానీ ఎవరికి కనిపించదు.అది వుంది అని తెలియకుండా చుట్టూ ఆక్రమణలు ఉన్నాయంటే ఏ స్థాయి లో ఆక్రమణలు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు,రోడ్డు పెంచే ఉద్దేశం తో ప్రభుత్వం రోడ్డు పక్క వున్న వారికి ఆక్రమణ అని తెలిసినా ప్రభుత్వసాయం అందించడం జరిగింది. అలాగే జిరాయితీ స్థలాలకు కూడా డబ్బులు ఇవ్వడం జరిగింది. రోడ్డు నిర్మాణం జరుగక ఆ స్థలాలు అలాగే ఉండిపోవడం వల్ల తిరిగి అవి ఆక్రమణకు గురి కావడం జరిగింది. ప్రభుత్వ ఆస్తులు కాపాడవలసిన అధికారులు కాసుల కక్కుర్తి పడి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలిగించడం పై ఉన్నత న్యాయ స్థానం లో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేసి సంబంధిత అధికారులు పై చర్యలు కోరుతా మని కొంతమంది ముందుకు రావడం మార్పు కు నిదర్శనం.

# శాపగ్రస్త 'కడియం'

మొదటి పేజీ తరువాయి

పేరు గొప్ప ఊరు దిబ్బ అనుచందనంగా తయారైంది. మేజర్ పంచాయతీ గా ఉన్న కడియం గ్రామం ఒకప్పుడు కడియపులంక, బుర్రిలంక, వెంకయ్యమ్మ పేట, కడియపు సావరంతో కలిసి ఉండేది. ఎప్పుడో 50యేళ్ళ క్రితమే కడియం నుండి వేరు కాబడి కడియపులంక పంచాయతీగా బుర్రిలంక,వెంకయ్యమ్మపేట లతో ఏర్పడింది. 25 క్రితం కడియపు సావరం పంచాయతీగా విడిపోయింది. రోజురోజుకు పెరుగుతున్న జనాభా, పరిపాలన సౌలభ్యం కోసం గ్రామాల వికేంద్రీకరణ, కొత్త పంచాయతీల ఏర్పాటు సర్వ సాధారణ విషయమే అయినప్పటికీ నాటి పాలకుల బాధ్యతారాహిత్యం, అధికారుల అలసత్వంతో చాలా భూవిస్తీర్ణాన్ని కోల్పోయి తీవ్రంగా నష్టపోయామని, కడియం గ్రామానికి అనుకొని ఉన్న నివాసయోగ్యమైన ప్రాంతంలో కొత్తగా కాలనీలు ఏర్పడి, సాంకేతికంగా కడియపులంక, కడియపు సావరం పంచాయతీల పరిధిలోకి రావడం ఆదాయం లాభి, చెత్త చెదారం మాకు అన్నట్లుగా ఉందని కడియం వాసులు వాపోతుంటారు. ధవళేశ్వరం- కాకినాడ కెనాల్ రోడ్డు ఒక ప్రక్క కాగా,మరో ప్రక్క ప్రధాన కాలువపై గల వంతెన మీదుగా మండపేట, ఆలమూరు మండలాల గ్రామాలకు వెళ్లేందుకు, వచ్చేందుకు రహదారి కావడంతో పాటు, మండల కేంద్రం కావడంతో వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. అనునిత్యం మొక్కలు ఎగుమతులు, దిగుమతులు, ఎర్ర మట్టి, నల్లమట్టి, కంకర లారీలే కాదు స్థానిక పరిశ్రమల ముడి సరుకుల దిగుమతులు, ఉత్పత్తుల ఎగుమతులతో భారీ వాహనాలు నిత్యం తిరుగుతూనే ఉంటాయి. వంతెన సెంటర్కు కూత వేటు దూరంలో అన్ని సౌకర్యాలతో ఏపిఎస్ఆర్టీసీ వారి బస్టాండ్ ఉన్నప్పటికీ, గ్రామానికి దగ్గర కావడంతో మండుటెండలో సైతం నిలబడి వంతెన సెంటర్లోనే ప్రయాణికులు బస్సులు ఎక్కడం దిగడం చేయడంతో వివరీతమైన ట్రాఫిక్ సమస్యలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

శాపగ్రస్త కడియం- గత 35 ఏళ్లుగా స్థానిక ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా పని చేసిన వారికి గ్రామ సర్పంచులకు జరిగిన అధిపత్య పోరులో గ్రామం పూర్తిగా వెనుకబడిపోయింది.1985-89 ల మధ్య ఎమ్మెల్యే వడ్డి వీరభద్రరావు, నాటి సర్పంచ్ తోరాటి సత్యనారాయణలు ఒకే పార్టీ( తెలుగుదేశం)లో ఉన్నప్పటికీ ఆధిపత్యపు పోరులో గ్రామం పూర్తిగా వెనుకబడిపోయింది.1989- 94 మధ్య ఎమ్మెల్యే జక్కంపూడి రామ్మోహన్ రావు, సర్పంచ్ గిరజాల కృష్ణారావులు కాంగ్రెస్ లోనే ఉన్నప్పటికీ ఎడ మొహం పెడ మొహంతో గ్రామాభివృద్ధి కుంటుపడింది.1994- 99ల మధ్య ఎమ్మెల్యే వడ్డి వీరభద్రరావు, సర్పంచ్ వెలుగుబంటి సత్య వరప్రసాద్ లు తెలుగుదేశంలో ఉన్నప్పటికీ పరస్పర సహకారం కరువై అదే పరిస్థితి నెలకొంది.1999, 2004 వరుసగా రెండు సార్లు విజయం సాధించిన జక్కంపూడి రామ్మోహన్ రావు రెండవసారి వైయస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో కీలక శాఖ బాధ్యతలు నిర్వహిస్తూ... మండలంలోని అన్ని గ్రామాలను శక్తి వంచన లేకుండా అభివృద్ధి పరిచారు. అదే సమయములో కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్న తోరాటి సత్యనారాయణ తన వర్గీయులను వరుసగా రెండుసార్లు బొచ్చా నరసమ్మ ( ఎస్సీ మహిళా రిజర్వుడు), దాసరి శేషగిరి (బీసీ) సర్పంచ్ లు గా గెలిపించుకున్నారు. అయితే మంత్రి రామ్మోహన్రావు సేవలను సత్యనారాయణ వినియోగించుకోలేదని గ్రామస్తులు బాహాటంగానే చెబుతుంటారు. తదుపరి గోరంట్ల బుచ్చియ్యచౌదరి అధికార తెలుగుదేశం తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికీ, అప్పటి సర్పంచ్ గిరజాల రామకృష్ణ తులసి బాబుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే వైరం, తాజాగా బుచ్చయ్య చౌదరి, సర్పంచ్ మోసగంటి సత్యవతి ప్రసాద్ లు ఒకే పార్టీ( తెలుగుదేశం) ఉన్నప్పటికీ ఏమి చేయలేని నిస్సాయస్థితి. ఇప్పటికైనా పాలకులు భేషజాలకు పోకుండా గ్రామంలోని ప్రధాన సమస్యలైన ప్రభుత్వ జూనియర్ కాలేజ్, ప్రధాన కాలువపై రెండో వంతెన, రైతు బజార్, డంపింగ్ యార్డ్ , రోడ్డు వైండింగ్ లు చేపట్టి ట్రాఫిక్ సమస్య, ఆవ రైతుల పాలిట శాపంగా మారిన తొలకరికి ముంపు, దాళ్వాకు నీటి ఎద్దడి సమస్య పరిష్కరించ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో స్థానిక పరిశ్రమలు తమ సి ఎస్ ఆర్ నిధులను గ్రామాభివృద్ధికి కొంతమేర ఖర్చు పెట్టడంతో ఓ మోస్తరుగా అభివృద్ధి పనులు జరిగడం కొంతమేర ఊరట కలిగించే అంశం..

# నిబంధనలకు నీళ్లొదులుతున్న ఇటుక బట్టీలు

అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అయినవిల్లి మండలంలో ఇటుక బట్టీలు ఎటువంటి అనుమతులు లేకుండా వెలసినా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.బట్టీలను ఏర్పాటు చేయాలంటే పట్టా భూముల్లో కాకుండా.. నాలా అనుమతి(కమర్షియల్ ల్యాండ్) తీసుకున్న ఇతర ప్రదేశాల్లో మాత్రమే చేయాలి. జిల్లాలో ఇవేమీ పట్టని ఇటుక వ్యాపారులు రైతులకు ఎంతో కొంత ఇచ్చి వారి పట్టాభూముల్లో ఏర్పాటు చేస్తున్నారు. పంటలు సాగు చేసుకునే భూముల్లో మధ్యపెట్టి వారి పంటపొలాల నుంచి మట్టిని తీసుకుంటూ ఇటుకలు తయారు చేస్తున్నారు. పరిసర ప్రాంతాల్లోని పంట చేలలో అక్రమంగా మట్టిని తవ్వుతూ ఇటుకల తయారీకి ఉపయోగిస్తుండటం కనిపిస్తుంది.అయినవిల్లి మండలంలోని అయినవిల్లి లంక గ్రామ శివారులో ప్రధాన రహదారి పక్కన , సొసైటీ పట్టా భూముల్లోనూ ఇటుక బట్టీలను నిర్వహిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇక్కడ బట్టీల నిర్వహణ కొనసాగుతుంది. ఇటుక బట్టీని కాల్చిన సమయంలో వెలువడే పొగతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. వ్యవసాయానికి ఉపయోగించే ఉచిత విద్యుత్తును వాడుకుంటున్నారు.

**అనుమతులు శూన్యం..** ఇటుక బట్టీ ఏర్పాటు చేయాలంటే పరిశ్రమలశాఖ, మైనింగ్, రెవెన్యూ, కార్మికశాఖ, రవాణాశాఖ, విద్యుత్తుశాఖ, తదితర శాఖల నుంచి అనుమతులు తీసుకొని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. జిల్లాలో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీల్లో ఇవేవీ కనిపించవు. పట్టాభూముల్లో ఏర్పాటు చేయటమే



కాకుండా స్థానికంగా అందుబాటులో ఉండే వనరులన్నీ ఉపయోగించుకుంటూ కొనసాగిస్తున్నారు. ఏళ్లుగా వ్యాపారం కొనసాగుతున్నా.. అధికారులు చూసీచూడనట్టు 'మామూలు'గా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. వీటిల్లో ఏ ఒక్క అనుమతి లేకున్నా సదరు నిర్వాహకులపై చర్యలు తీసుకోవటంతో పాటు, బట్టీలను సీజ్ చేసే అధికారం మండల రెవెన్యూ అధికారులు ఉన్నా ఇప్పటివరకు ఒక్క బట్టీపై చర్యలు తీసుకోలేదు. గ్రామస్థాయిలో ప్రత్యక్షంగా బహిరంగంగా వ్యాపారం కొనసాగుతున్నా అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి.

**ఉచిత విద్యుత్తు వాడకం..** ప్రభుత్వం వ్యవసాయం కోసం 24గంటల పాటు ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తుంటే.. ఇటుక బట్టీల వ్యాపారం నిర్వహించే వారు మాత్రం ఉచిత విద్యుత్తును తమ వ్యాపారానికి వాడుకుంటున్నారు. ఇటుక బట్టీ నిర్వహణకు నీరు అధికంగా అవసరం ఉంటుంది. పట్టా భూముల్లో ఉండే వ్యవసాయ బోరుబావుల నుంచి పైపులు వేసుకొని ఉచిత విద్యుత్తును వాడుకుంటున్నారు. మరికొన్ని చోట్ల కొందరు వ్యాపారులు జనరేటర్లు ఏర్పాటు చేసుకున్నారు. జిల్లాలోని ఇటుకబట్టీల వద్ద ఉచిత విద్యుత్తు చౌర్యం జరుగుతున్నా విద్యుత్తుశాఖ అధికారులు అటువైపు కూడా చూడదని, రైతులు ఆరోపిస్తున్నారు. బిల్లులు చెల్లించని రైతుల మోటార్ల కనెక్షన్లు తొలగించే అధికారులు, విద్యుత్తు చౌర్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోవటం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

**ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు : తాహసిల్దార్** అయినవిల్లి మండల పరిసర ప్రాంతాలలో ఇటుక బట్టీల నిర్వహణ కోసం రెవెన్యూశాఖ తరఫున ఎటువంటి అనుమతులు జారీ చేయలేదని తాహసిల్దార్ రజాయ్ హుస్సేన్ తెలిపారు. పట్టా భూముల్లో ఇటుక బట్టీలు ఏర్పాటు చేయరాదని, అటువంటి వాటిలో ఏర్పాటు చేస్తే ఆయా గ్రామ వీఆర్వోలతో పరిశీలన జరిపి చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి ఏర్పాటు చేసిన బట్టీలను పరిశీలించేలా ఆదేశాలు జారీ చేస్తామని,నిర్వాహకులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### 28 టన్నుల బియ్యం లారీ దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులకు

# 15రోజుల రిమాండ్

**యానాం ఫిబ్రవరి 24,(ప్రభాత వార్త):** యానాం నియోజకవర్గం యానాంలో అడవిపాలెంలో గాయత్రి రైస్ మిల్ నుండి ఈనెల రెండో తారీకున 28 టన్నుల ఉప్పుడు బియ్యం లోడుతో కేరళ రాష్ట్రానికి బయలుదేరిన లారీ కనిపించకపోవడంతో రైస్ మిల్ యజమానుల ఫిర్యాదు మేరకు ఫిబ్రవరి 15 తారీఖున కేసు నమోదు చేసినట్లు ఎస్పీ నూకరాజు తెలిపారు.పి సి ఆర్ సెల్ ఎస్పై కట్టా సుబ్బరాజు ఆధ్వర్యంలో క్రైమ్ టీం ఛేదించి శుక్రవారం ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి నిందితుల నుండి కాళీ లారిని స్వాధీనం చేసుకున్నామన్నారు.పోలీసుల వివరాల ప్రకారం తమిళనాడు రాష్ట్రానికి చెందిన సేలియంపాలెంలో డ్రైవర్ బి బాలు, లారీ ఓనర్ రాజకల్లై గణేషన్ ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా 15 రోజులు రిమాండ్ విధించి, సబ్ జైలుకు తరలించినట్లు ఎస్పై శేరు నూకరాజు తెలిపారు.ఈ కేసులో ఇంకో ఇద్దరు



నిందితులు వీరముత్తు, సతీష్ (గిఫ్ట్) ఉన్నారని వారికే బియ్యం అమ్మినట్లు నిందితులు తెలిపారన్నారు.వారిని కూడా తొందరలోనే పట్టుకుంటామన్నారు.

## ఆదిత్య కాలేజ్ ఎన్.ఎస్.ఎస్.ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

గండేపల్లి ఫిబ్రవరి 24(ప్రభాతవార్త) : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో కాకినాడ కు చెందిన దృష్టి కంటి ఆసుపత్రి వారిచే



ప్రత్యేక కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆదిరెడ్డి రమేష్ తెలిపారు. డా.రమేష్ ఆదిరెడ్డి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో సుమారు 300 విద్యార్థులు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన సలహాలను సూచనలు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్. డా. రమేష్ మాట్లాడుతూ మానవుని అతి ప్రధానమైన అవయవాలలో కళ్ళు ముఖ్యమైనవని వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విద్యార్థులను ఎన్.ఎస్.ఎస్. కో.ఆర్డినేటర్ ఎం.రఘునాథ్ ను అభినందించారు. దృష్టి హాస్పిటల్ వైద్య నిపుణులు డా. మాధురి ఇతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# కుడుపూడి ఎన్నిక ఏకగ్రీవం..

### పోటీకి పడ్డ మూడు నామినేషన్లు తిరస్కృతి

**కోనసీమ బ్యూరో, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త):** స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గా కుడుపూడి సూర్య నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 27న ఎన్నికల అధికారి అధికారికంగా ఈ విషయాన్ని ప్రకటించనున్నారు. అనుకొని వ్యూహంతో ముందుకు వచ్చిన సూర్యనారాయణకు ఎమ్మెల్సీ తొలి త్రిమూర్తులు అండగా నిలిచారు. ప్రూట్నీ సమయం లో కూడా తనదయిన శైలిలో పోటీదారులను వెనక్కి నెట్టారు. నామినేషన్ దాఖలుకు చివరి రోజు అనూహ్యంగా సూర్య నారాయణకు పోటీగా ముగ్గురు నామినేషన్ లు దాఖలు చేశారు. పి.గన్నవరం కు చెందిన అంబటి రాంబాబు అయితే నామినేషన్ నుంచి వెనక్కి తగ్గేదే లేదంటూ చేసిన హంగామంపులు చెవికి చేరలేదు. ఎమ్మెల్సీ నామినేషన్ పత్రం పై పదిమంది స్థానిక సంస్థల ప్రతినిధులు మద్దతు సంతకాలు చేస్తారు. ఆలా సంతకాలు చేసిన వారు ప్రూట్నీ సమయం లో తాము సంతకాలు చేసిన వారికి ఎదురు తిరగడంతో నిబంధనలు ప్రకారం చెల్లు బాటు కావంటూ తిరస్కరించడంతో సూర్యనారాయణ రావు ఎన్నిక ఇక



లాంఛనంగా మారింది. అయితే సూర్యనారాయణ రావుకు వ్యతిరేకంగా నామినేషన్ దాఖలు చేస్తామన్న దళిత నాయకులు యుద్దబరిలోకి వెళ్లకుండానే చేతులు ఎత్తేశారు. అంటే కనీసం నామినేషన్ వేయకుండానే తోక ముడిచారు. తన అనుయాయుడు చెల్లు బోయిన శ్రీనివాస్ కు ఎమ్మెల్సీ విషయం లో మంత్రి భరోసా ఇచ్చారు. అయితే అధిష్టానం ముందు మంత్రి మాట చెల్లు బాటు కాలేదు. ఇదిలా ఉంటే మంత్రి విశ్వరూప్ వర్గానికి చెందిన దళిత నాయకులు సూర్య నారాయణ రావును వ్యతిరేకిస్తూ పలు సమావేశాలు పెట్టారు. అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. ఆధిష్టానం అండగా ఉంటుందని నిబంధనల ప్రకారం కాకుండా నిలువరించడంతో సఫలీకృతం అయ్యారని చెప్పవచ్చు. ఈసారి మీరు వ్యతిరేకిస్తే దెబ్బ వచ్చే ఎన్నికల్లో సూర్యనారాయణ వర్గం నాకు వ్యతిరేకంగా పనిచేస్తుందని ఇది రాజకీయాల్లో సరికాదని మంత్రి విశ్వరూప్ చెప్పడంతో నాయకులు డోలాయమానంలో పడ్డారు. కొంతమంది అయితే మంత్రి మాటను వ్యతిరేకిస్తూ నామినేషన్ వేసి తీరాలని పట్టు బట్టారు. మొత్తం మీద కుల నాయకులపై విశ్వరూపం చూపిన మంత్రి ఎటువంటి నామినేషన్ దాఖలు కాకుండా నిలువరించడంలో సఫలీకృతం అయ్యారని చెప్పవచ్చు. మొత్తం మీద కుడుపూడి సూర్యనారాయణ రావు అభ్యర్థిత్వం మొత్తం మీద ఏకగ్రీవంగా నిలిచింది. దీంతో సూర్యనారాయణ రావు ఎమ్మెల్సీ ఎన్నిక ఇక లాంచనమే అయ్యింది

## క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షునిగా బాబూరావు

**మామిడికుదురు.24ఫిబ్రవరి ప్రభాతవార్త :** డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షునిగా రాజోలు మండలం తాటిపాక గ్రామానికి చెందిన కనపాల బాబూరావు నియమితులయ్యారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మామిడికుదురు సెంటర్లో విలేకరులతో మాట్లాడుతూ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన నియామక ఉత్తర్వు ప్రతులను విలేకరులకు అందించారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశానన్నారు. పార్టీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేడిద జాన్సన్ తో కలిసి 2024 ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని బాబూరావు తెలిపారు.



## రబీలో ఎక్కడా సాగునీటి ఎద్దడి రానివ్వం



**ముమ్మిడివరం, ఫిబ్రవరి 24, (ప్రభాత వార్త) :** రబీలో సాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అమలాపురం ఆర్డీఓ వసంతరాయుడు అన్నారు. నీటి ఎద్దడి దృష్ట్యా ముమ్మిడివరంలోని బొండాయకోడు, వృద్ధ గౌతమి మురుగు కాలువలకు క్రాస్ బండ్ వేసే పనులను శుక్రవారం ఆర్డీఓ పరిశీలించారు. క్రాస్‌బండ్ నిర్మాణం వేగంగా పూర్తి చేసి రైతులకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని డ్రెయిన్స్ ఇంజనీరింగ్ అధికారులకు ఆర్డీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యడ్ల రాంబాబు, డ్రెయిన్స్ జేఈ దుర్గానాయుడు ఉన్నారు.

## కొత్తలంక వలీబాబా దర్గాను సందర్శించిన
## వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ ఖాదర్

**ముమ్మిడివరం, ఫిబ్రవరి 24, (ప్రభాత వార్త) :** ముమ్మిడివరం మండలం కొత్తలంకలోని వలీబాబా దర్గాను వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ ఖాదర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ అబ్దుల్ ఖాదర్ బాబా దర్గాలో చాదర్ సమర్పించి, పుష్పాలంకరణ చేసి జియాదత్ నిర్వహించారు. దర్గాకు వచ్చిన అబ్దుల్ ఖాదర్‌ను దర్గా ముజావర్‌లు రఘునాథ్‌బాబు, శివతాజుద్దీన్‌లు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు స్థిర, చర ఆస్తులను కాపాడి జిల్లాలోని మసీదులు, దర్గాల అభివృద్ధికి కృషి చేస్తానని ఛైర్మన్ అన్నారు. అనంతరం దర్గా హుండీ ఆదాయాన్ని లెక్కించగా రూ.94,550 వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ రబ్బానీ, ఎండి షరీఫ్ జాపర్, అమలాపురం కో%--%ఆప్షన్ సభ్యుడు షేక్ ఖాజాబాబు, విఆర్ఓ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలపై
## ఏబివిపి వినతి పత్రం

**అమలాపురం, పిబ్రవరి24 ,ప్రభాతవార్త :** విద్యారంగ సమస్యలపై తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డిఆర్వో కి ఏబివిపి నేతలు అమలాపురంలో వినతి పత్రం సమర్పించారు. అమలాపురం నారాయణ కళాశాల యాజమాన్యం ప్రాక్టికల్స్ పరీక్షలకి వేయి రూపాయలు వసూలు చేస్తున్నట్లు ప్రభుత్వ యంత్రాంగానికి తెలిపిన చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని ఎబివిపి నాయకులు ఆరోపించారు.అలాగే కిమ్స్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులకు రెండు గంటలు మాత్రమే విద్యనందించి మిగతా టైం అంతా హాస్పిటల్ లో నర్సులుగా ఉపయోగించుకోవడం అత్యంత దారుణమని ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు.నారాయణ పాఠశాలలు జిల్లాలో ఉదయం ఏడు గంటలనుంచి సాయంత్రం ఏడు గంటల వరకు నడుస్తున్నాయని ఈ విషయం తెలిసిన ప్రభుత్వం ఉన్నత అధికారులు పట్టించుకోకపోవడం అత్యంత దారుణమన్నారు. నారాయణ పాఠశాలల్లో గుర్తింపు రద్దు చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది.పల్లం విద్యార్థులకు స్టూడెంట్స్ బస్సు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సమస్యలను పరిష్కరించని యెడల కలెక్టరేట్ ముట్టడిస్తామన్నారు.

## వాహనదారులకు మెరుగైన సేవలు
## అందించాలి ఎమ్మెల్యే పర్వత



**శంఖవరం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** వాహనదారులకు మెరుగైన సేవలందించాలని ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ కోరారు మండలంలోని కత్తిపూడి రవాణా కార్యాలయం లో శుక్రవారం లైసెన్స్ రెన్యువల్ కొరకు సాధారణ వాహనదారుడు వలె కార్యాలయానికి వెళ్లి రెవిన్యూల్ చేయించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం సుదూర ప్రాంతాల నుండి వచ్చే వాహనదారులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు అనంతరం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్ తో రవాణా సేవలపై చర్చించారు

## క్లస్టర్ జోన్.2 సమావేశంలో
## పాల్గొన్న టిడిపి నాయకులు



**మామిడికుదురు, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏలూరులో జరుగుతున్న క్లస్టర్ జోన్.2,యూనిట్ ఇంచార్జ్ ల సమావేశంలో పాల్గొనడానికి పి.గన్నవరం నియోజకవర్గానికి చెందిన నాయకులు బయ లుదేరి వెళ్లారు. ఈసందర్భంగా. శుక్రవారం వారు చరవాణి ద్వారా మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు,రాష్ట్ర నాయకులు సమావేశంలో పాల్గొని దిశా, నిర్దేశం చేశారన్నారు.వెళ్ళిన వారిలో మామిడికు దురు మండలానికి చెందిన నాయకులు నామన రాంబాబు, మొల్లేటి శ్రీనివాస్, సూదా బాబ్జి, చుట్టుగుల్ల కిషోర్, బోనం బాబు,జాలెం సుబ్బారావు తదితరులు ఉన్నారు.

## కేంద్రం బడ్జెట్‌కు వ్యతిరేకంగా
# సిపిఎం నిరసన ప్రదర్శన




**అమలాపురం,పిబ్రవరి 24,ప్రభాతవార్త :** కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా, సంక్షేమ పథకాలు, సబ్సిడీలపై కోతలు విధించి ప్రజలపై అదనపు భారాలు వేసినందుకు, అదానీ అవినీతికి నిరసనగా సిపిఎం నాయకులు ఆందోళన చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎం పార్టీ పిలుపులో బాగంగా శుక్రవారం అమలాపురం గడియార స్టభం వద్ద నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వసంత కుమార్, దుర్గా ప్రసాద్లు మాట్లడుతూ కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి భారీ కోతలు విధించిందనీ, ఎరువులపై సబ్సిడీలు తగ్గించి ధరలు పెంచిందనీ అన్నారు . రాష్ట్రానికి ప్రత్యేక హెరీదా నిరాకరించడమే కాకుండా విభజన హామీలు ఏ ఒక్కటీ అమలు కాలేదనీ తెలిపారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు నామకా నిధులు విడుదల చేశారనీ వెనుకబడిన ప్రాంతాలకు నిధులివ్వకపోగా వుండుపై కారం చల్లినట్లుగా తుంగభద్ర కెనాల్స్ కింద నీటి సరఫరాను దెబ్బకొట్టే కర్ణాటకలోని అప్పర్ భద్రకు కేంద్రప్రభుత్వం నిధులు ఇవ్వడం దారుణం అనీ అన్నారు. ఆంధ్ర, కర్ణాటకల మధ్య విద్వేషాలు పెంచి రానున్న కర్ణాటక ఎన్నికల్లో కేంద్ర బిజెపి ప్రభుత్వం లబ్ధి పొందేందుకు కుయుక్తులు పన్నిందనీ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆపలేదనీ అన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆస్తుల్ని, ప్రకృతి వనరుల్ని అదానీ పరం చేస్తుండడాన్ని సిపిఐ(యం) తీవ్రంగా ఖండిస్తున్నదనీ అధికార, ప్రతిపక్ష పార్టీలు అదానీ అవినీతికి వ్యతిరేకంగా ముందుకు రావాలని కోరుతున్నమని అన్నారు.రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్నా పార్లమెంటులో రాష్ట్రానికి చెందిన సభ్యులు నోరెత్తడం లేదనీ, రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టడం పట్ల సిపిఐ(యం) తీవ్ర నిరసన వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పాము బాలయ్య ,సఖిలే సూర్య నారాయణ , వెంకటేష్,బీర వెంకట్రావు , సఖిలే సూర్య నారాయణ, రామారావు, లంక శ్రీనివాసరావు, వకపల్లి హరీష్ కుమార్, అయితా బత్తుల ఈశ్వర్ పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి , విజయానికి గృహ సారధులు
# కృషి చేయాలి : ఎమ్మెల్యే చిట్టిబాబు

**అయినవిల్లి, ఫిబ్రవరి 24 ( ప్రభాత వార్త ) :** జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రజల్లో వైఎస్ఆర్ పార్టీ చేస్తున్న అభివృద్ధి , సంకేమం ప్రజలకు తెలియజేస్తూ మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పార్టీ బలోపేతానికి , విజయానికి గృహ సారథులు కృషి చేయాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం ఎమ్మెల్యే కొం డేటి చిట్టిబాబు కోరారు. ఇందులో భాగంగా అయినవిల్లి మండలంలో శుక్రవారం శంకరయగూడెం, క్రాప, కె. జగన్నాధపురం, పోతుకుర్రు గ్రామాలలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామాల నాయకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. దిశా నిర్దేశం, బాధ్యతలు తదితర అంశాలపై విశ్లేషణ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో వైఎస్ఆర్ పార్టీ పట్ల మరింత నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పించేందుకు గృహ సారథులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గృహ సారథులు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేసి రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. అనంతరం పోతుకర్రు గ్రామంలో ఓ దినపత్రిక యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ఆ పత్రిక



ప్రతులను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు ,గృహ సారధులు కలిసి దగ్ధం చేశారు.ఈకార్యక్రమంలో జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బొంతు రాజేంద్రప్రసాద్, మండల గృహ సారధుల కన్వీనర్ పులిదిండి ప్రభాకర్, సర్పంచులు వార జయసావిత్రి లక్ష్మి నరసింహరామ్ , కుసుమ లిల్లీ మంగేష్కర్ సునీల్ కుమార్,బొక్కా కామేశ్వరరావు, గుత్తుల శ్రీరామమూర్తి,కోనే సునీత చంద్రశేఖర్, మట్టపర్తి రామారావు, యండమూరి బ్రహ్మానందం ,కుడుపూడి విద్యాసాగర్,బయ్యా చిన్నబాబు,పెట్టా జగన్ తదితరులు పాల్గొన్నారు.

# వేర్వేరు కేసుల్లో ముగ్గురికి జైలు శిక్ష

**అమలాపురం రూరల్, ఫిబ్రవరి 24 ,(ప్రభాతవార్త ):** వేర్వేరు కేసుల్లో ముగ్గురికి జైలు శిక్ష విధిస్తూ అమలాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ,జ్యూ డీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎస్ శ్రీనివాస్ శుక్రవారం తీర్పు చెప్పారు. పూర్తి వివరాల్లోకి వెళితే... కోర్టులో అటెండర్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోరి గ్రామానికి చెందిన దేశినీడి శ్రీనివాసరావు అనే వ్యక్తి పలువురు నిరుద్యోగుల్ని నమ్మించాడు. అంతేకాకుండా వారి వద్ద నుండి రూ8,47,500 కాజేశాడు. అయితే ఎంత కాలానికి ఉద్యోగాలు రాకపోవడంతో మోసపోయామని భావించిన బాధితులు లబో దిబోమంటూ అమలాపురం తాలూకా పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. బండారులంక గ్రామానికి చెందిన బాధితుడు లక్కింశెట్టి గురురాఘవేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి తాలూకా ఎస్సై కే సుధాకర్ 2014 సంవత్సరంలో కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం దేశినీడి శ్రీనివాసరావును అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. అప్పటి నుండి కోర్టులో వాదోపవాదాలు జరుగుతూ వచ్చాయి. శుక్రవారం జరిగిన వాయిదాలో నేరం రుజువు కావడంతో శ్రీనివాసరావుకు ఆరు నెలల సాధారణ జైలు శిక్ష, రూ 200లు జరిమాన విధిస్తూ జడ్జి శ్రీనివాస్ తీర్పు చెప్పారని తాలూకా ఎస్ఐ పరదేశి తెలిపారు. అలాగే జనుపల్లి గ్రామానికి చెందిన గూడూరు సురేష్ అనే వ్యక్తి తన ఇంటి వద్ద పెట్టుకున్న మోటార్ సైకిల్ ను 2022 సంవత్సరంలో మందపల్లి గ్రామానికి చెందిన ఏసుకోన రామకృష్ణ దొంగిలించుకుపోయాడు. దాంతో సురేష్ తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

అతని ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ గోపాలకృష్ణమూర్తి కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం రామకృష్ణను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. కోర్టులో నేరం రుజువు కావడంతో రామకృష్ణకు ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ జడ్జి శ్రీనివాస్ తీర్పు చెప్పారని తాలూకా ఎస్సై పరదేశి చెప్పారు. అదేవిధంగా సవరప్పాలెం గ్రామంలో కొలిశెట్టి రమణకు చెందిన మోటార్ సైకిల్ ను 2022లో చల్లపల్లి గ్రామానికి చెందిన మద్దెల చంటిబాబు దొంగిలించుకుపోయాడు. రమణ ఫిర్యాదు మేరకు తాలుకా ఎస్ఐ పరదేశి కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం చంటిబాబును అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. వాదనల అనంతరం నేరం రుజువు కావడంతో ముద్దాయి చంటిబాబుకు ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ శ్రీనివాస్ తీర్పు చెప్పారని ఎస్ఐ పరదేశి తెలిపారు. ఈ మూడు కేసులను ఏపీపీ రాజశేఖర్ వాదించారు.

## వైసీపీ సేవాదళ్ అధ్యక్షులుగా విద్యాసాగర్

**అయినవిల్లి, ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త ) :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సేవాదల్ అధ్యక్షులుగా అయినవిల్లి మండలం సిరిపల్లి గ్రామ సర్పంచ్ కుడిపూడి శాంతవతి తనయుడు కుడిపూడి నియమితులైన విద్యాసాగర్ నియమితులైన తయారు.ఈ నేపథ్యంలో శుక్రవారం మొగల్లమూరులో అమలాపురం ఎంపీ చింతా అనురాధను మర్యాదపూర్వకంగా కలిశారు విద్యాసాగర్.ఈ సందర్భంగా ఎంపీ అనురాధ విద్యాసాగర్ ను దుశ్శాలువతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కుడుపూడి శాంతావతి, గుమ్మడి ప్రసాద్,బొంతు శ్రీనివాస్, మట్టపర్తి శ్రీనివాస్, రెడ్డి గనిరాజు, ఆకుల శ్రీనివాస్, మద్దెంశెట్టి రాము, పెట్టా జగన్, తాటిపాక జోష్ కుమార్, బొక్కా సత్యనారాయణ (చంటి ) తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుష్పక వాహానం
## పాల్గొన్న ఎమ్మెల్యే గొల్లపల్లిలి





**యానం ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ హాజరయ్యారు. శుక్రవారం చీకట్ల వరహాలమ్మ కుమారులు మరియు మానవులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పుష్పక వాహనం సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని పుష్పక వాహనంపై యానం పురవీధుల్లో ఊరేగించారు. ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు భక్తులు ,ప్రజలు తిలకించారు. ఈ కార్యక్రమంలో కొండమూరి భాస్కరరావు, చీకట్ల రవికుమార్, మంగ సత్యనారాయణ, పులవర్తి శీను,నల్లం సురేష్, బొంగరాల కేదార్నాథ్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## శ్రీ కోదండ రామాలయానికి
# శంకుస్థాపన

**ముమ్మిడివరం, ఫిబ్రవరి 24, (ప్రభాత వార్త) :** ముమ్మిడివరం మండలం లంక ఆఫ్ తానేలంక గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కోదండ రామాలయానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఆలయాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెన్మత్స చిట్టిరాజు, ముమ్మిడివరం నగర పంచాయతీ ఛైర్మన్ కమిడి ప్రవీణ్ ప్రవీణ్, వైస్ ఛైర్మన్ రెడ్డి హేమ సుందరి శివన్నారాయణ, బోసురాజు, స్థానిక సర్పంచ్, ఎం.పి.టి.సి, గ్రామ ప్రజలు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులే
# గృహ సారధులు : ఎమ్మెల్యే ధనలక్ష్మి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులే గృహ సారధులు అని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి. ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం, దూసరపాము, అమీనాబాద్ గ్రామాల్లో 16 సచివాలయాల పరిధిలోగల 19 పంచాయితీలో నూతనంగా ఎంపికైన సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో సమీక్షా సమావేశం మండల వైసీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. దూసరపాములో జరిగిన సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సమస్యలు పరిష్కారం కోసం మండల కేంద్రానికి వెళ్ళవలసి వచ్చేదని, నేడు గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఎంపీపీ వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఇంటా సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, రెండు సార్లునియోజకవర్గంలో వైసిపి అధికారంలోకి రావడానికి అనంత సత్య ఉదయభాస్కర్ కృషి అని వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల.




వెంకటేష్ రాజు అన్నారు. కొండపోడు హక్కు పత్రాలు ఈ ప్రభుత్వంలో ఇవ్వడం జరిగిందని సర్పంచ్ చీడి. శివ అన్నారు. మండలంలో గల సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులకు మండల కన్వీనర్ గా జడ్డంగి సర్పంచ్ కొంగర. మురళీకృష్ణను పార్టీ అధిష్టానం ఎంపిక చేసినట్లు రామకృష్ణ ప్రకటించారు. ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి, రామకృష్ణ, వెంకటేష్ రాజు, పార్టీ శ్రేణులకు మురళీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. గృహ సారధులు ఇంటింటా వెళ్లి ప్రభుత్వ అందించిన పథకాలను వివరిస్తూ వారి అభిప్రాయాలను నమోదు చేయాలని,గత ప్రభుత్వంలో చేసిన పనులకు, ఈ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని వివరించాలని ఎమ్మెల్యే అన్నారు. గృహసారథులకు కిట్లను ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి, సింగిరెడ్డి. రామకృష్ణ, ఎంపీపీ గోము. వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ సప్పా సత్య చంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, ఎంపిటిసిలు కనిగిరి. గంగాదుర్గ, సుంద్రు. లోవలక్ష్మి, కానెం అచ్చియమ్మ, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, చీడి. శివ, కించు. వెంకటలక్ష్మి, మిరియాల గనిలక్ష్మి, సవిరాల. చంద్రుడు, ఆగూరి. సుబ్బలక్ష్మి, బూసరి సత్యనారాయణ, భీమిరెడ్డి. సుబ్బలక్ష్మి, తొంటా ఆదిరాజు, దాసరి నాగేశ్వరరావు, అడ్డతీగల జడ్పిటిసి మద్దాల. వీర్రాజు వైసీపీ నేతల బొడ్డు వెంకటరమణ, భారీ ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎంఈఓగా కనకదుర్గ

**అంబాజీపేట, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త** : అంబాజీపేట మండల విద్యాశాఖాధికారిణిగా (ఇన్చార్జ్ ఎంఈఓ) జయంతి వెంకట కనకదుర్గ నియమితులయ్యారు.ఈ మేరకు శుక్రవారం ఆమె ఉద్యోగ భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను అయినవిల్లి మండల ఎం.ఈ.ఓ గా విధులు నిర్వహిస్తున్నాయని ,అంబేద్కర్ కోనసీమ జిల్లా డి.ఈ.ఓ. ఎం.కమలకుమారి ఆదేశాల మేరకు



అంబాజీపేట మండల ఇంఛార్జి ఎం.ఈ.ఓ గా భాద్యతలు చేపట్టానని చెప్పారు.ఇంతవరకు ఇక్కడ పనిచేసిన ఇన్చార్జి ఎం.ఈ.ఓ క్రిష్టోఫర్ కొర్నీలియస్ ఆరోగ్యరీత్యా సెలవుపై వెళ్లడంతో డి.ఈ.ఓ ఆదేశాల మేరకు ఉద్యోగ బాధ్యతలు చేపట్టానని వివరించారు. రాబోయే 10 వ తరగతి పరీక్షలను అయినవిల్లి, అంబాజీపేట మండలాలలో ఉపాధ్యాయులు, సిబ్బంది,అందరి సహకారంతో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు కృషిచేస్తానని ఎం.ఈ.ఓ కనకదుర్గ తెలిపారు. ఎంఈఓ కనకదుర్గను కార్యాలయ సిబ్బంది సాదరంగా ఆహ్వానించి, పుష్పగుచ్చాలు అందజేశారు.

## నాకుప్రాణరక్షణకల్పించాలంటూ ఫిర్యాదు చేసిన బర్ల

**కోరుకొండ ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)** : తెలుగుదేశం పార్టీ బీసీ నాయకుడిగా రాజానగరంనియోజకవర్గంలో సమస్యల పోరాటానికి నిత్యం తిరుగుతున్న నాపై కుట్రబూనిహతమార్చేందుకుకొందరుప్రయత్నిస్తున్నారనికోరుకొండ పోలీస్ స్టేషన్లో తెలుగుదేశం పార్టీ బీసీ నేత బర్ల బాబురావు ఫిర్యాదు



చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరఫున ఒంటరిగా తిరుగుతున్న తనను నియోజవర్గం లో లేకుండా చేసేందుకే ఇలాంటి కుట్రపూరితమైన చర్యలు చేస్తున్నట్లు విశ్వాసనీయంగాతెలిసిందన్నారు. ఇటీవల కాలంలో తూర్పుగోదావరి జిల్లాలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పర్యటనలో పాల్గొన పోవడానికి కారణం కూడా ఇదేనన్నారు. తనకు ఎటువంటి ప్రమాదం జరగకుండా పోలీసులు రక్షణకల్పించాలని కోరుతున్నానని అన్నారు.

## శోభకృత్ నామ సంవత్సర పంచాగం ఆవిష్కరణ

**అంబాజీపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త** : పంచాంగ కర్త, ప్రముఖ వాస్తు సిద్దాంతి కారుపర్తి నాగ మల్లేశ్వరరావు గణించిన శోభకృత్ నామ సంవత్సర పంచాంగాన్ని నన్నయ్య విశ్వ విద్యాలయ న్యాయాధికారి నందెపు నాగేంద్రరావు ఆవిష్కరించారు. ఈ మేరకు పుల్లేటికుర్రులోని మల్లేశ్వరరావు సిద్ధాంతి స్వగృహంలో జరిగిన ఒక వేడుకలో నాగేంద్రరావు పాల్గొని 2023-2024 పంచాంగాన్ని



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగేంద్రరావు మాట్లాడుతూ పంచాంగం,వాస్తు చంద్రిక ఆవిష్కరణల కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హాజరు కావలసి ఉందని, అయితే తారకరత్న మృతి వల్ల బాలకృష్ణ హాజరు కాలేకపోయారని పేర్కొన్నారు. మల్లేశ్వరరావు సిద్దాంతి వ్రాసిన వాస్తు చంద్రికను సినీ నటుడు బాలకృష్ణ త్వరలో ఆవిష్కరిస్తారని చెప్పారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన కారుపర్తి నాగమల్లేశ్వరరావు సిద్ధాంతి కోనసీమ ప్రాంతంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో సుపరిచితులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శోభకృత్ నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## ఇంటి పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలి

**కడియం, పిబ్రవరి24(ప్రభాతవార్త)** : గ్రామపంచాయతీలలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పనన్నుల వసూళ్ళు వేగవంతం చేయాలని రాజమహేంద్రవరం డివిజనల్ పంచాయతీ అధికారి జె.



సత్యనారాయణ సూచించారు.కడియం మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం పంచాయతీ, సచివాలయ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా సమీక్షించారు.ఏ గ్రామాల్లో ఎంతెంత బకాయిలు ఉన్నాయి, అందుకు కారణాలేంటి అనేదానిపై ఆరా తీశారు. కడియం మండలం పన్నుల వసూళ్ళలో వెనకబడి ఉందన్నారు. వీరవరం, కడియపుసావరం, దామిరెడ్డిపల్లి, పొట్టిలంక వంటి గ్రామాలు వసూళ్ళు లో ముందున్నపట్టికీ వేమగిరి, కడియం, కడియపులంక వంటి పెద్ద గ్రామాల్లో ఎక్కువగా బకాయలు ఉన్నాయన్నారు. అందువల్ల వసూలు పై దృష్టి పెట్టాలన్నారు. మార్చి 15 నాటికి నూరు శాతం పన్నుల వసూళ్ళు అయ్యేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. అక్రమ కుళాయి కలెక్షన్లు తొలగించాలన్నారు. గ్రామాల వారిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వసూళ్ళు చేపట్టాలని ఇవోపీఆర్డీ వివిఎన్ఎస్ లక్ష్మి కి డిఎల్పీవో సత్యనారాయణ సూచించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ఏవో కె. చందర్రావు, గ్రేడ్ -1 గ్రామ కార్యదర్శిలు బి.శిరీష, శ్రీనివాస్ రెడ్డి, విజయరాజు,వెంకటలక్ష్మి,సరోజరాణి,తాతారావు,విజయరాజు పలువురు కార్యదర్శిలు,పంచాయతీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో అడ్వాన్స్డ్ డేటా సైన్స్ పై కార్యశాల

**గండేపల్లి ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)** : గండేపల్లి మండలంలో గల ఆదిత్య కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల నందు కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ వారి ఆద్యర్యములో " అడ్వాన్సుడ్ డేటా సైన్సు " అనే విషయము పై ఒకరోజు కార్యశాల జరిగినది. ఈ కార్యక్రమమునకు వరంగల్ ఎన్ ఐ టి కి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. రామలింగస్వామి ముఖ్య అతిధి గా పాల్గొనినారు. ఈ సందర్భముగా ముఖ్య అతిధి మాట్లాడుతూ నేటి ఆధునిక యుగములో డేటా మానేజ్మెంట్ ఎంతో ముఖ్యమైనదని, ఈ రంగము నందు విద్యార్థులకు ఎన్నో అవకాశములు గలవని తెలుపుతూ, వాటినందు ఉన్న వివిధ అప్లికేషన్స్ వాటి వలన ఉపయోగములను వివరించడం జరిగినది. కళాశాల ప్రిన్సిపాల్ డా. డోలా సంజయ్.ఎస్. మాట్లాడుతూ నేడు అన్ని పరిశ్రమలనందు డేటా సైన్స్ ప్రముఖ పాత్ర పోషించుచున్నదని, దీని మూలంగా పరిశ్రమల యొక్క ఆదాయములు పెరుగుచున్నావని తెలుపుతూ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులే కాకుండా అన్ని విభాగాలకు చెందిన




విద్యార్థులు ఈ సైన్స్ గురించి అవగాహనా కలిగి ఉండవలెనని తెలిపినారు. ఇంకను ఈ కార్యక్రమమునందు కళాశాల డీన్ డా. ఏ. రామకృష్ణ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. అనిల్ కుమార్ మరియు సిహెచ్. వి. వి. ఎస్. ఎన్. మూర్తి, ఆర్. వి. ఎస్. లలిత, అంబికా మొదలైన సిబ్బంది మరియు వివిధ విభాగములకు చెందిన విద్యార్థులు పాల్గొనినారు.

## బ్రహ్మాకుమారీస్ మెడిటేషన్ సెంటర్ నూతన గృహ ప్రవేశం

**అమలాపురం, పిబ్రవరి 24,ప్రభాతవార్త** : ప్రజాపిత బ్రహ్మాకుమారీ మెడిటేషన్ రిట్రీట్ సెంటర్ నూతన గృహ ప్రవేశం ఘనంగా నిర్వహించారు.ఈశ్వరీయ విశ్వ విద్యాలయం అమలాపురం ఓంశాంతి కేంద్రం చే రవణం వీధి శివాలయం ఎదురుగా గత దశాబ్ద కాలంగా ఈ మెడిటేషన్ రిట్రీట్ సెంటర్ నిర్మాణం లో వుంది. సువిశాల ఈ భవనాన్ని శుక్రవారం బ్రహ్మ కుమారీస్ అంతా కలసి అట్టహాసంగా గృహప్రవేశం చేశారు.ఈ కార్యక్రమానికి బ్రహ్మ కుమారీస్ ఇంటర్నేషనల్ హెడ్ క్వార్టర్స్ మౌంట్ అభూ నుండి ఆ సంస్థ రూరల్ వింగ్ నేషనల్ కోఆర్డినేటర్ బి.కె.రాజు భాయ్ ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన భవనాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రహ్మ కుమారీస్ సంస్థ నెలకొల్పిన ఈ రిట్రీట్ సెంటర్ ద్వారా భవిష్యత్తు లో ఇక్కడి ప్రజలకు మానసిక ప్రశాంతత ను చేకూర్చే విధంగా కోనసీమ వ్యాప్తంగా మరిన్ని కార్యక్రమాలు అందుబాటులో కి వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోనల్ ఇంచార్జ్ బి.కె.సరోజ,



విజయనగరం జోనల్ ఇంచార్జ్ బి.కె.అన్నపూర్ణ, విశాఖ రీజనల్ నుండి బి.కె.శివలీల, బి.కె.సత్యవతి,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ఇంచార్జ్ బి.కె.రజని, కోనసీమ బ్రహ్మాకుమారీస్ ఇంచార్జ్ బి.కె.శ్రీదేవి, కాకినాడ ఇంచార్జ్ బి.కె.మీరా, బి.కె.స్వరూప తో పాటు అధిక సంఖ్యలో బ్రహ్మ కుమారీస్ పరివారం పాల్గొన్నారు.

## గోవుల కోసం జైన్ల సంఘం వితరణ

### రూ.30 వేల మందుల అందజేత

**కాకినాడ సిటీ, ఫిబ్రవరి 24,(ప్రభాతవార్త)** : లంపి స్కిన్ బారిన పడ్డ గోవులను ఆదుకునేందుకు జైన్ల సంఘం ముందుకు వచ్చింది. రూ 30 వేల విలువైన మందులను సమకూర్చింది. వాటిని శుక్రవారం నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావుకు ఆయన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ మాట్లాడుతూ లంపి స్కిన్ బారిన పడ్డ గోవుల కోసం గతంలో కూడా జైనుల సంఘ ప్రతినిధులు 30 వేల రూపాయలు విలువైన మందులను అందజేశా రన్నారు. ఇప్పుడు మరో 30 వేల విలువైన మందులు అందించి గోవులను సంరక్షించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. నగరంలోని పలు గోవులు లంపి




స్కిన్ వ్యాధి బారిన పడ్డ విషయం తెలుసుకున్న వెంటనే ప్రజారోగ్య విభాగం సమన్వయంతో పశు సంవర్ధక శాఖ దృష్టికి కూడా తీసుకువెళ్లి అవసరమైన చికిత్స అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. కొంతమంది సచివాలయ కార్యదర్శులు కూడా సుమారు 50 వేల రూపాయల సమకూర్చాలని చెప్పారు.

## బర్లపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదుచేయాలి

**కోరుకొండ ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)** దళితుల మనోభావాలు దెబ్బ తినే విధంగా దళితులు సుపారీలు తీసుకొని హత్యలకుపూనుకుంటున్నట్లు తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు బర్ల బాబురావు చేసిన ఆరోపణపై తక్షణమే చర్యలు తీసుకుని కేసు నమోదు చేయాలని రాజానగరం నియోజకవర్గ దళిత నాయకులు కోరుకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 మంది దళితులు మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ వద్ద నుండి సుఫారీ తీసుకుని తనను హత్య చేయడానికి కుట్రబూనారని ఆధారాలు ఉన్నట్లు ఆయన ఇచ్చిన ఫిర్యాదు



ప్రకారమే వారిని బయటపెట్టాలని సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు అవాస్తవం అయితే ఆయనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీకేసు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లం రత్నం, గండి విజయ్ కుమార్, కొయ్య సామ్యూల్, ధారా రాంబాబు, సత్యానందం, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నేడు ప్రత్యేక వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోవాలి

**గండేపల్లి ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)**: గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్ని గ్రామాలలో శనివారం స్పెషల్ డ్రైవ్ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతుందని డాక్టర్ సౌమ్య తెలిపారు. వ్యాక్సిన్ వేయించుకోని గర్భవతులకు, ఐదు సంవత్సరాలు లోపు పిల్లలందరికీ వ్యాక్సిన్ చేయబడును, ఈ కార్యక్రమాన్ని పిహెచ్ సి పరిధిలో గల అన్ని గ్రామాలలో తల్లిదండ్రులు, గర్భిణీ స్త్రీలు వినియోగించుకోవాలని గండేపల్లి ప్రాథమిక కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ ఐ. సౌమ్య తెలిపారు.గర్భిణీ స్త్రీలకు మొదటి డోసు టిటి రెండవ డోసు టిటి పిల్లలకు 6 వారాలకు మొదటి డోస్పెంటావాలెంట్,పోలియో చుక్కలు, రోటా వైరస్ వ్యాక్సిన్, నిమోనియా వ్యాక్సిన్, ఎఫ్ ఐ పి వి వ్యాక్సిన్ 10 వారాలకు రెండవ డోసు ఓపివి రోటా వైరస్,పెంటావేలెంట్ 14 వారాలకు మూడోవడోసు ఓపివి రోటా వైరస్ పెంటావాలేంట్ మరియు నిమోనియా రెండవ డోసు ఎఫ్ఐపివి రెండవ డోసు వేయబడును, 9 నెలలు పూర్తయిన వారికి మొదటి డోసు మీజిల్స్ రుబెల్లా వాక్సిన్, ఎఫ్ఐపివి మూడెవడోసు, నిమోనియా మూడోవడోసు, విటమిన్ ఏ ద్రావణం మొదటి డోసు వేయబడును 16 నుండి 24 నెలల పిల్లలకు మీజిల్సు రుబెల్లా రెండో డోసు, డిపిటి బూస్టర్ డోసు, పోలియో చుక్కలు బూస్టర్ డోసు, విటమిన్ ఏ ద్రావణం రెండో డోసు వేయబడునని తెలిపారు.

## సారా బట్టి పై జగ్గంపేట పోలీసులు దాడి

**జగ్గంపేట ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** : జగ్గంపేట మండలం నరేంద్ర పట్నం గ్రామ శివారున అటవీ ప్రాంతంలో రహస్యంగా సారా తయారు చేస్తున్నట్లు శుక్రవారం జగ్గంపేట ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ కు వచ్చిన సమాచారం మేరకు ఎస్సై విద్యాసాగర్ తమ సిబ్బందితో నరేంద్ర పట్నంలోని సారా బట్టి పై దాడులు నిర్వహించారు.

## గ్రాసిమ్ పరిశ్రమ విస్తరణ పై గ్రామాలలో అవగాహనా సదస్సులు

**బిక్కవోలు ప్రభాత వార్త పిబ్రవరి 24** : బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో వున్న గ్రాసిమ్ పరిశ్రమ విస్తరణ లో భాగంగా ఈ నెల 28వ తేదీన ప్రజాభిప్రాయ సేకరణ కోరుతూ పరిశ్రమల శాఖ బలభద్రపురం




హైస్కూల్ ప్రాంగణం లో సభ ఏర్పాటు చేస్తుంది. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలలో ప్రజలకు విస్తరణ పై గ్రాసిమ్ సంస్థ ప్రతినిధులు అవగాహనా సదస్సులు నిర్వహించి ప్రజలకు తమ విస్తరణ ద్వారా వచ్చే ఉత్పత్తులు, తాము తీసుకొనే చర్య లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లలో పాల్గొన్న స్థానిక ప్రజలు పరిశ్రమ లో తమ గ్రామస్తులకు ఉపాధి అవకాశాలు మరియు గ్రామాల అభివృద్ధి పెంపొందించాలని కోరారు. దీనిపై ప్రతినిధుల బృందం ఇక్కడ విషయం లు తమ యాజమాన్యం దృష్టికి తీసుకోని వెడతాం అని తెలిపారు. బలభద్రపురం, బాలవరం, దొంత మూరు, నల్లమిల్లి, సింగం పల్లి గ్రామాలలో ఈ సదస్సులు నిర్వహించడం జరిగింది.

## దివ్యాంగుల రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలలో యానాం విద్యార్థులకు ద్వితీయ స్థానం

**యానాం ఫిబ్రవరి 24,ప్రభాత వార్త** :యానాం నియోజకవర్గం యానాం రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలులో యానాం కి చెందిన ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ మానసిక దివ్యంగుల ప్రత్యేక పాఠశాల పిల్లలకు ద్వితీయ



సాధించారని చైల్డ్ కోఆర్డినేటర్ కే శ్రీనివాస్ తెలిపారు. బెంగళూరుకు చెందిన సేవా ఇన్ యాక్షన్ సంస్థ కాకినాడ ఉమా ఎడ్యుకేషనల్, టెక్నికల్ సొసైటీతో కలిసి రాష్ట్ర స్థాయిలో మానసిక దివ్యాంగులు, అంధులు, బధిరులు, దివ్యాంగులకు కాకినాడలోని స్మార్ట్ సిటీ ఫంక్షన్ హాలులో జరిగిన క్విజ్ పోటీలలో యానాం కి చెందిన ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ మానసిక దివ్యంగుల ప్రత్యేక పాఠశాలకు చెందిన సంగాడి యేసురాజు ,సెన్నాం శెట్టి సాయి విరాట్ ద్వితీయ స్థానంలో విజయం సాధించారు. వీరిని సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రెయ్య శ్రీనివాసరావు ,మాజీ సిడబ్ల్యుసి,జె జె బి మెంబెర్స్ ఉషారాణి, స్వరాజలక్ష్మి, బ్రమరభిక,పోలీస్ డిపార్ట్ మెంట్ నుండి లతా, పద్మ, జానకిరామ్, పవన్ ,ప్రభాకర్ మరియు ఐసిడిఎస్ సిబ్బంది వారిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మానసిక దివ్యాంగుల పాఠశాలను నిర్వహిస్తున్న ఎస్. పి.రెడ్డి సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ కో.ఆర్డినెటర్ కె.శ్రీనివాస్ ,సిబ్బంది తాతారావు ,కె.దేవి శ్రీదేవి.నూకరత్నం, విజయలక్ష్మి,గీత, పవన్, ప్రత్యేక ఉపాధ్యాయులు ఎమ్. సుశీల,అర్. లావణ్య,కె.మహేశ్వరి, డి.వీరవేణి దివ్యాంగులు పిల్లలతో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో మహా సంకల్పయాత్ర

**అమలాపురం రూరల్, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త)**: జనసేన పార్టీ అమలాపురం రూరల్ మండల అధ్యక్షులు లింగోలు పండు ఆధ్వర్యంలో చేస్తున్న మహా సంకల్ప యాత్ర ఐదవ రోజు శుక్రవారం కామన



గరువు గ్రామ పరిధిలో సాగింది. బాలయోగి కాలనీలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. పార్టీ క్రియాశీలక సభ్యత్వాలపై వివరించారు. అంతే కాకుండా పలువురు చేత సభ్యత్వాలను నమో చేయించారు. డ్రైన్లు, రోడ్లు తదితర సమస్యలను జనసేన పార్టీ దృష్టికి పలువురు మహిళలు తీసుకువచ్చారు. సమస్యలు పరిష్కారానికి జనసేన పార్టీ తరఫున కృషి చేస్తామని ఆ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు లింగోలు పండు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొప్పుల నాగ మానస, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి బట్టు పండు, కౌన్సిలర్ పడాల నానాజీ, నాయకులు నల్లా వెంకటేశ్వరావు, వాకపల్లి వెంకటేశ్వరావు, నిమ్మకాయల రాజేష్, అల్లాడ రవి, సాధనాల మురళి, నల్లా చిన్న , నందుల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా గుమ్మిలేరు గ్రామాభివృద్ధి

### జేసి జ్ఞానచంద్ ప్రశంస

**రాజమహేంద్రవరం ఫిబ్రవరి 24, ప్రభాత వార్త బ్యూరో** : ఆలమూరుబీ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం గుమ్మిలేరు గ్రామ అభివృద్ధి ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్



జ్ఞానచంద్ అన్నారు. గుమ్మిలేరులో శుక్రవారం భూ రీ సర్వే పనులను పరిశీలించడానికి విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో సర్పంచ్ గుణ్ణం రాంబాబు పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించి స్వయంగా చూపించారు. దీంతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అభివృద్ధిలో ఈ గ్రామం ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు. గ్రామానికి విచ్చేసిన జెసి జ్ఞానచంద్ ను శాలువాతో సత్కరించి మొక్కను అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఆర్డిఓ ముక్కంటి, విఆర్ఓ అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



# లక్ష్యాన్నే వ్యాపార అవకాశంగా..

ప్యాకింగ్ దగ్గర్నుంచి స్టోరేజీ దాకా.. ఒక్కసారి ప్లాస్టిక్ లేని ప్రపంచాన్ని ఊహించుకోండి. కష్టంగా ఉంటుంది కదూ..! మరి, అంతగా మన జీవితాల్లో భాగమైందీ ప్లాస్టిక్. దీనివల్ల ఏటా 300 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు వెలువడుతున్నా యని, ఇవి ప్రపంచ జనాభా బరువుకు దాదాపు సమానమని గణాంకాలు చెబుతున్నాయి. ఈ కాలుష్యం వల్ల వాతావరణమే కాదు. మనతో పాటు మన చుట్టూ ఉండే ఇతర జీవుల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా మారుతోంది. అందుకే ఈ ప్లాస్టిక్ భూతాన్ని సమూలంగా నిర్మూలించాలని కంకణం కట్టుకున్నారు హైదరా బాద్‌కు చెందిన ప్రతిభా భారతి. తన లక్ష్యాన్నే వ్యాపార అవకాశంగా మలుచుకుని 'నేచర్స్ బయోప్లాస్టిక్' సంస్థను నెలకొల్పారు. ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయంగా ఉండే వివిధ రకాల వస్తువుల్ని ఉత్పత్తి చేస్తున్నారు. చేయి చేయి కలిపితేనే సుస్థిరాభివృద్ధి సాధ్యమన్నట్లు.. ప్రతి ఒక్కరికీ పార్యావరణ స్పృహ ఉంటేనే ప్లాస్టిక్‌ని పూర్తిగా నిర్మూలించ గలమంటోన్న భారతి. తన ఆశయం, వ్యాపార ప్రయాణం గురించి తెలుసుకుందాం..

నేను పుట్టి పెరిగిందంతా కరీంనగర్ జిల్లా రామగుండంలోనే! ఇంటర్మీడియట్ దాకా అక్కడే చదివా. హైదరాబాద్‌లో ఫైనాన్స్ విభాగంలో ఎంబిఏ పూర్తిచేశాక. 14 ఏళ్లపాటు సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేశాను. ఉద్యోగంలో ఉన్నానన్న మాటే కానీ.. నా మనసంతా వ్యాపారం పైనే ఉండేది. దీనికి తోడు నాన్న ప్రోత్సాహం కూడా తోడైంది. ఈ మక్కువే నేను ఉద్యోగం వదులుకొని వ్యాపారంలోకి వచ్చేందుకు పురికొల్పింది.

**జనపనార వద్దనుకొని...** ఏ వ్యాపారం చేసినా అది పర్యావరణహితంగా ఉండాలన్న ఒక స్పష్టమైన అవగాహనైతే నాకు ముందు నుంచే ఉంది. ఇలా ఆలోచిస్తున్న క్రమంలోనే ప్లాస్టిక్‌కి పూర్తి ప్రత్యామ్నాయంగా ఉండేలా వివిధ రకాల ఉత్పత్తుల్ని తయారుచేసి మార్కెట్లోకి తీసుకురావాలనుకున్నా. ఇందుకోసం ముందుగా జనపనార గురించి ఆలోచించా. కానీ అది చాలా ఖరీదైంది. కాబట్టి ప్లాస్టిక్‌కి పూర్తి ప్రత్యామ్నాయంగా ఉంటూనే.. అందరికీ అందుబాటు ధరల్లో ఉండే వస్తువుల్ని తయారుచేయాలనుకున్నా. ఈ క్రమంలోనే బయోప్లాస్టిక్స్ పై పరిశోధనలు మొదలుపెట్టా. స్పెయిన్, పోర్చుగల్.. వంటి దేశాల్లో ఉన్న ఇలాంటి పద్ధతులపై ప్రత్యక్షంగా అధ్యయనం చేశా. పర్యావరణానికి సంబంధించిన ఎన్నో పుస్తకాలు కూడా చదివా. దీనికి సంబంధించిన అవగాహన పెంచుకున్న తర్వాత 'నేచర్స్ బయోప్లాస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థను నెలకొల్పాను. ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయంగా పర్యావరణహితమైన ఉత్పత్తులు తయారుచేయడమే మా సంస్థ ముఖ్యోద్దేశం.

**ప్యాకింగ్ టు గార్బేజ్....** ప్రస్తుతం క్యారీబ్యాగ్స్, పౌచెస్, గార్బేజ్ బ్యాగ్స్, బిన్ లైనర్స్, టెక్స్‌టైల్ ప్యాకింగ్, షాపింగ్ బ్యాగ్స్, అగ్రికల్చర్ మల్చ్ (పంట పొలాల్లో ఉపయోగించే షీట్), వంట




పాత్రలు.. వంటి విభిన్న రకాల ఎకో-ఫ్రెండ్లీ ఉత్పత్తులు మా వద్ద తయారవుతున్నాయి. మొక్కజొన్న, బంగాళాదుంప స్టార్చ్‌లే ప్రధాన ముడిసరుకులుగా, ఎక్స్‌ట్రూడర్ మెషీన్ సహాయంతో వీటన్నింటినీ తయారుచేస్తున్నాం. అయితే 2019లో కొవిడ్ మా సంస్థ కార్యకలాపాలకు అడ్డుపడింది. ఆ సమయంలో అనుమతుల కోసం చాలా కష్టపడాల్సి వచ్చింది. అయినా వెనుకంజ వేయకుండా.. ఫుడ్ ప్యాకింగ్, కొరియర్ ప్యాకింగ్ కోసం మా ఉత్పత్తుల్ని కొన్ని సంస్థలకు ఉచితంగా అందించాం. అయితే దీనివల్ల ఒక రకంగా మాకు మంచే జరిగిందని చెప్పాలి. మా ఉత్పత్తుల్లో నాణ్యతే కొవిడ్ తర్వాత మాకు డిమాండ్ క్రమంగా పెరిగేలా చేసింది. ప్రస్తుతం తెలంగాణ నుంచే కాకుండా దేశవ్యాప్తంగా మాకు ఆర్డర్లొస్తున్నాయి. ముఖ్యంగా.. ఫార్మా, ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థలు, నాబార్డ్, స్థానిక హోటల్స్‌కు కావాల్సిన ఉత్పత్తుల్ని అందించడమే కాకుండా.. ఎమ్మెన్సీలకూ ఎక్కువ మొత్తంలో గార్బేజ్ బ్యాగ్స్‌ని సరఫరా చేస్తున్నాం. ఆ మధ్య నైజీరియాకు ప్లాంట్ బ్యాగ్స్ ఎగుమతి చేశాం. తాజాగా యూఎస్ నుంచీ క్యారీబ్యాగ్స్ ఆర్డర్ అందుకున్నాం.

**నాణ్యతే మా ప్లస్ పాయింట్...** మా వద్ద తయారయ్యే ఉత్పత్తులను దాదాపు ఆరు నెలల పాటు వాడుకోవచ్చు. ఈ క్రమంలో ఆర్డర్లను బట్టి అవసరం ఉన్నంత మేరకే వీటిని ఉత్పత్తి చేస్తున్నాం. మేం పాటించే నాణ్యతా ప్రమాణాలే తక్కువ సమయంలోనే మాకు ఆదరణ పెరిగేలా చేశాయని చెప్పచ్చు. వీటి ప్రామాణికంగానే రాష్ట్ర, కేంద్ర కాలుష్య నియంత్రణ మండళ్ల నుంచి సర్టిఫికేషన్లు లభించాయి. తెలంగాణ ప్రభుత్వం నుంచి ఇటీవలే టిఎస్ఐసి అవార్డూ అందుకున్నాం. జాతీయ స్థాయిలో అందించే 'అటల్ ఇన్నొవేషన్ అవార్డు' మాకు దక్కింది. ఇక మెషినరీకి సంబంధించిన గైడెన్స్ విషయంలో వీ-హబ్ అందించిన సహాయ సహకారాల్ని మరువలేం. మా ఉత్పత్తుల్ని బయో ఏషియా సదస్సు, వివిధ రకాల ఎగ్జిబిషన్లు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కమ్యూనిటీల్లో ప్రదర్శించాం. తద్వారా పర్యావరణ పరిరక్షణ, వాతావరణ కాలుష్యం.. వంటి అంశాలపై అవగాహన తెచ్చే ప్రయత్నం చేశాం. ఇక భవిష్యత్తులో పర్యావరణహితమైన కప్స్, స్ట్రాలు, ప్లేట్లు, డబ్బాలు.. వంటి వాటిని కూడా ఉత్పత్తి చేస్తూ మరింతమంది మహిళలకు ఉపాధి కల్పించాలని ఆశిస్తున్నా.

**అది అందరి బాధ్యత....** కొన్ని సమస్యలు సమూలంగా అంతం కావాలంటే సమిష్టి కృషి అవసరమవుతుంది. ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలించాలన్నా ఇదే సూత్రం వర్తిస్తుంది. ఈ క్రమంలో ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తూనే.. పర్యావరణహిత వస్తువుల వినియోగం క్రమంగా పెంచుకోగలిగితేనే ఇది సాధ్యమవుతుంది. అయితే మంచి చెప్పినా, చేసినా సమాజం నుంచి విమర్శలు తప్పవు. ప్లాస్టిక్‌పై యుద్ధం ప్రకటించాక నాకూ ఇలాంటి సవాళ్లెన్నో ఎదురయ్యాయి. అలాగని భయపడి అక్కడే ఆగిపోతే మనల్ని మన నిరూపించుకోలేం. అందుకే మనపైన మనకు నమ్మకంతో ముందుకు సాగాలి. మొదలుపెట్టిన ఏ పనైనా దశల వారీగా విభజించుకొని.. ఒక ప్రణాళిక ప్రకారం చేసుకోగలిగితే ఒత్తిడీ ఉండదు. అనుకున్న సమయంలో లక్ష్యాన్నీ చేరుకోగలుగుతాం. ❑

# కమలాల సోకు !

**విరివిగా దొరికే కమలాపండు ఆరోగ్యాన్ని పరిరక్షిస్తే, తొక్కలు చర్మ సౌందర్యాన్ని పెంచుతాయంటున్నారు నిపుణులు.**



కమలా తొక్కలను చిన్న ముక్కలుగా తరిగి ఎండలో ఆరబెట్టాలి. వాటిని ఒక గాజు గిన్నెలో వేసి, మూడు విటమిన్ ఇ క్యాప్సుల్స్‌ని కత్తిరించి ఆ నూనె వేసుకోవాలి. ఆపై రెండు చెంచాల గులాబీ నీరు, అరచెంచా గ్లిసరిన్ వేసి మూతపెట్టి ఎనిమిది గంటలు నాననివ్వాలి. ఈ ముక్కలను మిక్సీలో మెత్తగా చేసి వడకట్టగా వచ్చిన మిశ్రమాన్ని.. ఆరు చెంచాలు తీసుకోవాలి. దీనికి చెంచా కలబంద గుజ్జు కలిపి బాగా కలపాలి. ఇలా తయారైన సీరంను పొడిగా ఉన్న గాజుసీసాలో నింపి ఫ్రిజ్‌లో భద్రపరుచుకొంటే చాన్నాళ్లు నిల్వ ఉంటుంది. మేకప్ వేసే ముందు అరచేతిలో రెండుమూడు చుక్కల సీరంను ముఖమంతా మృదువుగా రాసి ఆరనిచ్చి, ఆ తర్వాత క్రీం రాసుకోవాలి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. రసాయనాలు, మురికి ప్రభావం చర్మంపై పడకుండా పరిరక్షిస్తుంది. మచ్చలను దూరం చేస్తుంది. ఈ సీరంలోని సి విటమిన్ చర్మానికి కొలాజెన్‌ను అందించి మృదువుగా చేస్తుంది.

**పొడితో...** కమలాపండు తొక్కలను ఎండలో ఆరనిచ్చి పొడి చేసి మెత్తని వస్త్రంలో జల్లించాలి. ఈ పొడిని భద్రపరుచుకుంటే నాలుగైదు నెలలు నిల్వ ఉంటుంది. చెంచా పొడికి రెండు చెంచాల పెరుగు కలిపి ముఖానికి రాసి 20 నిమిషాలు ఆరనిచ్చి కడిగేయాలి. తక్కువ సమయంలో మెరిసిపోడానికి ఈ ప్యాక్ ఉపయోగపడుతుంది.

- చెంచా పొడికి చిటికెడు పసుపు, చెంచా తేనె కలిపిన మిశ్రమాన్ని ముఖానికి, మెడకూ రాసి పది నిమిషాలు ఆరనిచ్చి కడిగినా చాలు. మొండి మచ్చలు దూరమవుతాయి.
- చెంచా చొప్పున నారింజ పొడి, గంధం పొడి తీసుకొని దానికి రెండు చుక్కల నిమ్మరసం, రెండు చెంచాల గులాబీ నీళు ఓల కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికీ, మెడకు రాసి అయిదు నిమిషాల తర్వాత కడిగితే ముఖం మెరిసిపోతుంది. చర్మంలోని మురికిని బయటకు పంపి మొటిమలు రాకుండా కాపాడుతుంది. జిడ్డు చర్మం ఉన్నవారు చెంచా పొడికి.. కొద్దిగా ముల్తానీమట్టి, సరిపడా గులాబీ నీరు కలిపి ముఖానికి రాసి ఆరాక కడిగితే చాలు. బ్లాక్‌హెడ్స్ ఉండవు. ❑


ఆరోగ్య భాగ్యం

# ఎడినాయిడ్స్



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

ప్రతి ఒక్కరికి పుట్టినప్పటి నుంచి ముక్కువెనుక గొంతుపై భాగంలో, టాన్సిల్స్‌పై, అంగిలివెనుక భాగంలో లింఫాయిడ్ కణజాలం ఉంటుంది. దీన్నే ఫారింజియల్ టాన్సిల్, లేదా నాసో ఫారింజియల్ టాన్సిల్ అంటారు. ఇమ్యూన్ సిస్టమ్ డెవలంప్‌మెంట్‌కి ఇవి చాలా అవసరం. ఇవి చిన్న బీన్ ఆకారంలో ఉండి లింఫోసైట్స్, ప్రోటీన్లు, లవణాలు, నీరు, తెల్ల రక్త కణాల్ని కల్గి ఉంటాయి. ఈ శోష రస గ్రంథి, అనారోగ్యంతో పోరాడే శరీర సామర్థ్యానికి ఉపయోగపడతాయి. ఎడినాయిడ్స్ 5-6 సంవత్సరాల వరకు పెరిగి యుక్త వయస్సు రాగానే అంతరించిపోతాయి. ఇది గ్రీకు పదాలైన అడోస్, ఇడోస్ నుండి వచ్చింది. 1661లో కన్‌రాడ్ విక్టర్ స్కైనైడర్ మొదట పిల్లల్లో ఈ వ్యాధిని గుర్తిస్తే, 1868లో విల్హెల్మ్ మేయర్ ఎడినాయిస్ గురించి



అందరికీ తెలియచేశాడు. ఇవి తరుచుగా ఇన్ఫెక్షన్స్ రాకుండా అడ్డుకున్నప్పుడు వాటి పరిమాణం పెరుగుతుంది. ఆరోగ్యంగా ఉన్నప్పుడు తిరిగి సాధారణ స్థితికి వస్తాయి.

**రకాలు..** వ్యాధి తీవ్రతను బట్టి రెండు రకాలు.

1. ఎడినాయిడైటిస్-ఇది ఎడినాయిడ్స్‌కి వచ్చే వాపు. దీన్నే ఎడినాయిడైషన్ అని కూడా అంటారు. 2. ఎడినాయిడ్ హైపర్ ట్రోఫీ దీర్ఘకాలం ఎడినాడ్స్ పరిమాణం పెరిగి పిల్లల ముఖాకృతి సన్నగా, పొడవుగా అంగిలి ఎత్తుగా, ముక్కు రంధ్రాలు వెడల్పుగా మారుతుంది. దీన్నే ఎడినాయిడ్ ఫేసెస్ లేదా లాంగ్ ఫేస్ సింగ్రోమ్ అంటారు. దీన్నేడెంటో ఫేషియల్ పెరుగుదల అంటారు. ఇవి తరుచుగా వచ్చే ఇన్ఫెక్షన్స్‌ని ఫిల్టర్ చేయలేక తెల్ల రక్తకణాలు నిర్వీరం కావడం వల్ల ఎడినాయిడ్స్ ఉబ్బడం వల్ల జరుగుతుంది.

**కారణాలు :** పుట్టుకతోనే కొందరికి పెద్దసైజ్‌లో లేదా హైపర్‌ట్రోఫీ ఎడినాయిడ్స్ ఉండడం. ఇన్ఫెక్షన్స్-స్టెఫ్టోకాకస్ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్, రైనో వైరస్, ఇబి వైరస్, ఎడినో వైరస్, హెచ్.ఐ.వి. వైరస్ ముఖ్యమైనవి. ఎలర్జీస్, ముక్కు, గొంతు వ్యాధులు. ఎడినాయిడ్స్‌కి గాయం అవ్వడం, కాన్పు సమయంలో గాయాలు కావడం, ఫుడ్ ఎలర్జీ ఉన్నప్పుడు గ్రుడ్లు, పాలు పాల ఉత్పత్తులు సరిపడక ఎడినాయిడైటిస్ రావచ్చు. అరుదుగా పిల్లలు పెరిగేకొద్ది ఎడినాయిడ్స్ వాటంతటవే సరిగా తగ్గకపోవడం. అరుదుగా ఆపరేషన్ చేసిన తర్వాత మళ్లీ ఎడినాయిడ్ ప్రాబ్లమ్ వచ్చే అవకాశం ఉంది. ❑

# అందమైన సిల్క్ చీరెలు

మనం ధరించే దుస్తులకు మనకు అందాన్నే కాదు హుందా తనాన్ని కూడా తెచ్చిపెడతాయి. అందుకే వాటి ఎంపిక విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసు కుంటాం. ఇక చీర గురించి ప్రత్యేకంగా చెప్పు కోవల్సిన అవసరం లేదు. ఎన్ని మోడ్రన్ డ్రెస్సులు వచ్చినా చీరకట్టులో ఉండే అందమే వేరు. అయితే అది కట్టుకునే తీరును బట్టి కూడా ఉంటుంది. కొన్ని రకాల చీరలు కట్టుకుంటే మనం ఎంత బొద్దుగా ఉన్నా స్లిమ్‌గా కనిపిస్తారు. అందుకే కాస్త బొద్దుగా ఉండే వారు సిల్క్ చీరలకు ప్రాధాన్యం ఇస్తారు. అలాంటి అందమైన సిల్క్ చీరలు కొన్ని మీ కోసం.. ❑









**చెలి చిట్కా**

దుంప కూరలు ఉడికించిన నీటిలో వెండి పట్టీలు ఉంచి బ్రష్‌తో రుద్దితే తళతళలాడతాయి.



# బ్లాక్ టీ ఆరోగ్యానికి మేటి !

ఘాటైన రుచీ, వాసన కలిగి ఉండే బ్లాక్‌టీలో ప్రయోజనాలెన్నో. కామెల్లియా సినెసిస్ అనే మొక్క ఆకుల పొడిద్వారా దీన్ని తయారు చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో దీన్నే రెండ్‌టీగానూ పిలుస్తారు.



- మధుమేహం, గుండె జబ్బుల, పిసిఓడి వంటి అన్నింటికీ మూల కారణం అధికబరువే. రోజూ ఓ కప్పు బ్లాక్ టీ తాగితే.. ఈ సమస్యకు పరిష్కారం దొరికినట్లే అంటున్నాయి అధ్యయనాలు. ఎందుకంటే బ్లాక్ టీ పేగుల్లోని బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీనివల్ల జీర్ణక్రియ సక్రమంగా జరిగి ఆరోగ్యకరంగా బరువు తగ్గే వీలుంటుంది. బ్లాక్ టీలోని పాలీఫినాల్స్ మెటబాలిజం పెరగడానికి కారణమయ్యే బ్యాక్టీరియాను వృద్ధి చేస్తాయి. క్యాన్సర్ కణతులు పెరగకుండానూ నిరోధిస్తాయి. కొవ్వు, కెలోరీలు, సోడియం తక్కువగా ఉండటం వల్ల శరీరంలో అదనపు కెలోరీలూ పేరుకోవు.
- బ్లాక్ టీలో కేంప్ ఫెరాల్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది రొమ్ము క్యాన్సర్‌ని అడ్డుకోవడంలో సమర్థంగా పనిచేస్తుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీరాడికల్స్‌ని దూరం చేస్తాయి. కొత్త కణాల అభివృద్ధికి తోడ్పడతాయి. అలానే టానిన్లు.. పేగులకు సంబంధించిన సమస్యలను నియంత్రిస్తాయి.
- బ్లాక్‌టీలో ఫైటో న్యూట్రియంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరంలోని టాక్సిన్లను వెలుపలకు పంపుతాయి. అలానే ట్రైగ్లిజరాయిడ్ల సంఖ్యనూ తగ్గిస్తాయి. మధుమేహం, రక్తపోటు నియంత్రణకు ఈ టీ చక్కగా పని చేస్తుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగానూ ఉంటుంది. ఈ బ్లాక్ టీని రోజూ తాగడం వల్ల ఒత్తిడి అదుపులో ఉంటుంది. ❑

# ఆపదమొక్కులవాడు

**అఖిలాండ** కోటి బ్రహ్మాండనాయకుడు. ఆపద మొక్కులవాడు అయిన శ్రీనివాసుడు కలియుగంలో ప్రత్యక్ష దైవంగా పూజలందుకుంటున్నాడు. ఈ బ్రహ్మాండంలో వేంకటాద్రికి సమానమైన పుణ్యక్షేత్రం లేదు. అలాగే శ్రీ వేంకటేశ్వరుడి సాటిరాగల దేవుడు భూతకాలంలో లేదు. ఇక భవిష్యత్తులోనూ ఉండబోడు. వేంకటేశ్వరుడు అనగానే ఆ స్వామి కొలువు తీరిన ఏడు కొండలు, తిరుమల క్షేత్రమే గుర్తుకువస్తాయి. జీవితంలో ఒక్కసారైనా తిరుమల క్షేత్రాన్ని దర్శించుకోవాలని, శ్రీవారిని కన్నులారా చూడాలని అనుకోని భక్తులు ఉండరు.



ఎంతో దూరం నుండి ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి తిరుమల క్షేత్రాన్ని చేరుకొని గంటల తరబడి వేచి ఉండి. స్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు కేవలం కొన్ని క్షణాలు మాత్రమే ఆ స్వామి దివ్య మనోహర రూపాన్ని దర్శించుకునే భాగ్యం కలుగుతుంది. మానసిక ప్రశాంతతను ప్రసాదించే శ్రీ వేంకటేశ్వరస్వామి దివ్య రూపాన్ని దర్శించి దివ్యానుభూతులు పొందవచ్చు. అనుక్షణం తనను నమ్మి కొలిచిన భక్తుల వెంట ఉండి కంటికి రెప్పలా కాపాడే దేవుడుగా ఆరాధనందుకుంటున్నాడు. అద్భుతమైన రూపంతో భక్తులకు నాయనానందాన్ని కలుగజేస్తున్నాడు. దేశం నలుమూలల నుంచి భక్తులను తన వద్దకు రిప్పించుకునే దేవ దేవుడు శ్రీనివాసుడు. కలల పందిరి అయిన శ్రీ వేంకటేశ్వరుడు కొలువు దీరిన బంగారు గడప దివ్యస్థలి తిరుమల కొండ. స్వామిని దర్శించిన భక్తులు దివ్యానుభూతినిపొందుతూ ప్రశాంత వదనంతో తిరిఉగు ప్రయణమవుతారు.

- కె. నాగేంద్ర

ఆధ్యాత్మికం



# ఎక్కువగా ఆలోచిస్తున్నారేమో..

**కొంత మంది అమ్మాయిలు ప్రతికూల ఆలోచనలు ఎక్కువ. ప్రతి విషయాన్నీ తరచి తరచి చూస్తారు. . చెడు జరుగుతుందేమోనని భయపడుతూరు. దీంతో నిత్యం ఒత్తిడికి గురవుతూ ఆందోళన చెందుతుంటుంది. ఈ అలవాటును దూరంగా తరిమేయొచ్చు అంటున్నారు నిపుణులు.**

**మార్చాలి..** కుటుంబ సభ్యులు ఎవరికైనా అనుకోని ఆపద ముంచుకొస్తుందేమో, పిల్లలు ఆడుకోవడానికి బయటికి వెళ్లినప్పుడు కింద పడిపోతారేమో.. వంటివన్నీ ప్రతికూల ఆలోచనలే. ఇటువంటప్పుడు వెంటనే మనసు మార్గాన్ని మరల్చ డానికి ప్రయత్నించాలి. ఆసక్తి ఉన్న దాని మీద మనసు కేంద్రీకరించి ఆ వైపు అడుగువేయాలి. నచ్చినవి వండటం, ఇష్టమైన పుస్తకాలు చదవడం, నచ్చిన పాటలు వినడం, బొమ్మ లేయడం లేదా తోటపని వంటివాటితో మనసు మార్గాన్ని మార్చొచ్చు. అప్పటికీ అవే ఆలోచనలొస్తుంటే స్నేహితులు, శ్రేయా భిలాషులెవరికైనా ఫోన్ చేసి మాట్లాడటం మంచిది. కారణం లేకుండా వచ్చే ఆలోచనలను అరికట్టడానికి ప్రయత్నిస్తే ఫలితం దక్కుతుంది.

**పుస్తకంలో...** వ్యతిరేక ఆలోచనలు వచ్చినప్పుడు ఏ అంశానికి సంబంధించి భయం, బాధ కలుగుతున్నాయో పుస్తకంలో పొందుపరచాలి. అలా ప్రతికూల ఆలోచనలొచ్చిన ప్రతిసారీ రాస్తుండాలి. ఆ తర్వాత వాటిని చదువుతుండాలి. అనుకున్నట్లుగా బాధాకరమైన సంఘటనలు చోటుచేసుకోనప్పుడు ఎందుకిలా జరుగుతోందని ఆలోచించాలి. మన ఆలోచనాతీరులో ఉండే అసహజత్వం క్రమేపీ మనసుకు అర్థమవుతుంది. కొంతకాలానికి ఈ అలవాటు దూరమవుతుంది. అలాగే కాసేపు పిల్లలతో సమయాన్ని గడిపినా కులాసాగా ఉంటుంది.

**ఆలోచనను...** మనసులో ప్రతికూల ఆలోచనలొచ్చినప్పుడు గతంలో కూడా అలా అనిపించిన సందర్భాన్ని గుర్తుకు తెచ్చుకోవాలి. దానివల్ల ఊహించిన ప్రమాదమేదీ చోటుచేసుకోలేదు కదా అనుకోవాలి. అటువంటప్పుడు మళ్లీ అలాగే నెగెటివ్‌గా అనుకోవడం సరికాదని మనకు మనమే నచ్చజెప్పుకోవాలి. క్రమేపీ ఆ అలవాటును మానుకోవడానికి చేసే స్వీయ ప్రయత్నం మంచి ఫలితాన్నిస్తుంది. లేదంటే మానసిక నిపుణులను సంప్రదించడం మంచిది. ❑

## రచనలకు ఆహ్వానం

మార్చినెల 8వ తేదీన 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సందర్భంగా మహిళల సమస్యలు, వాటి పరిష్కారాలు, మహిళలు సాధిస్తున్న విజయాలు, ప్రస్తుత మహిళల స్థితిగతులపై వ్యాసాలు రాసి పంపించగలరు. పేపర్‌కు ఒకసైడు మాత్రమే, నాలుగు పేజీలకు మించకుండా రాయగలరు. వీటిని 'చెలి'పేజీలో ప్రచురిస్తాం.

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్ : cheli@vaartha.com

# పాక్ అఫ్ఘాన్ తోర్ఖామ్ సరిహద్దుమూసివేత
## వందలాదిగా నిలిచిపోయిన రవాణా ట్రక్కులు



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 24:** పాకిస్థాన్ అఫ్ఘనిస్తాన్ దేశాలమధ్య పరిహద్దుగా ఉన్న తోర్ఖామ్ చెక్‌పోస్టును గడచిన ఐదు రోజులుగా మూసివేయడంతో ఎగుమతిదారులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. సరిహద్దు వివాదాల ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్థాన్ గడచిన ఐదురోజులుగా ఈ చెక్‌పోస్టును మూసివేసింది. దీనితో సుమారు ఏడువేలకుపైగా ట్రక్కులు అఫ్ఘన్‌సరిహద్దు మీదుగా వెళ్లలేక నిలిచిపోయాయి. ఫలితంగా కోడిగుడ్లు, ఇతర పౌల్ట్రీ ఉత్పత్తులతోపాటు పండ్ల రసాలు, కూరగాయలు, పండ్లు వంటివి మొత్తం ట్రక్కుల్లోనే నిలిచిపోవడంతో ఇవన్నీ కూడా చెడిపోయే ప్రమాదం ఉందని ఎగుమతిదారుల సమాఖ్య ఆరోపిస్తోంది. పాకిస్థాన్‌ప్రభుత్వం సరిహద్దు క్రాస్‌పాయింట్‌ను మూసివేయడంవల్లనే ఉత్పత్తుల రవాణాకు తీవ్ర ఆటంకం ఏర్పడిందని వాణిజ్య వర్తకసంఘాలు ఆరోపించాయి. ఒపక్క అఫ్ఘన్ వైపున ఉన్న సరిహద్దు పాయింట్‌ను ప్రారంభించినా పాకిస్థాన్ అధికారులు మాత్రం తమవైపు క్రాస్‌పాయింట్‌ను ప్రారంభిం చలేదని వర్తకలు ఆరోపిస్తున్నారు. రెండుదేశాలమధ్య ఒకపర్యాయం చర్చలు జరిగిన తర్వాతమాత్రమే ప్రారం భించ నున్నట్లు అదికారులు చెపుతు న్నారు. ఇస్షాద్ మమంద్ మాట్లా డుతూ అఫ్ఘన్‌వైపునుంచి మాకు ఎలాంటి సమాచారం లేదని, వారివైపు సరిహద్దును ఎందుకు మూసివేసారన్నది చెప్పడంలేదని అన్నారు. ఆదివారం మూసివేసిన చెక్‌పోస్టు మళ్లీ ఎందుకు తిరిగి తెరిచారు వీటివెనుక కారణాలను కూడా తెలియేయాల్సి ఉంద న్నారు. సరిహద్దుప్రోటోకాల్ ప్రకారం రెండువైపులా సమావేశం జరిగిన తర్వాత మాత్రమే ఎలాంటి చర్యలయినా చేపట్టాల్సి ఉంది. అయితే ఏకపక్షంగా అఫ్ఘన్ తమ సరిహద్దుమూసివేసి మళ్లీ తెరుస్తున్నారని పాక్ ఆరోపిస్తోంది. భవిష్యత్తులోకూడా పరస్పరం ఆమో దయోగ్యమైన ఒక నిర్ణయానికి రావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తోర్ఖాం సరిహద్దును ప్రారంబి స్తున్నారన్న సమాచారంతో వందలాదిమంది అఫ్ఘన్ జాతీయులు మహిళలు చిన్నపిల్లలతో భారీ సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. కానీ తీరా తెరవడం లేదని తెలిసి ఎంతో నిరాశకు గురయ్యారు. ప్రస్తుతం అఫ్ఘనిస్తాన్‌లో ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. గోదాముల్లోనే తాత్కాలిక వసతులు ఏర్పాటుచేసుకుంటున్నారు. బ్రిటిష్ కాలం నాటి రైల్వే సొరంగాల్లో మరికొందరు తలదాచుకుంటున్నారు. ఎలాంటి వసతులు లేవు. స్థానిక స్వచ్ఛంద సంస్థ వారికి ఆహారం, దుస్తులు, మందులు ఇస్తోంది. ఇలాంటి వాతావరణంలో మహిళలు పూర్తి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుదీర్ఘ కాలంపాటు అత్యంత రద్దీ అయిన ఈ సరిహద్దును మూసివేయడంవల్ల ద్వైపాక్షిక వాణిజ్యానికి గండిపడుతోంది. వందలాదిగా లోడ్ అయిన ట్రక్కులు రెండువైపులా నిలిచిపోయాయి. చికెన్; చేపల డీలర్లు మాట్లాడుతూ తమ లారీలను తాము వెనక్కి పెషావర్‌కు తీసుకుపోయామని, ఈ జాప్యం వల్ల అవిచెడిపోయేప్రమాదం ఉందన్నారు. కూరగాయలు, తాజా పండ్లు, బియ్యం, చక్కెర ఇతర ఉత్పత్తులు ఉన్న ట్రక్కులు రోడ్ పక్కనే నిలిపివేసారు. షాగాయ్ సరిహద్దు పాయింట్‌నుంచి 20 కిలోమీటర్లమేర ట్రక్కులునిలిచిపోయాయని చెపుతున్నారు. అఫ్ఘన్ రాజధాని కాబూల్‌కు డెలివరీ చేయాల్సిన ఉత్పత్తులు రవాణా ఆటంకంతో విపరీత జాప్యం జరిగిన తమకు ఎంతో నష్టం వాటిల్లుతున్నదని ట్రక్కు యజమానులు చెపుతున్నారు. కొందరయితే ట్రక్కుల్లోని ఉత్పత్తులను దోపిడీచేసుకుని తరలించుకు పోతున్నారని, తామేమీ చేయలేకపోతున్నట్లు వాపోయారు. గడచిన ఐదురోజులుగా నిలిచిపోవడంవల్ల, సరిహద్దును మూసివేయడంవల్ల రెండువైపులా వ్యాపారులకు సుమారు ఐదొందల కోట్లు నష్టం వచ్చి ఉంటుందని కస్టమ్స్ ఏజెంట్, కోల్ డీలర్ ఇబ్లాన్ ఆలీ చెప్పారు. ఇలాంటి సమస్యలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని దెబ్బ తీస్తాయని ఆయన అన్నారు.

# ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడిగా భారతీయుడు



## మాస్టర్‌కార్డ్ అజయ్‌బంగా నియామకం
## నామినేట్ చేసిన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** భారతీయుల ఖ్యాతి ఖండాంతరాలు దాటింది. ప్రపంచంలోనే మేటి సంస్థలకు పలువురు భారతీయులు సారథ్యం వహిస్తున్నారు. తాజాగా, మరో భారతీయుడు ప్రతిష్టాత్మక పదవికి అడుగు దూరంలో ఉన్నాడు. భారత సంతతికి చెందిన వ్యాపారవేత్త అజయ్ బంగాను ప్రపంచబ్యాంకు అధ్యక్ష పదవికి నామినేట్ చేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. బంగా నామినేషన్‌కు ప్రపంచ బ్యాంకు డైరెక్టర్లబోర్డు ఆమోద ముద్ర వేయడం తరువాయి. అన్నీ అనుకున్నట్లు సాగితే ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవిని చేపట్టిన తొలి భారతీయ అమెరికన్‌గా సిక్కు అమెరికన్‌గా బంగా చరిత్ర సృష్టిస్తారు. 63 ఏళ్ల బంగా ప్రస్తుతం జనరల్ అట్లాంటిక్ కంపెనీ వైస్ చైర్మన్‌గా ఉన్నారు. గతంలో మాస్టర్‌కార్డ్ అధ్యక్షుడిగా, సిఇఒగా విధులు నిర్వర్తించారు. 2016లో భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు.

అత్యంత కీలకమైన ప్రస్తుత తరుణంలో ప్రపంచ బ్యాంకును ముందుండి నడిపించగల సామర్థ్యం బంగాకు ఉందని బైడెన్ విశ్వాసం వ్యక్తం చేయడం గమనార్హం. మూడు దశాబ్దాల పాటు పలు అంతర్జాతీయ సంస్థలను విజయవంతంగా నడిపించిన అనుభవం ఆయన సొంతమని అమెరికా అధ్యక్షుడు తన ప్రకటనలో పేర్కొన్నారు. పర్యావరణ మార్పుల అంశం సహా ప్రపంచం ముందున్న ప్రస్తుత అన్ని సవాళ్లను బంగా సమర్థంగా ఎదుర్కోగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌తో ఆయన గతంలో సన్నిహితంగా పనిచేశారు. తాను పదవి నుంచి త్వరలోనే తప్పుకుంటానని ప్రపంచ బ్యాంకు ప్రస్తుత అధ్యక్షుడు డేవిడ్ మాల్పస్ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి 2024 చివరకు ఆయన పదవీకాలం ఉండగా దాదాపు రెండేళ్ల ముందు తప్పుకుంటున్నారు. దీంతో కొత్త అధ్యక్షుడి ఎంపిక అనివార్యమయింది. అధ్యక్ష పదవికి నామినేషన్ ప్రక్రియ మార్చి 29 వరకు కొనసాగుతోంది. అనంతరం బోర్డులోని డైరెక్టర్లు ఎవరివైపు మొగ్గచూపితే వారే అధ్యక్షుడవుతారు.

సాధారణంగా ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అమెరికన్, ఐఎంఎఫ్ చీఫ్‌గా యూరోపియన్లే కొనసాగుతారు. అయితే మొదటిసారి అమెరికాయేతర వ్యక్తి నామినేట్ కావడం విశేషం. ప్రపంచ బ్యాంకులో అమెరికా అధిక వాటాలను కలిగి ఉంది. బైడెన్ యంత్రాంగంలోని ఓ సీనియర్ అధికారి మాట్లాడుతూ మాస్టర్ కార్డు, జనరల్ అట్లాంటిక్ సంస్థలో వాతావరణ మార్పులను ఎదుర్కోవడం, హరిత పరివర్తననుశక్తివంతం చేయడంలో సహకరించేలా ప్రైవేట్ మూలధనాన్ని సమీకరించడానికి అజయ్‌ప్రాధాన్యతనిచ్చాడు. ఇవి ప్రపంచ బ్యాంకులో రాబోయే సంవత్సరాల్లో అతని సామర్థ్యాన్ని నడిపించే అనుభవాలు, ప్రాధాన్యతలు అని వ్యాఖ్యానించారు.

## ఫిలడెల్ఫియా స్కూలువద్ద కాల్పులు ఏడుగురికి తీవ్ర గాయాలు

**ఫిలడెల్ఫియా,ఫిబ్రవరి 24:** ఫిలడెల్ఫియా స్కూలులో జరిగిన కాల్పుల్లో ఏడుగురికి తీవ్రగాయాలయ్యాయి. వారిలో రెండేళ్ల చిన్నారి కూడా ఉంది. మరో ఐదుగురు పిన్నవయస్కులే ఉన్నట్లు తేలింది. సాయంత్రం ఆరుగంటల తర్వాత స్ట్రాబెర్రి మాన్సన్ పరిసరాల్లోనే ఈ కాల్పుల శబ్దం వినిపించిందని పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారిలో రెండేళ్లచిన్నారిపరిస్థితి స్థిరంగా ఉందని చెపుతున్నారు. ఐదుగురు బాలురు కూడా తీవ్రంగా గాయపడ్డారు. వారందరినీ ఆసుపత్రిలోచేర్చారు. 31 ఏళ్ల మహిళ కూడా వీరిలో ఉందని పోలీసులు తెలిపారు. కాల్పులుజరపడానికి గల కారణాలు మాత్రం తెలియడంలేదు. ఫిలడెల్ఫియా స్కూలుబోర్డు అధ్యక్షుడు రెగినాల్డ్ స్ట్రీటర్ మాట్లాడుతూ స్కూలు బయట కాల్పులుజరిగాయని, ఎలిమెంటరీ స్కూలు సమీపంలో ఈసంఘటన జరిగిందని స్కూలు పూర్తయిన తర్వాతనే కాల్పులుజరిగాయని ఆయన వివరణ ఇచ్చారు.

# ఇండోనేసియా రేవులో తొలిసారి సబ్‌మెరైన్ నిలిపిన భారత్!



**జకర్తా, ఫిబ్రవరి 24:** దక్షిణ చైనా సముద్రంపై పెత్తనం కోసం ప్రపంచ దేశాలతో చైనా వివాదం ముదురుతున్న సమయంలో కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. ఆసియా దేశాలతో సంబంధాలను భారత్ బలోపేతం చేసుకుంటోంది. భారత్‌కు చెందిన ఓ సబ్‌మెరైన్ తొలిసారి ఇండోనేషియాలోని రేవులో లంగరేసింది. దాదాపు 3వేల టన్నుల బరువైన 'ఐఎన్ఎస్ సింధుకేసరి' సుందా జలసంధి మీదుగా జకర్తా చేరుకొంది. భారత యుద్ధ నౌకలు, ఇండోనేషియా, ఇతర ఆసియా దేశాలను తరచూ సందర్శిస్తుంటాయి. కానీ ఒక సబ్‌మెరైన్‌ను భారత జల సరిహద్దులకు దూరంగా మోహరించడం ఇదే మొదటిసారని నౌకాదళ సీనియర్ అధికారులు వెల్లడించారు. భారతన-ఇండోనేషియా యేటా రెండు సార్లు సంయుక్తంగా గస్తీ నిర్వహిస్తాయి. గతేడాది డిసెంబర్‌లో కూడా వీటిని నిర్వహించాయి. ఇరు దేశాలు వ్యూహాత్మక, రక్షణ సంబంధాలను బలోపేతం చేసుకొంటున్నాయి. ఈ క్రమంలోనే 2018లో రక్షణ సహకార ఒప్పందంపై సంతకాలు చేశాయి. 2018లో ఐఎన్ఎస్ సింధు కేసరికి రూ.1,197 కోట్లు వెచ్చించి రష్యాలో పలు అత్యాధునిక సౌకర్యాలను కల్పించి జీవితకాలం పొడిగించేందుకు చర్యలు తీసుకొన్నారు. దీంతో పాటు మరో నాలుగు సింధుఘోష్ శ్రేణి, హెచ్‌డి డబ్ల్యూ శ్రేణి సబ్‌మెరైన్లలో కూడా ఇటువంటి చర్యలు చేపట్టారు. చైనా వేధింపులకు ప్రధాన బాధిత దేశాల్లో ఫిలిప్పీన్స్ కూడా ఒకటి. ఈ దేశానికి చెందిన 21 మంది సైనిక సిబ్బంధికి ఇటీవలే నాగ్‌పుర్‌లో బ్రహ్మోస్ తయారీపై భారత్ శిక్షణ ఇచ్చింది. సముద్ర తీరాల్లో మోహరించే యాంటీషిప్ శ్రేణి బ్రహ్మోస్‌ను త్వరలోనే ఫిలిప్పీన్స్‌కు భారత్ సరఫరా చేయనుంది.

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
### 11 మంది మృతి
### 10 మందికిపైగా గాయాలు

**రాయ్‌పూర్, ఫిబ్రవరి 24:** ఛత్తీస్‌గఢ్ బలోదా బజార్ జిల్లా ఖమారియా గ్రామం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ట్రక్కు, పికప్ వాహనం ఢీకొన్న ఘటనలో 11 మంది చనిపోయారు. మరో 10 మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో నలుగురు చిన్నారులు కూడా ఉన్నారు. స్థానికుల సాయంతో వీరిని ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. వైద్యుల సిఫార్సు మేరకు క్షతగాత్రుల్లో కొందరిని రాయ్‌పూర్ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఇది భటపరా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం అర్ధరాత్రి లారీ, పికప్ వాహనం ఢీకొన్నాయి. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. పికప్ వాహనంలో ఉన్నవాంతా ఓ ఫంక్షన్‌కు వెళ్లి తిరిగివస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై ఛత్తీస్‌గఢ్ సిఎం భూపేశ్ బఘేల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సాయం అందించాలని సూచించారు. రెండు వారాల క్రితం కంకేర్ జిల్లాలో కూడా ఇలాంటి ఘటనే జరిగింది. స్కూల్ పిల్లలతో వెళ్తున్న ఆటోను ట్రక్కు ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. మరొక చిన్నారితో పాటు ఆటో డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి.



## ఈశాన్య భారత్‌ను కాంగ్రెస్ ఎటిఎంలా వాడుకొంది ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** ఈశాన్య భారత్‌లోని రాష్ట్రాలను కాంగ్రెస్ పార్టీ ఎటిఎంలా వాడుకొందని, అదే బిజెపి మాత్రం అక్కడి 8 రాష్ట్రాలను అష్టలక్ష్మిలా చూస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. తాము ఆ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఆయన నాగాలాండ్‌లోని దిమాపూర్‌లో నిర్వహించిన ఎన్నికల సభలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో శాంతి కోసం బిజెపి చేసిన కృషి ఫలితంగానే ఇప్పుడు రాష్ట్రంలో 1958 ఆర్మ్‌డు ఫోర్సెస్ చట్టాన్ని తొలగించామని వెల్లడించారు. మీ ప్రజలను మీరు నమ్మకపోతే దేశాన్ని పాలించలేరు. వారి సమస్యలను గౌరవించి పరిష్కరించాలి. మొదట్లో ఈశాన్య భారతంలో వేర్పాటు రాజకీయాలు జరిగేవి. మేము వాటిని పాలన ఆధారంగా జరిగేలా నిర్ణయించాం. బిజెపి మతం లేదా ప్రాంతం ఆధారంగా ప్రజలపై వివక్ష చూపదు అని ప్రధాని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో కేవలం రాజకీయ అస్థిరత్వం మాత్రమే నాగాలాండ్‌లో ఉండేదని ప్రధాని అన్నారు. ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా ఈశాన్య భారత్‌ను పాలించేవారని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంతం అభివృద్ధికి కేటాయించిన నిధులను కాంగ్రెస్ హయాంలో మళ్లించేవారని విమర్శించారు. ఢిల్లీ నుంచి దిమాపూర్ వరకు వారసత్వ రాజకీయాలకే ప్రాధాన్యమిచ్చేవారని, బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం మాత్రం ఈ రాష్ట్రానికి శాంతి, పురోగతి, శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తోందని మోడీ వెల్లడించారు. సాంకేతికతను వినియోగించుకుని బిజెపి ప్రభుత్వం అవినీతికి కళ్లెం వేసిందన్నారు. దీనిలో భాగంనే ఢిల్లీ నుంచి వచ్చే సొమ్ము నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే జమ అవుతుందన్నారు.

## తొలిమహిళా రాష్ట్రపతి ప్రతిభాసింగ్ భర్త కన్నుమూత

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** భారత తొలి మహిళా రాష్ట్రపతి ప్రతిభా పాటిల్‌భర్త దేవీసింగ్ షెకావత్‌కన్నుమైసారు. ఆయన వయసు 89 సంవత్సరాలు, రెండురోజులక్రితం ఆయన గుండెపోటుకు గురయ్యారు. దీనితో ఆయనను పూణె లోని కెఇఎం ఆసుపత్రిలో చేర్చారు. ఆసుపత్రిలోచికిత్స పొందుతూ ఆయన ఈ ఉదయం 9.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఈ రోజు సాయంత్రం ఆరు గంటలకు పూణెలో ఆయన అంత్యక్రియలను నిర్వహించ నున్నారు.



దేవీసింగ్ షెకావత్ ఎమ్మెల్యేగా కూడా చేసారు. అమ్రావతి నియోజకవర్గంనుంచి 1985లో ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన గొప్ప విద్యావేత్తకూడా. 1972లో ముంబయి యూనివర్సిటీనుంచి ఆయన పిహెచ్‌డిచేసారు. అమ్రావతి తొలిమేయర్‌గాకూడా ఆయన పనిచేసారు. భారత దేశ తొలి జెంటిల్మన్(మహిళా రాష్ట్రపతి భర్త)గా ఆయన రికార్డుల్లోకి వచ్చారు. ఆయన మృతిపట్ల రాజకీయ ప్రముఖులు సంతాపాన్ని ప్రకటిస్తున్నారు.

# జోయలుక్కాస్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** కేరళ కేంద్రంగా దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో బంగారు ఆభరణాల వ్యాపారం నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థ జోయలుక్కాస్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అదికారులు దాడులునిర్వహించారు. పశ్చిమాసియా దేశాలు, భారత్‌లలో అనేక బంగారు ఆభరణాల షోరూమ్‌లను నిర్వహిస్తున్న ఈ సంస్థ ఇటీవలే జారీచేసిన 2300 కోట్ల ఐపిఒనును ఉపసంహారించు కుంటున్నట్లుప్రకటించింది. కేరళ త్రిశూర్‌కేంద్రంగా ఉన్న ఈ చైన్‌షోరూమ్‌లలో అనేక చోట్ల సోదాలునిర్వమించింది. విదేశీ కరెన్సీ నిర్వహణ చట్టం ఉల్లంఘనకు పాల్పడిందన్న ఆరోపణలపైనే ఈ దాడులుజరిగాయి. అంతేకాకుండా దుబాయికి హవాలా సాయంతో నిధులు బదలీచేసిందని అభియోగాలున్నాయి. ఈ జ్యుయెలరీ మార్ట్ ఉన్న ఐదు ప్రాంతాల్లో దాడులునిర్వహించింది. వాటిలో కంపెనీ సిఎండి 50వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో శోభా సిటీలో ఉన్న నివాసాన్ని కూడా సోదాచేసారు. మొత్తం 300 కోట్లకుపైబడిన హవాలా లావాదేవీలను గుర్తించినట్లు తేలింది. ఇందుకుసంబంధించి 305 కోట్ల విలువైన ఆస్తులు ఇతరపత్రాలను జప్తు చేసింది. డాక్యుమెంట్లు, ఎలక్ట్రానిక్, కంప్యూటర్ ఫరికరాలు మొత్తం స్వాధీనంచేసుకున్నారు. అంతేకాకుండా సేకరించిన ఆధారాలను ఇంటరాగేషన్‌కు ముందు పరిశీలనచేసినట్లు తేలింది. ఈవారంలోనే జోయాలుక్కాస్ తన 2300 కోట్ల ఐపిఒను విత్‌డ్రాచేసుకుంది. సెబీ వెబ్‌సైట్‌లో ఇందుకు సంబంధించిన వివరాలుకూడా వచ్చాయి. తన ఆర్థికఫలితాలను ప్రకటించేముందు కొన్ని సవరణలు, మార్పులు, పునఃపరిశీనలలుచేయాల్సి ఉందని స్టాక్‌మార్కెట్‌లో లిస్టింగ్‌కు ముందు సమగ్రపరిశీలన అవసరమని జోయాలుక్కాస్ సిఇఒ బేబిజార్జ్ చెప్పారు. ఐపిఒకు మళ్లీ దరఖాస్తుచేయాలనే ముందు ఉపసంహారించామని తెలిపారు. మార్కెట్ స్థితిగతులకు అనుగుణంగా ముందుకుపోతామని సిఇఒ చెప్పారు. 2022లో కంపెనీ తన డిఆర్‌హెచ్‌పిని దాఖలుచేసింది. పబ్లిక్ ఇష్యూద్వారా నిధులుసేకరించనున్నట్లు వాటిలో పొందుపరిచింది. 2022 మార్చి ముసాయిదా వివరాలప్రకారం కంపెనీ ఐపిఒ కొన్ని రుణాలను చెల్లించడంతోపాటు కొత్తస్టోర్లను తెరిచేందుకు వినియోగిస్తారు. దేశంలో మొత్తం 68 నగరాల్లో 85 షోరూంలు నిర్వహిస్తున్న ఇపుడు ఇడి నజర్‌పడింది.

# గుజరాత్ అమృత్‌కాల్ బడ్జెట్
## 916.87 కోట్ల మిగులుతో రాష్ట్ర బడ్జెట్

**గాంధీనగర్,ఫిబ్రవరి 24:** గుజరాత్‌ప్రభుత్వం 3.01 లక్షలకోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించింది. 2023:24 సంవత్సరానికి సంబంధించి కొత్త కొత్త ప్రాజెక్టులు కూడా బడ్జెట్‌లోప్రకటించింది. 2022 ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగానే బిజెపి ప్రభుత్వం తమ బడ్జెట్‌ను రూపొందించినట్లుప్రకటించింది. గుజరాత్ ఆర్థిక మంత్రి కనుదేశాయి రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారం బడ్జెట్‌నుప్రవేవపెట్టారు. ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ ఆధ్వర్యంలో మొట్టమొదటి బిజెపి ప్రభుత్వ బడ్జెట్‌గా ప్రభుత్వం ప్రకటించింది. గత ఏడాది డిసెంబరులోనే వెల్లువలాంటి అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాషాయదళంనుంచి భూపేంద్రపటేల్‌ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య పథకం కింద బీమా కవరేజిని ఐదునుంచి పదిలక్షలకు పెంచింది. అంతేకాకుండా ఉజ్వల స్కీం లబ్దిదారులకు ఏడాదికి రెండు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. 916.87 కోట్ల మిగులుతో బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టారు. వచ్చే 25 ఏళ్ల వరకూ రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలోపెట్టుకుని ఈ అమృత్‌కాల్ బడ్జెట్‌ను ప్రతిపాదించినట్లు తెలిపారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్ 3,01,021 కోట్లుగా ఉన్నట్లు ఆయన తెలి పారు. బడ్జెట్‌కేటాయింపులు ముందు సంవత్సరం కంటే 23.38 శాతం అదనపు కేటాయింపులు ఉన్నట్లు తేలింది. రాష్ట్ర స్థూలు తృత్తిని 42 లక్షలకోట్ల వరకూ పెరుగుతుందని ప్రభుత్వం అంచనావేసింది. ఎలాంటి కొత్త పన్నులను బడ్జెట్‌లోప్రతిపాదించలేదు. కరోనా మహమ్మారికాలంలోసమాంలోని వివిధ వర్గాలకు వెయ్యికోట్లవరకూ పన్నులు తగ్గించడంద్వారా అనేక ప్రయోజనాలు కల్పించినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. రాష్ట్రంలో రానున్న ఐదేళ్లకు మౌలికవనరుల వృద్ధికోసం ఐదు లక్షలకోట్లవరకూ వ్యయం చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఐదు రాష్ట్ర హైవేలను 1500 కోట్లతో హైస్పీడ్ కారిడార్లుగా అభివృద్ధిచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా ప్రతి జిల్లాలోను క్రీడా కాంప్లెక్స్‌లు ఏర్పాటుచేస్తామని, తాలూకా, రాష్ట్రస్థాయిలో కూడా వీటిని నిర్మించనున్నట్లు తెలిపారు. 1066 కోట్లతో ప్రధానమంత్రి ఆవాస్‌యోజన కింద వచ్చే ఏడాది పక్కాగృహాలునిర్మించనున్నట్లు తెలిపారు.



## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న కరోనా మరణాలు
### 68 లక్షలకు చేరువగా వైరస్ మృతులు
### 67.93 కోట్లకుపెరిగిన కరోనా బాధితులు

జెనీవా,ఫిబ్రవరి 24: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో ఈకొత్తకేసులతో మరింత కలవరం వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి మొత్తం 67.93 కోట్లమందికికరోనాసోకి 67.96 లక్షలమంది చనిపోయారు. మరో 40,447 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.21కోట్లవరకూ రికవరీలుంటే మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.60 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.15 లక్షలమంది చనిపోయారు. మరో 6492 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 24.17 కోట్లకుపైగా నమోదుకాగా 23.88 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్కోలనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.09 లక్షలమందిచనిపోయారు. మరో 7591 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.96కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.80 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.41 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.35 లక్షలమందిచనిపోయారు. మరో 15,557 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 19.87కోట్లకుపైగా ఉన్నాయి. వీరుకాకుండా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.79 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.50 లక్షలమందిచనిపోయారు.మరో 10,196 మందిపరిస్థితి ఆందోలనగా ఉంది. రికవరీలు 6.62 కోట్లమందికి కరోనాసోకి వారిలో 4.02 లక్షలమంది ఇప్పటికీ ప్రాణాలపై ఆశతో ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.279 కోట్లమందికికరోనాసోకి 2,58,576 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,57,754మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,.076 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,34,831 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

## ఉక్రెయిన్, రష్యా వార్ భారత్, చైనా ఓటింగ్‌కు గైర్హాజర్

**మాస్కో, ఫిబ్రవరి 24:** రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ తన వైఖరిని మరోసారి చాటుకుంది. శాంతికి దౌత్యం మాత్రమే ఆచరణీయమైన మార్గమని పేర్కొంది. ఉక్రెయిన్‌లో శత్రుత్వానికి ముగింపు పలకాలని, తన బలగాలను ఉపసంహరించుకోవాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ (యుఎన్‌జిఎ)లో తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే ఈ తీర్మాన ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉంది. కాగా చారిత్రక ఓటింగ్‌లో, తీర్మానానికి అనుకూలంగా 141 మంది ఓటు వేశారు. భారత్, చైనా సహా 32 దేశాలు ఓటింగ్‌కు గైర్హాజరయ్యారు. ఏడు దేశాలు తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశాయి. ఉక్రెయిన్‌లో సమగ్రమైన, న్యాయమైన, శాశ్వతమైన శాంతిని చేరుకోవాలని అసెంబ్లీ మాస్కోను కోరింది. 193 మంది సభ్యుల జనరలన అసెంబ్లీ ఉక్రెయిన్, దాని మద్దతు దేశాలు ఈ ముసాయిదా తీర్మానాన్ని తీసుకొచ్చాయి. భారత్ బహుపాక్షికతకు స్థిరంగా కట్టుబడి ఉంది. యుఎన్ చార్టర్ యొక్క సూత్రాలను సమర్థిస్తుంది. మేము ఎల్లప్పుడూ చర్చలు, దౌత్యం మాత్రమే ఆచరణీయమైన మార్గంగా భావిస్తాం. ఈ రోజు తీర్మానం పేర్కొన్న లక్ష్యాన్ని మేము గమనించాము. అయితే మన లక్ష్యాన్ని చేరుకోవడంలో దాని స్వాభావిక పరిమితులను పరిగణనలోకి తీసుకుంటాము. శాశ్వత శాంతిని సాధించాలనే లక్ష్యంతో మేము దూరంగా ఉండవలసి ఉంటుంది అని భారత ప్రతినిధి కాంబోజ్ చెప్పారు. 'మానవుల ప్రాణాలను పణంగా పెట్టి ఎటువంటి పరిష్కారమూ రాదని మేము నిరంతరం వాదిస్తున్నాము. ఈ నేపథ్యంలో ఇది యుద్ధ యుగం కాదన్న మన ప్రధాని ప్రకటన పునరుద్ఘాటిస్తుంది. శత్రుత్వం, హింసను పెంచడం ఎవరికీ ప్రయోజనం కలిగించదు' అని చెప్పారు. సాయుధ పోరాటాల పరిస్థితులలో పౌరులు, పౌర మౌలిక సదుపాయాలు లక్ష్యంగా ఉండకుండా చూసేందుకు అంతర్జాతీయ సూత్రాలు, న్యాయశాస్త్రం సంఘర్షణలో పక్షాలపై బాధ్యత వహిస్తుందని కాంబోజ్ తెలిపారు. ఉక్రెయిన్ వివాదానికి సంబంధించి భారతదేశం అనుసరిస్తున్న విధానం ప్రజల కేంద్రంగా కొనసాగుతుందని ఆమె అన్నారు. భారతదేశం ఉక్రెయిన్‌కు మానవతా సహాయం, గ్లోబల్ సౌత్‌లోని పొరుగువారిలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కొందరికి ఆర్థిక సహాయం రెండింటినీ అందిస్తోందన్నారు. ఉక్రేనియన్ ప్రెసిడెంట్ వోలోడిమిర్ జెలెన్స్కి అధ్యక్ష కార్యాలయ అధిపతి ఆండ్రీ యెర్మాక్, భారతదేశ జాతీయ భద్రతా సలహాదారుతో ఐక్యరాజ్యసమితి తీర్మానం గురించి మాట్లాడారు. తమ తీర్మానానికి మద్దతు ఇవ్వాలని కోరారు. కానీ భారత్ జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఈ ఓటింగ్‌కు దూరంగా ఉంది. భారత్, రష్యాకు ఎప్పటి నుంచి మంచి సత్సంబంధాలు ఉన్నాయి.

## ఒక్కరోజులో కరోనా కేసులు 169, మృతి ఒకరు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,85,619

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి24:భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 169 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,85,619కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,839 మంది కోలుకోగా 2016 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,764కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,485కి చేరగా,79,88,933 మంది వరకు కోలుకున్నారు.

# పోలీసులను పక్కన పెట్టి రండి, మీరో మేమో తేల్చుకుందాం : చంద్రబాబు సవాల్

## వైఎస్సార్సీ అరాచకాలను సహించేదిలేదని హెచ్చరిక

## అధికార పార్టీ ఆగడాలకు అండగా ఉంటున్న పోలీసులు

**గన్నవరం(కృష్ణా), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా వైసిపి నాయకులు పోలీసుల అండతో టిడిపి నాయకులు, కార్యకర్తలపై అనునిత్యం దాడులు చేస్తున్నారని రోజూ ఈ దొంగాటలు వద్దని పోలీసులను పక్కన పెట్టి వస్తే మీరో మేమో తేల్చుకుందామని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సవాల్ విసిరారు. పోలీసుల అండతో వైసిపి మూకలు రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నాయని వీటిని అందరూ ఖండించాలని కోరిన ఆయన పులివెందుల సంస్కృతి రాష్ట్రం అంతా వస్తుందని దీనిని ఆదిలోనే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. గన్నవరంలో ఎమ్మెల్యే వంశీమోహన్ అనుచరుల దాడిలో ధ్వంసం అయిన టిడిపి కార్యాలయాన్ని శుక్రవారం ఉదయం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గన్నవరంలో టిడిపి నాయకులపై దాడులు చేసేందుకు వంశీ అనుచరులు సన్నద్ధం అవుతున్నారని తెలిసినా పోలీసులు తగు చర్యలు తీసుకోకపోగా దాడులు చేస్తున్నవారికి అండగా ఉన్నారని ఆరోపించారు. దాడులు జరిగింది టిడిపి కార్యాలయం, టిడిపి నాయకులపైనా అయితే పోలీసులు కేసులు పెట్టి అరెస్ట్ చేసిందికూడా తమ పార్టీవారినేని, ఈదేమీ చోద్యం అంటూ విస్మయం వ్యక్తం చేసారు. ఎఫ్ఐఆర్‌లో గన్నవరం సిఐ కనకారావు క్రిస్టియన్ అని పేర్కొన్న పోలీసులు టిడిపి నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు ఏవిధంగా నమోదు చేసారని ప్రశ్నించారు. ఈవిధంగా తప్పుడు కేసులు నమోదు చేసిన పోలీసుల చర్యలను వారి కుటుంబసభ్యులు సైతం హర్షించరని అన్నారు. ఎయిర్‌పోర్ట్ పక్కనే ఉన్న గన్నవరం హైసెక్యూరిటీజోన్‌లో ఉందని అటువంటి చోట్ల ఈవిధంగా అలజడులు సృష్టిస్తుంటే పోలీసులు అడ్డుకోకపోగా వారికే సపోర్ట్ చేయటం దారుణమన్నారు. జగన్‌ను నమ్మి తప్పుచేసిన అధికారులు జైలుకు పోక తప్పదని హెచ్చరించారు. ఆన్‌డ్యూటీలో ఉన్న న్యాయవాదులపై కేసులు పెట్టకూడదని కోర్టు తీర్పు ఉన్నప్పటికీ తమ న్యాయవాదిని అరెస్ట్ చేసారని ఇదేక్కడి దారుణమని నిలదీసారు. మొన్న తాను గన్నవరం వస్తుంటే అడ్డుకున్నారని గన్నవరం ఏమైనా పోలీస్‌స్టేషన్‌లో ఉందా అని ప్రశ్నించారు. గన్నవరం నియోజకవర్గ ఇన్‌చార్జీ బిసి వర్గానికి చెందిన బచ్చుల అర్జునుడు ఆనారోగ్యంతో ఆసుపత్రిలో ఉంటే పార్టీ కార్యాయంపై ఈవిధంగా దాడులు చేస్తారా అని మండి పడ్డారు. పుచ్చలపల్లి సుందరయ్య వంటి మహానుభావులు ఎమ్మెల్యేగా పనిచేసిన ఈ గన్నవరం నియోజక వర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లేకుంటే గన్నవరం మరో పులివెందులగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రశాంతంగా ఉండే గన్నవరంలో రౌడీయిజం చేస్తున్నారని ఆరోపించారు. ప్రణాలిక ప్రకారం గన్నవరంలో దాడులు జరిగాయని ప్రజలను భయభ్రాంతులకు గురిచేసారని ఆవేదన వ్యక్తం చేసారు. టిడిపి కార్యాలయంపై దాడి చేసి కార్యాలయంలోని ఫర్నిచర్ ధ్వంసం చేయటంతోపాటు, రెండు ద్విచక్రవాహనాలు, 5కార్లు ద్వంసం చేసారని తెలిపారు. వైసిపి వాళ్ళ బెదిరింపులకు పారిపోయే పార్టీ టిడిపి కాదని ప్రణాలకు తెగించి పోరాడే నాయకులు, కార్యకర్తలు ఉన్న పార్టీ తెలుగుదేశంపార్టీ అన్నారు. అబ్బాయి కిల్డ్ బాబాయి అని ఆనేరాన్ని టిడిపిపై నెట్టాలని చూసారని విమర్శించారు. రాష్ట్రంలో అరాచకపాలకు చరమగీతం పాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



టిడిపి కార్యాలయం ఆవరణలో అల్లరిమూకలు తగులబెట్టిన కారును పరిశీలిస్తున్న చంద్రబాబు

ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు టిడిపి రక్షణగా ఉందని టిడిపి లేకుంటే ప్రజలకు దిక్కెవరన్నారు. రాష్ట్రంలో సైకోపాలనను తుదముట్టించేందుకు రాష్ట్రప్రజలు టిడిపి మద్దతునివ్వాలని ఆయన కోరారు. వైసిపి ఆగడాలకు ప్రజలు ఎవ్వరూ భయపడవద్దని, తమపార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తాను అధికారంలో ఉండగా రాజశేఖరరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డిలు పాదయాత్రలు చేస్తే తమ ప్రభుత్వం ఏమాత్రం ఆటంకం కలిగించకుండా, పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేసిన సంగతిని గుర్తు చేసారు. వైసిపి అరాచకాలకు అండగా ఉంటున్న అధికారులు, పోలీసులు తగు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తాము ఓట్లువేసి గెలిపించిన ఎమ్మెల్యే ఓట్లు వేసినవారినే కొట్టిస్తున్నారని టిడిపి కార్యకర్తలు చంద్రబాబుకు తెలపగా కొన్ని పొరపాట్లు జరిగాయని వాటిని సరిదిద్దుకుందామన్నారు.

రాష్ట్రకార్యదర్శి దొంతు చిన్న ఇంటికి వెళ్ళి చిన్న కుటుంబసభ్యులకు చంద్రబాబు ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో మాజీ మంత్రులు దేవినేని ఉమ, కొల్లు రవీంద్ర, మాజీ ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, రావి వెంకటేశ్వరావు, మాజీ యంపి కొనకళ్ళ నారాయణ, నాయకులు పంచుమర్తి అనురాధ, ఆళ్ళ గోపాలకృష్ణ, వేముపల్లి శ్రీనివాసరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం చంద్రబాబు రోడ్డుమార్గాన ఏలూరుజిల్లాకు తరలి వెళ్ళారు.

# ఆత్మహత్యాయత్నం చేసిన వైద్యవిద్యార్థిని పరిస్థితి విషమం



నిమ్స్‌లో మీడియాతో మాట్లాడుతున్న ప్రీతి తండ్రి నరేందర్

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన పిజి వైద్యవిద్యార్థిని ధరావత్ ప్రీతి(24) ఆరోగ్యపరిస్థితి అత్యంత విషమంగా ఉందని నిమ్స్ వైద్యులు ప్రకటించారు. వెంటిలేటర్‌తోపాటు ఎక్మో సాయంతో చికిత్స చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే గవర్నర్ తమిళిసైసౌందరరాజన్ ప్రీతిని పరామర్శించి వైద్యులతో మాట్లాడి ఆమె తల్లితండ్రులను ఓదార్చిన విషయం తెలిసిందే. ప్రీతి శరీరంలోని పలు అవయవాలు పనిచేయడం లేదని మూత్రపిండాల పనితీరును మెరుగు పరిచేందుకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని సూపరింటెండెంట్ సత్యనారాయణ తెలిపారు.

### బాధ్యులపై చర్యలు తప్పవు : మంత్రి సత్యవతి రాథోడ్

ధరావత్ ప్రీతి ఆత్మహత్యాయత్నం బాదాకరమని బాద్యులపై కఠిన చర్యలు తీసకుంటామని శ్రీశిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ చేస్తుందని పేర్కొన్నారు. ప్రీతి తల్లిదండ్రులతో మాట్లాడిన మంత్రి వారికి ధైర్యం చెబుతూ అన్నివిధాల ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.

గత రెండు రోజుల కంటే పరిస్థితి మెరుగు పడిందని ఈఘటనపై ఇప్పటికే ప్రభుత్వం ఒకమిటిని నియమించిందన్నారు. భాద్యులు ఎవరైనా ఉపేక్షించేంది లేదు అనీ వారిని త్వరలోనే శిక్షిస్తామన్నారు. ప్రీతి ఆరోగ్యంపై గంట గంటకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సమీక్షిస్తున్నారన్నారు. వైద్యంతో పాటు భగవంతుడి ఆశీస్సులతో ఆమె త్వరగా కోలుకోవాలన్నారు. కోలుకున్నాక ప్రీతి స్టేట్‌మెంట్‌ను పోలీసులు తీసుకుంటారని రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ మెరుగ్గా ఉందని మంత్రి తెలిపారు.

### ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

వైద్యవిద్యార్థిని ప్రీతి ఆత్మహత్యాయత్నంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుగుతుందని బాధ్యులు ఎవరైనాసరే వదిలేది లేదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పష్టం చేశారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ప్రీతి ఆరోగ్య పరిస్థితిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీతి ఆత్మహత్యాయత్నం దురదృష్టకరమనీ విద్యార్థులు వారిలో ఉన్న ధైర్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో కోల్పోవద్దని అన్నారు. ప్రభుత్వం అన్నివేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు.

### ప్రీతిలో ఎలాంటి చలనం లేదు: బాధితురాలి తండ్రి నరేందర్

నిమ్స్‌లో చికిత్స పొందుతున్న పిజి వైద్యవిద్యార్థి ప్రీతి ఆరోగ్యం విషమంగానే ఉందని ఆమె తండ్రి నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్మో మీదనే ప్రీతికి వైద్యం అందిస్తున్నారని అయితే డాక్టర్లు, అధికారులు చెప్పేదంతా అబద్ధం అనీ అన్నారు. వేధింపులకు గురిచేస్తున్నారంటూ తాము ఫిర్యాదు చేసినపుడే సీనియర్ విద్యార్థి సైఫ్‌పై పోలీసులు చర్యలు తీసుకుని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఫిర్యాదు చేసిన వారినే వేధిస్తున్నారని నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు.

గట్టిగా తట్టిలేపితేనే చూడని ప్రీతి, స్వతాహాగా శ్వాసతీసుకోవడం లేదని మిషన్‌ల ద్వారా కృత్రిమశ్వాస అందిస్తున్నారని తమకు ఏమాత్రం నమ్మకం లేకుండా ఉందన్నారు. ప్రీతి ఆరోగ్యంపై ఎవరికి వారే మంత్రులు, వైద్యులు తప్పుడు ప్రచారం చేస్తూ వారి పబ్లిసిటీ కోసం వచ్చి ఇష్టానుసారంగా స్టేట్‌మెంట్‌లు ఇస్తున్నారే కానీ తమ కూతురి దయానీయ పరిస్థితిని అర్థం చేసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె ఆరోగ్యంలో ఎలాంటి మెరుగుదల లేదన్నారు. సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

### ప్రీతికి జరుగుతున్న వైద్యంపై అనుమానాలున్నాయి : ప్రీతి సోదరి దీప్తి

ప్రీతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడేంత పిరికిది కాదని ఆమె సోదరి దీప్తి అన్నారు. నిమ్స్‌లో విషమ పరిస్థితుల్లో చికిత్స పొందుతున్న ప్రీతికి జరుగుతున్న వైద్యంపై తమకు అనుమానాలు ఉన్నాయని అన్నారు. ప్రీతి వైద్యచికిత్సకు నిమ్స్‌లో అవసరమైన వసతులు ఏమాత్రం లేవని పరామర్శలు మాకు వద్దు ఈ ఘటనపై ప్రత్యేక కమిటీని ప్రభుత్వం ఏర్పాటుచేయాలని అన్నారు.

అయితే ఓ మహిళ డాక్టర్ అయి ఉండి గవర్నర్ మా అక్కకు పూలదండలు ఎందుకు వేశారని ప్రశ్నించింది. మా అక్క చనిపోకముందే పూలదండలు ఎలా తెస్తారని ఆవేదన వ్యక్తం చేసింది.

ఈ పరిస్థితుల్లో తమకు పరామర్శలు అవసరం లేదని న్యాయం జరిగేలా ప్రత్యేక కమిటినీ ఏర్పాటుచేసి తగిన న్యాయం జరిగేలా ప్రభుత్వం తరపున చూడాలని డిమాండ్ చేశారు.

# వామపక్ష, ప్రగతిశీలశక్తులతోనే ప్రపంచ శాంతి, అభివృద్ధి సాధ్యం

### అఖిలభారత ఫార్వర్డ్‌బ్లాక్ జాతీయ మహాసభలో చైనా, కొరియా, వియత్నాం విదేశీ ప్రతినిధుల ప్రసంగాలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** విప్లవాత్మక పోరాటాలతో సామ్రాజ్యవాద దురాక్రమణలను అడ్డుకునే వామపక్ష, ప్రగతిశీల శక్తులతోనే ప్రపంచ శాంతి, అభివృద్ధి సాధ్యం అని వామపక్ష, సోషలిస్ట్ పార్టీల విదేశీ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రపంచంలో మానవ, రాజకీయ, ఆర్థిక, ప్రజాస్వామ్య హక్కులు సామ్రాజ్యవాదులచే కాలరాయబడుతున్నాయని, ప్రజలకు ఉపాధి, ఉచిత ఆరోగ్యసంరక్షణ అందుబాటులోకి విద్య, చవకైన గృహాలు లభించడం లేదని, వీటి కోసం ప్రపంచ వ్యాప్తంగా వామపక్ష, ప్రగతిశీల శక్తులు ఏకమై బలమైన పోరాటాలు నిర్వహించవలసిన అవసరముందని అన్నారు. అఖిలభారత ఫార్వర్డ్‌బ్లాక్ 19వ జాతీయ మహాసభల రెండవ రోజు విదేశీ ప్రతినిధుల సందేశాలతో ప్రారంభమైనాయి. చైనా కమ్యునిస్ట్ పార్టీ ఆఫ్ చైనా నుంచి చెన్ జియాన్చున్, వియత్నాం కమ్యునిస్ట్ పార్టీ ఆఫ్ వియత్నాం నుంచి నుయెన్ థాన్ హై, క్యూబా నుంచి కమ్యునిస్ట్ పార్టీ ఆఫ్ క్యుబా నుంచి రోజాస్ మేడిన మలేనా కోరియానుంచి వర్కర్స్ ఆర్టీ ఆఫ్ కోరియా నుంచి హుయ్ చోల్, కిమ్ మయోంగ్ చోల్,, నేపాల్ నుంచి కమ్యునిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ ప్రతినిధి ఉదయ్‌రాజ్ పాండే, యువరాజ్ బాస్కోట, బంగ్లాదేశ్ నుంచి రివొల్యుషనరీ వర్కర్స్ పార్టీ ఆఫ్ బంగ్లాదేశ్ ప్రతినిధి బాహ్యనిషిక జమళి, లోవోస్ నుంచి వర్మనీ బౌంమి(లా ఓ ప్యూపిల్స్ రివొల్యుషనరీ పార్టీ), శ్రీలంక ప్యూపిల్స్ లిబరేషన్ ఫ్రంట్ నుంచి బిమల్ రత్నాయకే, డీబీలోక్ సింగ్, అప్రాఫుల్ ఆలం(కమ్యునిస్ట్ పార్టీ ఆఫ్ బంగ్లాదేశ్)లు తమ ప్రసంగాలను చేశారు.

# కొండగట్టు అంజన్న ఆలయంలో అర్ధరాత్రి ఆగంతకులు చోరబాటు

### 15 కిలోల వెండి మకరతోరణం, తొడుగులు, కిరీటాలు, రామరక్షా దోపిడీ

### ముగ్గురు దుండగుల కోసం గాలింపు

**మల్యాల (జగిత్యాల జిల్లా), ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం



ఆలయంలోని దొంగతనాల దృశ్యం

కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో భారీ చోరీ జరిగింది. ముగ్గురు ఆగంతకులు ముసుగులు ధరించి గురువారం అర్ధరాత్రి 1.20 ప్రాంతంలో గుడి వెనకాల బేతాల స్వామివారి ఆలయం సమీపంలో గల ఆలయ ద్వారం తాళాలు పగలగొట్టి ఆలయంలోకి ప్రవేశించి గర్భగుడిలోని సుమారు 15 కిలోల వెండి అభరణాలను ఎత్తుకెళ్ళారు. ఆగంతకులు గర్భగుడిలో శ్రీ స్వామివారి వెండి మకర తోరణం, వెండి తొడుగులు, కిరీటాలు, శటగోపాలు, రామ పాదుకలు వంటి సుమారు 09 లక్షల విలువ గల వెండి ఆభరణాలను దోచుకెళ్ళారు. అయితే దుండగులు పక్కా రెక్కీ నిర్వహించి ఈ దారుణానికి పాల్పడట్టు భావిస్తున్నారు. శుక్రవారం ఉదయం 5 గంటలకి ఆలయంలో శ్రీ స్వామివారికి సుప్రభాత సేవ ప్రారంభించేందుకు ఆలయ తలుపులు తెరవడానికి వెళ్ళిన అర్చకులకు సమాచారం అందించారు. దీంతో జగిత్యాల డిఎస్‌పి ప్రకాష్ మల్యాల సిఐ రమణమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు రంగంలోకి దిగి వెంటనే ఆలయం తమ స్వాధీనం చేసుకుని, విచారణ చేపట్టి ఆలయంలో దర్శనాలు నిలిపివేశారు. దీంతో కొండగట్టుకు దర్శనాలకు వచ్చిన భక్తులు గంటల తరబడి పడి కాపులు కాశారు. పోలీస్ డాగ్ స్క్వాడ్ క్లూస్ టీం ఇన్వెస్ట్‌గేట్ టీంలను రప్పించి దుండగుల ఆచూకికై గాలింపు చేపట్టారు. ఆలయంలో జరిగిన చోరీపై పూర్తిస్థాయి విచారణ చేసిన అనంతరం మధ్యాహ్నం తిరిగి భక్తులకు ఆలయంలోకి ప్రవేశం కల్పించారు. కాగా ఈ దారుణానికి పాల్పడిన ఆగంతకులు 30 - 35 వయసులో ఉంటారని, ఆలయంలోని సిసి ఫుటేజీల ఆధారంగా నిర్ధారించారు. శ్రీ స్వామి ఆలయంలో భారీ చోరీ జరిగిందన్నా విషయం తెలుసుకున్న భక్తులు తమ ఇలవేల్పు కొండగట్టు అంజన్న స్వామికి భద్రత లేకుంటే సామాన్య మానవుల సంగతేమిటని ఆందోళన చెందారు. కాగా ఆలయంలో 60 చోట్ల సిసి కెమెరాలతో నిఘా, ఒక ఏఎస్ఐ నలుగురు హోంగార్డులు, ఎనిమిది మంది సెక్యూరిటి సిబ్బంది వంతుల వారీగా ఇక్కడ విధులు నిర్వహిస్తుండగా దుండగులు పక్క వ్యూహంతో ఆలయ వెనుక వైపు గల ద్వారం నుండి దోపిడికి పాల్పడ్డ దుండగులను గాలింపు తీవ్రతరం చేశామని తొందరలోనే పట్టుకుని తీరుతామని జగిత్యాల డిఎస్‌పి ప్రకాష్ వెల్లడించారు. సంఘటన తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆలయంలో ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ భద్రతపై అధికారులు, పోలీసులు కలిసి చర్చించారు.

# ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన మంత్రి కెటిఆర్

### బిజెపి అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ పార్టీ ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోతుందన్న వాస్తవాన్ని గ్రహించిన పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ ప్రధాని నరేంద్రమోడిని, బిజెపిని కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తున్నారని బిజెపి అధికార ప్రతినిధి ఎన్‌వి. సుభాష్ ఆరోపించారు. భూపాలపల్లిలో మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. బిజెపికి ప్రజలు వస్తున్న ఆదరణను చూసి జీర్ణియించుకోలేకపోతున్నారని, మోడి ప్రభుత్వంపై అభ్యంతరకర పదజాలంలో బురదజల్లుతున్నారని సుభాష్ ఆరోపించారు.

# విద్యార్థినిపై హత్యాయత్నం కేసులో సైకో ఖాదర్‌బాషా అరెస్ట్

**కావలి(నెల్లూరు), ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కావలి వెంగళరావునగర్‌కు చెందిన 8 సంవత్సరాల వయసు కల్గిన 2వ తరగతి చదువుతున్న విద్యార్థిని చోడ హవ్యశ్రీప్రియపై సైకోగా మారిన 27 సంవత్సరాలు వయసు వున్న షేక్ ఖాదర్‌బాషా గొంతు కోసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ సంఘటనలోని ముద్దాయి ఖాదర్‌బాషాను అరెస్ట్ చేసి శుక్రవారం కావలి డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ వెంకట రమణ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. కావలి పట్టణ తుఫాన్‌నగర్ గోడౌన్ రోడ్డుకు చెందిన షేక్ ఖాదర్‌బాషా అల్లరిచిల్లరగా తిరుగుతూ పాఠశాల పిల్లలను ఏడిపిస్తూ వుంటాడన్నారు. అతనిని మందలించడం జరిగిందన్నారు. ఈ నెల 23వ తేది సాయంత్రం శ్రీ పొట్టి శ్రీరాములు ప్రైమరీ పాఠశాల నుండి వస్తున్న ఈ విద్యార్థినిని హత్య చేయాలన్న ఉద్దేశంతో బ్లేడ్‌తో గొంతు కోయడం, విద్యార్థిని తండ్రి చోడ శివకృష్ణ చూసి కేకలు వేయడం పక్కింటి వారి రావడం ముద్దాయి పరారు కావడం అన్ని క్షణాల్లో జరిగిపోయాయన్నారు. ఈ దాడిలో గాయపడ్డ విద్యార్థినిని వైద్యశాలలో చికిత్స నిమిత్తం చేర్పించి టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో చేర్పించారన్నారు. ఫిర్యాదును పురస్కరించుకొని పోలీసుల్ని రంగంలోకి దింపామన్నారు. తన ఆదేశాల మేరకు కావలి టు టౌన్ ఇన్‌చార్జ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు, టు టౌన్ ఎస్ఐ మాల్యాద్రి, సిబ్బంది ముద్దాయి కోసం గాలింపు చేపట్టడం జరిగిందన్నారు. ఈ రోజు బుడమగుంట రైల్వే గేటు సమీపంలో వలపన్ని పట్టుకోవడం జరిగిందన్నారు. విచారణలో చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడన్నారు. నిందితుడు షేక్ ఖాదర్‌బాషా గత 8 సంవత్సరాల నుంచి గంజాయికి అలవాటు పడి మానసిక ఆరోగ్య సమస్యలతో సైకోగా మారాడన్నారు. ముద్దాయిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్ ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో కావలి టు టౌన్ ఇన్‌చార్జ్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు, రూరల్ సిఐ రాజేష్, టు టౌన్ ఎస్ఐ మాల్యాద్రిలు పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి జూనియర్ ఎన్టీఆర్‌కు వందశాతం ఆహ్వానం!

### - ఆంధ్రులు గర్వపడేలా ఆశించేవాళ్లు రాజకీయాల్లోకి రావాలి

### - యువగళం హాలోలోకేష్‌లో యువనేత స్పందన



**తిరుపతి,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** ఈ రాష్ట్రంలో మార్పు ఆశిస్తున్నవారు, రాష్ట్రం అగ్రస్థానంలోకి వెళ్ళాలని ,ఆంధ్రులు గర్వపడేలా ఉండాలని ఆశిస్తారో వాళ్ళంతా రాజకీయాల్లోకి రావాలి అని వందశాతం ఆకాంక్షిస్తున్నట్లు టిడిపి యువనేత, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ తెలిపారు. జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వస్తానంటే నూరుశాతం ఆహ్వానిస్తున్నానన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం సాయంత్రం విడిది కేంద్రంలో హాలోలోకేష్ పేరుతో యువతీయువకులు విద్యార్థినీవిద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు లోకేష్ ఉత్సాహంతో ,హుంధాగా సమాధానమిచ్చారు. ఈ రాష్ట్రంలో యువత భవిత కోసమే యువగళం పాదయాత్ర అన్నారు. రాష్ట్రాన్ని తిరిగి నంబర్ 1గా మార్చే వరకు విశ్రమించనన్నారు. నాలుగేళ్ళలో రాష్ట్రం అరాచకపాలనతో సర్వనాశనమైందని, పేదరికంలేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే టిడిపి లక్ష్యమన్నారు. తిరుపతి నగరంతోబాటు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున యువత తరలివచ్చారు. యువతీయువకుల కేరింతలతో సమావేశ ప్రాంగణం మారుమోగింది. ఒక యువకుడిగా సమాజంలో మార్పుకోసం ప్రయత్నిస్తున్నానన్నారు. రాష్ట్రంలో ప్రతి యువకుడికి ఉద్యోగం ఇచ్చి జగన్‌కు రిటర్న్‌గిఫ్టు ఇస్తానని లోకేష్ ప్రతినబూనారు. ఇప్పటివరకు 350 కిలోమీటర్లు ప్రజల కోసం నడిచానని, ప్రజల ఆశీర్వాదంతో 4వేల కిలోమీటర్లు విజయవంతంగా నడుస్తానని అన్నారు.

# అమరావతి ప్రాంతంలో భూమిలేని గ్రామ వాలంటీర్ల కుటుంబాలకు నెలవారి పెన్షన్

### పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి



**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ప్రాంతంలో భూమిలేని నిరుపేదగ్రామ వాలంటీర్ల కుటుంబాలకు ఏపీ ప్రభుత్వ శుభవార్త తెలిపింది. ఈ పరిధిలోని భూమిలేని 200 మంది గ్రామ వాలంటీర్లుకు మార్చి 1వ తేది నుంచి వారి గౌరవ వేతనం కాక, కుటుంబ పెన్షను అందిస్తారు. వైఎస్సార్ పెన్షన్ కానుక మాదిరిగానే వీరికి ఈ పెన్షన్ నెల, నెల అందుతుంది. రాష్ట్ర పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీలక్ష్మి ఈ విషయాన్ని ప్రకటన పూర్వకంగా తెలిపారు. ఇటీవల అమరావతి గ్రామాల్లో తాను పర్యటిస్తున్న సమయంలో భూమిలేని నిరుపేద కుటుంబాలకు చెందిన వాలంటర్లు పించను విషయాన్ని తన దృష్టికి తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళినట్లు తెలిపారు. ఈ సమస్యను విన్న తరువాత వారికి ప్రభుత్వపరంగా అండగా నిలుద్దామని ముఖ్యమంత్రి చెప్పారని వివరించారు. తక్షణ స్పందనగా నిరుపేద వాలంటీర్లు కుటుంబాలకు నెలవారి పెన్షన్ ఇవ్వాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారని తెలిపారు. ఆయన ఆదేశాలకనుగుణంగా కార్యచరణ చేపట్టినట్లు తెలిపారు. మార్చి1వ తేది నుంచి 200మంది అమరావతి ప్రాంత నిరుపేద వాలంటీర్లు కుటుంబాలకు పెన్షన్ అందుతుందని శ్రీలక్ష్మి వెల్లడిచారు.

# ధాన్యం రైతులకు రూ.1,611 కోట్లు విడుదల

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతుల ఎటువంటి సమస్యలు ఎదురైనా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఎండీ జీ.వీరపాండియన్ తెలిపారు. ధాన్యం రైతులకు బకాయిల కింద నిన్న రూ.1,611.27 కోట్లు విడుదల చేసామని తెలిపారు. నేడు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్రంలో ఇప్పటి వరకు మొత్తం 6,731.40 కోట్లు విలువైన 32.96లక్షల ధాన్యాన్ని సేకరించినట్లు తెలిపారు. అందుకుగాను తాజాగా విడుదల చేసిన మొత్తాలతో కలిపి రూ.6,483.97 కోట్లును చెల్లించామన్నారు. ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి బకాయిల చెల్లింపులో ఆలస్యం జరుగడం లేదన్నారు. రైతులకు నిర్దిష్ట వ్యవధిలోనే వారు విక్రయించిన ధాన్యానికి నిధులు చెల్లిస్తున్నట్లు తెలిపార. గోనే సంచులు, హమాలీ, రవాణా చార్జీల కింద మొత్తం రూ.91.26 కోట్లు చెల్లించాల్సి వచ్చిందన్నారు. వీటిలో రూ.79.68 కోట్లను రైతుల ఖాతాల్లో జమచేసామని తెలిపారు.

# నేటి నుంచి విజయవాడ పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం జాబ్‌మేళా

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం ఈ నెల 25,26 తేదీల్లో విజయవాడలోని ఐలాపురం కన్వెన్షన్ హాలులో జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి మీడియాకు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాల మేరకు డిప్లమో విద్యార్థులకు తక్షణ ఉపాధి అవకాశాలు కల్పించేలా సాంకేతిక విద్యాశాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందులో భాగంగా రైలు రవాణా సేవలను అందిస్తున్న మేథా సర్వోడ్రైవ్స్ సంస్థలో రూ.3లక్షల వార్షిక ప్యాకేజీతో వందమందిని ఇంజనీరింగ్ ట్రైనీలూ తీసుకునేందుకు ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఇన్‌స్ట్రుమెంటేషన్ బ్రాంచ్‌ల్లో 2022 సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులు నేరుగా వాక్ ఇన్ ఇంటర్వ్యూలకు హాజరుకావొచ్చని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు మరిన్ని వివరాలు కోసం 9346207421, 6309953362 నంబర్లలో సంప్రదించాలన్నారు. ఇక ఇప్పటికే గత డిసెంబరులో రూ.3లక్షల ప్యాకేజీ మేధా సర్వో డ్రైవ్స్ 31 మందికి పారిశ్రామిక శిక్షణతో కూడిన ఉద్యోగవకాశాలు కల్పించిందని తెలిపారు.

# బషీర్‌బాగ్‌లో భారీ వృక్షాలు నరికివేత

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** బషీర్‌బాగ్‌లోని ఒక భవనంలో భారీ వృక్షాలను నరికివేయడం జరిగింది. అటవీ శాఖ అధికారుల అనుమతి లేకుండా భారీ వృక్షాలను సిబ్బంది నరికివేశారు. సమాచారాన్ని తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు, సిబ్బంది ఆ భవనం వద్దకు చేరుకుని సిబ్బందిపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు.



## నాజీర్ కామెంట్‌కు హార్మన్‌ప్రీత్ కౌంటర్!

**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాలో జరుగుతున్న మహిళా టి20 ప్రపంచకప్‌నుంచి భారత్‌జట్టు గురువారం నిష్క్ర మించింది. కేప్‌టౌన్‌లో జరిగిన సెమీఫైనల్ మొదటిమ్యాచ్‌లో ఐదుపరుగులతేడాతో ఓటమి చవిచూసిన భారత్‌జట్టు రెండోసారి ఫైనల్‌కి చేరే అవకాశం చేజార్చుకుంది. జట్టు విజయానికి 33 బంతుల్లో 41పరుగులుచేయాల్సి న స్థితిలో హార్మన్ ప్రీత్ రనౌట్‌కాగానే అక్కడినుంచి టీమ్ ఒత్తిడికి గురయింది. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ నాజీర్ హుస్సేన్‌మాత్రం హార్మన్‌రనౌట్‌ను స్కూలు పిల్లల తప్పిదంగా వర్ణించాడు. నిర్లక్ష్యంగాపరుగెత్తి బ్యాట్‌ని సరిగా క్రీజులో పెట్టలేక పోయిందని వ్యాఖ్యలు చేసాడు. నాజిర్ హుస్సేన్ వ్యాఖ్యలకి హార్మన్‌ప్రీత్ కౌంటర్ ఇచ్చింది. క్రికెట్‌లో బ్యాటర్లు అలా రనౌటవడం చాలాసార్లు నేను చూసాను. కొన్ని సార్లు క్రీజుదగ్గర బ్యాట్‌స్టక్ అవుతుంటుంది. సెమీస్‌లో నాకు స్టక్ అవడం మా దురదృష్టం. నేను అది స్కూల్‌గర్ల్ తప్పిదంగా భావించడంలేదు. మేం ఇంటర్నేషనల్‌స్థాయిలో మ్యాచ్ ఆడుతున్నాం. ఓవరాల్‌గా ఆరనౌట్ బ్యాట్‌లక్ అంతే అని హార్మన్ ప్రీత్‌చెప్పింది.

## ఆరుకోట్లతో ఆవాస్ ప్రాజెక్టులో కోహ్లీ ఇల్లు కొనుగోలు

**ముంబయి:** టీమిండియా స్టార్ బ్యాటర్‌విరాట్‌కోహ్లీ భారీ ఖర్చుతో ఒక కొత్త ఇల్లుకొన్నాడు. ముంబయి లోని ఆలీబాగ్‌లో ఈ ఇంటిని కొన్నట్లు తెలుస్తోంది. ఇక్కడచేపట్టిన లగ్జరీ బంగ్లాప్రాజెక్టు ఆవాస్ విలేజ్‌లో ఒక ఇంటిని కొన్నాడు. మొత్తం రెండువేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ ఇంటిని ఆరుకోట్లకు కోహ్లీ కొనుగోలుచేసినట్లు సమాచారం. ఈ ఇళ్లకు సెలబ్రిటీల్లో మంచి డిమాండ్ ఉన్నట్లు ప్రాజెక్టునిర్వాహకులు చెపుతున్నారు. ఆవాస్ ప్రాజె క్టుకు కేవలం ఐదునిమిషా ల్లోనే మాండ్వాజెట్టికి వెళ్లవచ్చు. ఇక్కడినుంచి స్పీడ్ బోట్లపైముంబయి వెళ్లడానికి కేవలం 15 నిమిషాలు పడుతుందని ఆవాస్ లివింగ్‌ప్రాజెక్టు లీగల్ కన్సల్టెంట్ మహేష్ మాత్రే త ఎలిపారు. ప్రస్తుతం ఆసీస్ టూర్‌వల్ల కోహ్లీ బిజీగా ఉన్నాడని, ఆతని సోదరుడు వికాస కోహ్లీ ఈ ఇంటి రిజిస్ట్రేషన్‌ప్రక్రియ పూర్తిచేసాడని మాత్రే వివరించాడు. స్టాంప్‌డ్యూటీకింద రూ.36 లక్షలు చెల్లించారు.

# సెమీస్ ఓటమిపై హార్మన్‌ప్రీత్ భావోద్వేగం



**కేప్‌టౌన్:** ప్రపంచకప్‌ట్రోఫీని ముద్దాడాలన్న లక్ష్యంతో ధీటుగా ఆడినప్పటికీ సెమీస్ మ్యాచ్ ఓటమి పాలవడంపై భారత మహిళా కెప్టెన్ హార్మన్‌ప్రీత్ తీవ్ర భావోద్వేగానికి లోనయింది. గత ఎడిషన్‌లో రన్నరప్‌గా నిలిచిన భారత్ ఈసారి సెమీస్‌లోనే ఇంటిబాటపట్టింది. ఈక్రమంలోనే హార్మన్ కన్నీటిపర్యంతం అయింది. అక్కడే ఉన్న భారత మాజీ సారథి అంజుమ్‌చోప్రా హార్మన్‌ను అక్కున చేర్చుకుని ఓదార్చింది. ఆత్మీయంగా ఆలిం గనం చేసుకుని హార్మన్‌కు ఓదార్పుమాటలు చెప్పింది. ఇందుకుసంబంధించిన దృశ్యాలు ఇపుడు వైరల్ అయ్యాయి.

మ్యాచ్‌ప్రెజెంటేషన్‌సమయంలో సన్‌గ్లాసెస్‌ధరించిన హార్మన్ తన కన్నీటిని మాతృదేశం చూడకూడదన్న లక్ష్యంతోనే వాటిని ధరించినట్లు చెప్పింది. దక్షిణా ఫ్రికాలో అండర్19 టీమ్ ప్రపంచకప్ సాధించి ఐసిసి టైటిల్‌గెలిచారు. అదేజోష్‌తో అదేగడ్డపై ట్రోఫీని ముద్దాడాలన్న హార్మన్‌ప్రీత్‌సేన కల కలగానే మిగిలిపోయింది. ఈటోర్నీలో సెమీస్‌కు దూసుకువెళ్లినా పరాజయం తప్పలేదు. కీలక మ్యాచ్‌ముందు కెప్టెన్ కౌర్ అస్వస్థతకు గురయిం దన్న వార్త కలవరపెట్టింది. అయినా ఆస్ట్రేలియాను ఎదుర్కొనే క్రమంలో బరిలోకి దిగిన హార్మన్ అద్భుత ఇన్నింగ్స్ 34 బంతుల్లో 52 పరుగులు చేసింది. 173 పరుగుల లక్ష్యఛేదనలో భాగంగా జెమీమారోడ్రిగ్స్ 24 బంతుల్లో 43పరుగులతో చెలరేగింది. హార్మన్ అర్థశతకంతో మెరిసింది. ఆమె రనౌట్ కావడంతో టీమిండియా అవకాశాలు దెబ్బతిన్నాయి.

# గాయంతో వెళ్లడం ఎంతోబాధగా ఉంది

## ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్



**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఆస్ట్రేలియా టీమ్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. వివిధ కారణాలవల్ల ఇప్పటికే ఆరుగురు ఆటగాళ్లు స్వదేశానికి తిరిగి వెళ్లిపోయారు. టీమిండియాతో వరుసగా రెండు టెస్టుల్లో ఓడిన ఆసీస్ మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో అయినా రాణించాలని ఉవ్విళ్లూరుతున్నవేళ వ్యక్తిగత కారణాలు,గాయాల బెడద వల్ల వీరుజట్టుకు దూరం అయ్యాడు. మిచెల్ స్వెప్సన్ తన తొలి సంతానం చూసుకునేందుకు స్వదేశం వెళ్లిపోగా జోష్‌హేజిల్‌వుడ్ మడమనొప్పి, వార్నర్‌మోచేతిగాయం, మ్యాట్‌రెన్షా మోకాలి గాయంతో ఆసీస్‌కువెళ్లిపోయారు. ఇక తొలిరెండు మ్యాచ్‌ల్లో ఆడే అవకాశం రాని ఆస్టన్ ఆగర్ దేశవాళీక్రికెట్‌పై ఫోకస్‌పెట్టి వెళ్లాడు. ప్యాట్‌కమిన్స్ తన కుటుంబంకోసం సొంతదేశానికి చేరుకున్నాడు.

తన తల్లి ఆరోగ్యం మెరుగుపడని కారణంగా కెప్టెన్ కమిన్స్ మూడో టెస్టుకు దూరం అవుతుండగా స్టీవ్‌స్మిత్ పగ్గాలుచేపట్టే అవకాశం ఉంది. ఈనేపథ్యంలో టీమిండియాతో తొలిరెండు టెస్టులో విఫలమై జట్టుకు దూరం అయిన ఓపెనర్ డేవిడ్ వార్నర్ ఎమోషనల్‌పోస్టుతో అభిమానుల ముందుకువచ్చాడు. గాయం కారణంగా జట్టును వీడటం ఎంతోబాధగా ఉంది. ఇలాంటి చేదుజ్ఞాపకాలను కోరుకోలేదని, నాకు మద్దతిచ్చిన ప్రతి ఒక్క ఫాన్‌కు ధన్యవాదాలని, ఢిల్లీమ్యాచ్‌మేం అనుకున్నటున లసాగలేదని,మిగిలిన రెండుమ్యాచ్‌ల్లో జట్టు పుంజుకుని మెరుగైన ప్రదర్శన చూపుతుందని ఆశిస్తున్నా అంటూ వార్నర్ ఉద్వేగానికి లోనయ్యాడు. టీమిండియాతో నాగ్‌పూర్ టెస్టులో 11 పరుగులుచేసిన వార్నర్, రెండో టెస్టులో 15పరుగులుమాత్రమేచేసాడు. ఢిల్లీ టెస్టుమధ్యలోనే మ్యాచ్‌నుంచి నిష్క్రమించాడు. తర్వాత భార్యాపిల్లలతోకలిసి హుమాయూన్‌సమాధి దర్శించిన వార్నర్ తిరిగి వెళ్లిపోయాడు. ఇన్‌స్టాలో తనఫోటోలు పంచుకుంటూ తనకు అండగా నిలిచిన అందరికీ కృతజ్ఞ తలుతెలిపాడు.




## ఆసీస్ ఆల్‌రౌండర్ రీఎంట్రీ

**న్యూఢిల్లీ:** భారత్‌తోమూడో టెస్టు ఆడనున్న పర్యాటక ఆస్ట్రేలియా జట్టులోకి స్టార్ ఆల్‌రౌండర్ కామెరూన్‌గ్రీన్ రీఎంట్రీ ఇస్తున్నాడు. గాయాలపాలయిన ఆతడు పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్‌సాధించాడు. ఇండోర్‌లోని హోల్కర్‌స్టేడియంలో మార్చి ఒకటినుంచి మూడోటెస్టుమ్యాచ్‌ప్రారంబం కానుంది. ఇప్ప టికే నాగ్‌పూర్,ఢిల్లీ వేదికగాజరిగిన రెండు టెస్టుమ్యాచ్‌ల్లో చిత్తుగా ఓడిపోయిన ఆస్ట్రేలియా టీమ్ నాలుగు టెస్టుల సిరీస్‌లో 0:2తో వెనకబడింది. మూడో టెస్టుకి కెప్టెన్ పాట్‌కమిన్స్, సీనియర్ ఓపెనర్ డేవిడ్ వార్నర్,ఫాస్ట్‌బౌలర్ జోష్ హేజిల్‌వుడ్,స్పిన్నర్ ఆస్టన్ ఆగర్ తదితరులు దూరమ య్యారు. వారు స్వదేశానికి వెళ్లిపోయారు ఈక్రమంలో కామెరూన్‌గ్రీన్ రీఎంట్రీ ఆస్ట్రేలియా టీమ్‌కి గొప్ప ఊరటగా నిలిచింది. భారత్‌ఆసీస్‌మధ్య జరుగుతున్న ఈ బోర్డర్ గావాస్కర్‌ట్రోఫీలో కామెరూన్ గ్రీన్ ఇంకా ఒక్కమ్యాచ్‌కూడా ఆడలేదు. ట్రోఫీ ఆరంభానికిముందే చేతివేలి గాయం కారణంగా ఆతడు మొదట నాగ్‌పూర్‌టెస్టుకు దూరంగా ఉన్నాడు. తర్వాత ఢిల్లీ టెస్టులో ఆడేలా కనిపించినా మ్యాచ్ టైమ్‌కి ఫిట్‌నెస్ సాధించలేకపోయాడు. దాంతో పక్కనపెట్టారు. ఆల్‌రౌండర్ ఇపుడు తాను పూర్తి స్థాయిలోఫిట్‌గా ఉన్నట్లు ప్రకటించాడు. రెండేళ్లనుంచి ఆసీస్ జట్టులో ఆడుతున్న కామెరూన్‌గ్రీన్ ఇప్పటివరకూ 18 టెస్టులు ఆడి 806 పరుగులుచేసాడు. వీటిలో ఆరు అర్థశతకాలున్నాయి. అలాగే 23 వికెట్లుకూడా ఉన్నాయి. బౌలింగ్‌లో ఆతని అత్యుతమ ప్రదర్శన 5/27కావడం విశేషం.

## హాసన్‌ఆలీని కొట్టబోయిన బాబర్ ఆజమ్!



**కరాచి:** పాకిస్థాన్‌ప్రీమియర్‌లీగ్‌లో ఓ సరదా సన్నివేశం జరి గింది. ఈ టోర్నీలో పెషావర్‌టీమ్‌కి కెప్టెన్‌గా బాబర్ ఆజమ్ ఆడుతుండగా ఇస్లామాబాద్ యునైటెడ్ టీమ్‌కి ఫాస్ట్‌బౌలర్ హసన్ ఆలీ ఆడుతున్నాడు. తాజాగా ఈ రెండుజట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో హసన్ ఆలీని కొట్టేందుకు బాబర్ అజామ్ సరదాగా ప్రయత్నించాడు. హసన్ ఆలీ బౌలింగ్‌లో బంతిని హిట్‌చేసిన బాబర్ అజామ్ సింగిల్‌కోసం నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో పరుగెత్తాడు. అదేసమయంలో అప్పటికే బంతి విసిరిన హసన్ ఆలీ కాలుజారి పిచ్‌మధ్యలో కూర్చుని కనిపించాడు. దాంతో ఆతని వెనుకవైపు పరుగెత్తుకుంటూ వచ్చిన బాబర్ ఆజమ్ బ్యాట్‌ని పైకెత్తి హసన్ ఆలీని కొట్టేలాకనిపించాడు. హసన్‌ఆలీ వేగంగాపైకిలేచి బాబర్ ఆజమ్‌కి అందకుండా పరుగెత్తాడు. దాంతో మైదానంలోని ఆటగాళ్లతోపాటు కామెంట్రీ బాక్స్‌లోని మాజీ క్రికెటర్లుసైతం గట్టిగా నవ్వేసారు. ఈమ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్‌చేసిన పెషావర్‌టీమ్ ఎనిమిది వికెట్ల నష్టానికి 156 పరుగులుచేసింది. కెప్టెన్ బాబర్ ఆజమ్ 58 బంతుల్లో ఏడు ఫోర్లు, ఒక సిక్స్‌తో 75 పరుగులుచేసాడు. కానీ లక్ష్యాన్ని 14.5 ఓవర్లలోనే ఇస్లామాబాద్ టీమ్‌ఛేదించింది. హసన్ ఆలీ నాలుగు ఓవర్లు బౌలింగ్‌చేసి 35 పరుగులిచ్చి మూడు వికెట్లుతీసాడు.

# వాణిజ్యం

# స్పైస్‌జెట్ నికర లాభం రూ.110 కోట్లు

**ముంబై, ఫిబ్రవరి 24:** దేశంలోని బడ్జెట్ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ తన డిసెంబర్ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను విడుదల చేసింది. ఈ క్రమంలో కంపెనీ మంచి లాభాలను నమోదు చేసింది. ఏకీకృత నికర లాభంలో 160 శాతం పెరిగి రూ.110 కోట్లుగా నమోదైంది. క్రితం యేడాది ఇదే కాలంలో కంపెనీ నికర లాభం కేవలం రూ.42 కోట్లుగా ఉంది. కంపెనీ తన ఫలితాల వివరాలను ప్రకటించడంతో స్పైస్‌జెట్ కంపెనీ షేర్లు 10శాతానికిపైగా లాభపడ్డాయి. ఈ క్రమంలో స్టాక్ 11.72 శాతం మేర పుంజు కొని రూ.39.55 వద్ద ట్రేడవుతోంది. కార్యకలాపాల ద్వారా




కంపెనీఆదాయం రూ.2,316.8కోట్లకు చేరుకుంది. కంపెనీ రెండవ త్రైమా సికంలో రూ.1,954 కోట్ల ఆదాయంపై రూ.833 కోట్ల నష్టాన్ని నమోదు చేసింది. తాము నిర్ధేశించుకున్న కార్యాచరణ లక్ష్యాలను అధిగమించామని స్పైస్‌జెట్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ సింగ్ వెల్లడించారు. సాటిలేని పనితీరుతో 2022లో ప్రతి ఒక్క నెలలో అత్యధిక లోడ్ ఫ్యాక్టరీతో కొనసాగినట్లు ఆయన వెల్లడించారు. ప్యాసింజర్, కార్గో వ్యాపారాల్లో బలమైన పనితీరు కారణంగా లాభాలను నమోదు చేయగలిగినట్లు ఈ సందర్భంగా తెలిపారు.

## అదానీ సంక్షోభంతో ఎల్ఐసికి నష్టాలు

**ముంబై, ఫిబ్రవరి 24:** అదానీ గ్రూపు సంక్షోభం కారణంగా ఆ కంపెనీల్లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) అయితే దాని విలువ రూ.30 వేల కోట్లకు పడి పోయింది. గతేడాది డిసెంబరు నాటికి ఈ పెట్టుబడి విలువ రూ.62,550 కోట్లు ఉండగా, హిండెన్‌బర్గ్ నివేదిక అనంతరం జనవరి 27 నాటికి రూ.56,142 కోట్లకు పడిపోయింది. అప్పటి నుంచి ఏకధాటిగా పడుతూనే ఉంది. మార్కెట్లో లిస్ట్ కాబడిన 10 అదానీ గ్రూపు సంస్థలు 50 శాతాన్ని పెట్టుబడిగా పెట్టిన ప్రజా ధనం విలువ కోల్పోయింది. మించి నష్టాలు మూటగట్టుకున్నాయి. వికీపీడియా ఆర్టికల్స్‌ని తారుమారు చేశారన్న వార్త రావడంతో మరో రూ.50 వేల కోట్లు కోల్పోవాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో ఇప్పటికే ఆ సంస్థలు రూ.11 లక్షల కోట్లకుపైగా నష్టపోగా, పరిస్థితి మరింత దుర్భరంగా తయారవుతోంది. ఎల్ఐసితో పాటు భారతీయ బ్యాంకులు, ఆస్ట్రేలియన్ రిటైర్‌మెంట్ ఫండ్స్‌కు సంబంధించిన ఎక్స్‌పోజర్ ఇప్పుడు మరింత ఆందోళన కలిగిస్తోంది. హిండెన్‌బెర్గ్ ఆరోపణలను ఎదుర్కోవడానికి అదానీ గ్రూప్ ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా మార్కెట్ ఫాల్ మీద ఎటువంటి ప్రభావం చూపలేకపోతున్నాయి. ఆయా కంపెనీల రుణ వ్యవహారాలపై సెబి కూడా దర్యాప్తు జరుపుతోంది. ప్రపంచ ధనవంతుల జాబితాలో టాప్ 3 స్థానం నుంచి గౌతమ్ అదానీ 29కి పడిపోయారు. ఈ భారీ కుదుపు కారణంగా ప్రపంచంలోని మొదటి 5 స్థానాల్లో ఉండాల్సిన భారతీయ సూచీలు కూడా తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటున్నాయి. పోర్టుల దగ్గర నుంచి పవర్ వరకు ఆ గ్రూపులో ఇప్పటి వరకు రూ.30,127 కోట్లను ఎల్ఐసి ఇన్వెస్ట్ చేసింది. దాని ఇన్వెస్ట్‌మెంట్ నెగిటివ్‌గా మారింది.

## 300 మంది 'శాప్‌ల్యాబ్స్' ఉద్యోగుల కోత

**బెంగళూరు, ఫిబ్రవరి 24:** శాప్ ల్యాబ్స్ భారతదేశ కేంద్రాలలో పని చేస్తున్న సుమారు 300 మంది ఉద్యోగులను తొలగించింది. గ్లోబల్ డెలివరీ సెంటర్ మూసివేయడం వల్ల ఈ తొలగింపు జరిగిందని సంస్థ తెలిపింది. ఇందులో ఎక్కువ మంది బెంగళూరు, గురుగావ్ కార్యాలయాల్లో పనిచేసేవారు ఉండడం విశేషం. నివేదికల ప్రకారం, కంపెనీ తొలగించిన ఉద్యోగులలో




దాదాపు 10 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల అనుభవం ఉన్నవారు కూడా ఉన్నారు. రిట్రెంచ్‌మెంట్ తర్వాత వీరందరికి కంపెనీ మంచి ప్యాకేజీ, ఇతర ప్రయోజనాలను అందిస్తూ మార్గం చూపుతుంది. ఉద్యోగుల తొలగింపు రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన వ్యూహాత్మకపరివర్తన, ఇది ప్రస్తుతం తొలగింపుకి గురైన ఉద్యోగులపైన తీవ్రప్రభావం చూపుతుంది. కొత్త ఉద్యోగుల నైపుణ్యాలను ఉపయోగించుకోవడానికి కంపెనీ ఈ నిర్ణయం తీసుకుని ఉండవచ్చని కొంతమంది చెబుతున్నారు. గతనెలలో శాప్‌ల్యాబ్స్ యొక్క మాతృసంస్థ సాప్ ప్రపంచవ్యాప్తంగా దాని కోర్ బిజినెస్‌పై దృష్టిపెట్టడానికి తొలగింపులను ప్రకటించింది. దీనివల్ల 3వేల మంది ఉద్యోగులను తొలగించింది. డిసెంబరు 2022తో ముగిసిన నాల్గవ త్రైమాసికంలో కంపెనీ తొలగింపులు ప్రకటించింది.

## స్టాక్ సూచీలకు వారం మొత్తం నష్టాలే..

**ముంబై, ఫిబ్రవరి 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఆరో రోజూ నష్టాలను చవిచూశాయి. శుక్రవారం ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం తర్వాత పూర్తిగా నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు దేశీయ సూచీలపై ప్రభావం చూపాయి. మెటల్, ప్రభుత్వ రంగ బ్యాంకుల షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనవడంతో సూచీలు నష్టపోయాయి. సెన్సెక్స్ చివరికి 141.87 పాయింట్లు క్షీణించి 59,463.93 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 45.45 పాయింట్లు క్షీణించి 17,465.80 పాయింట్ల వద్ద స్థిర పడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.68 వద్ద నిలిచింది. ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టైటాన్ కంపెనీ షేర్లు పుంజుకున్నాయి. ఎంఅండ్ఎం, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టి, మారుతి సుజుకీ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, టెక్ మహీంద్రా, భారతీఎయిర్‌టెల్, ఐటిసి, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మ్యాకోటెక్ డెవలపర్స్ ఇంట్రాడేలో రూ.711




వద్ద యేడాది కనిష్టానికిచేరింది. చివరికి 10.59 శాతం నష్టపోయి రూ.720.50 వద్ద నిలిచింది. డెలివరీలో టైగర్ గ్లోబల్ తన వాటాను 2.55 శాతానికి తగ్గించుకుంది. డెలివరీ షేరు శుక్రవారం ఒక శాతం పుంజుకొని రూ.349.15 వద్ద నిలిచింది. అదానీ గ్రూప్ కంపెనీల స్టాక్స్‌లో పతనం శుక్రవారం కూడా కొనసాగింది. అదానీ గ్రీన్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ పవర్, అదానీ ట్రాన్స్‌మిషన్ షేర్లు నష్టాలను చవిచూశాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు అత్యధికంగా 5.11 శాతం క్షీణించింది.

## బోయింగ్ డ్రీమ్ లైనర్ల తయారీకి బ్రేక్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 24:** బోయింగ్ సంస్థ 787 డ్రీమ్ లైనర్ విమానాల తయారీని తాత్కాలికంగా నిలిపివేసింది. కీలక పరికరాల సామర్థ్యాన్ని పరీక్షించేందుకు అదనపు పరీక్షలు నిర్వహించనుంది.



ఈ విషయాన్ని అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఎఎ) వెల్లడించింది. ఎఫ్ఎఎ ఆ పరికరాల పనితీరుతో సంతృప్తి చెందేవరకు డ్రీమ్ లైనర్ల సరఫరాలు జరగవు. ఇటీవల సరఫరా చేసిన విమానాలకు అవసరమైన మార్పులు చేయడం కోసం ఎఫ్ఎఎ బోయింగ్‌తో కలిసి పనిచేస్తోంది అని ఏజెన్సీ వెల్లడించింది. దీనిపై బోయింగ్ కూడా స్పందించింది. మా సరఫరాదారులు పంపిణీ చేసిన బల్క్ హెడ్ సామర్థ్యం విశ్లేషణలో తప్పు జరిగినట్లు గుర్తించాం. దీంతో సరఫరాలను నిలిపివేశాం. అవసరమైన విశ్లేషణలు, డాక్యుమెంటేషన్ పూర్తి చేసిన తర్వాత వీటిని పునరుద్ధరిస్తాం. ప్రస్తుతం సర్వీసులో ఉన్న విమానాల భద్రతకు ఎటువంటి ఇబ్బంది లేదు. కాకపోతే త్వరలో పూర్తి చేయాల్సిన డెలివరీలు ప్రభావితం అవుతాయి. ఈ యేడాది మా సరఫరా లక్ష్యాల్లో ఎటువంటి మార్పులు చేయడం లేదు అని ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ యేడాది దాదాపు 80 విమానాలను సరఫరా చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రతినెలా ఐదు 787 విమానాలను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకొంది.

## ఒకే డెస్క్ స్పేస్‌లో ఇద్దరు ఉద్యోగులు: గూగుల్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 24:** టెక్ దిగ్గజం గూగుల్ పలు ఆఫీసులను మూసేస్తోంది. అమెరికాలోని పలు చోట్ల ఉన్న కంపెనీకార్యాలయాలను మూసేసి, ఉద్యోగులను మరోచోట సర్దుబాటుచేస్తోంది. ఇప్పటికే ఉన్న ఆఫీసులలో డెస్క్ స్పేస్ సర్దుబాటు చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. న్యూయార్క్, శాన్‌ఫ్రాన్సిస్కో, సియాటెల్, కాలిఫోర్నియా తదితర నగరాల్లోని కంపెనీ ఉద్యోగులకు అంతర్గత మెమో జారీచేసినట్లు సమాచారం. ఈ మేరకు సిఎన్‌బిసి ఓ నివేదిక వెల్లడించింది. రోజూ ఆఫీసుకు వచ్చి పనిచేసే ఉద్యోగులు ఇకపై తమ డెస్క్ స్పేస్‌ను మరో ఉద్యోగితో పంచుకోవాలని గూగుల్ సూచించింది. ఒకే డెస్క్ స్పేస్‌లో ఇద్దరు ఉద్యోగులు సర్దుకోవాలని ఆదేశించింది. కంపెనీ అనవసరమని భావిస్తున్న పలు ఆఫీసులను మూసేసి, అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులను మరోచోట సర్దుబాటు చేస్తోంది. ఇందుకోసం ఆయా ఉద్యోగులు మెమో జారీచేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అద్దె భవనాలలో నడుస్తున్న గూగుల్ కార్యాలయాల్లో కొన్నింటిని ఖాళీ చేయనున్నట్లు గూగుల్ వర్గాలు తెలిపాయి.




## ఒలెక్ట్రా గ్రీన్ టెక్ షేరు రయ్..రయ్..

**ముంబై, ఫిబ్రవరి 24:** యేడాదిలోనే హైడ్రోజన్ బస్సు వాణిజ్యపరంగా ప్రారభించబడుతుందనే వార్తలు ఇన్వెస్టర్లలో జోష్ ఇచ్చాయి. భవిష్యత్తులో ప్రజా రవాణాకు సమర్థవంతమైన పరిష్కారంగా హైడ్రోజన్ ఆధారిత వాహనాలు వస్తున్నందున కంపెనీ భాగస్వామ్యం వార్తలతో స్టాక్ దాదాపు 18.36 శాతం మేర పెరిగాయి. ఈ క్రమంలో స్టాక్ ధర రూ.476.15 వద్ద మార్కెట్లో ట్రేడవుతోంది. కేవలం శుక్రవారం ఒక్కరోజే ఏకంగా రూ.74 వరకు లాభపడింది. కార్బన్ రహిత ప్రజా రవాణా వ్యవస్థ ఏర్పాటు కోసం కంపెనీ చేస్తున్న ప్రయత్నం భారతదేశ పర్యావరణ లక్ష్యాలకు దోహదపడుతోంది. సాంప్రదాయ ప్రజా రవాణాకు హైడ్రోజన్ బస్సు పూర్తిగా కార్బన్ రహిత ప్రత్యామ్నాయం అని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ల అనుబంధ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్ టెక్ తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.